13-08Pg1exHMNWJQE:Layout 1 8/13/22 12:38 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

13-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 194, పేజీలు : 10+6 వెల : 6.50







జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



పాఠశాల విద్యార్థులకు అందించే దుస్తులు పరిశీలిస్తున్న సీఎం జగన్

# ప్రతి పాఠశాలకు ఇంటర్నెట్

≫ పాటుగా బాలికల కోసం ప్రత్యేక జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు.దీంతో ప్రతి మండలానికి రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అందుబాటులోకి వస్తాయన్నారు. పాఠశాలల్లో ఎటువంటి మరమ్మతులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించుకోవడానికి కంటిజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రతి పాఠశాలల్లోను విధిగా ఈ ఫండ్ ఉండాలన్నారు. పాఠ్యపుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు,కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యాంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సీబీఎస్ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రి జగన్‌కు అధికారులు వివరించారు,ముందుగా 1000 స్కూల్స్‌ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఐసీఎస్ ఈ అఫిలియేషన్ మీద కూడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు.ప్రభుత్వం పూర్వప్రాథమిక విద్య,ప్రాథమిక విద్యా స్థాయి నుండే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్యప్రణాళికను రూపొందించి విద్యను అం దించేందుకు కార్యచరణను చేపట్టిందన్నారు.వైఎస్సార్ ప్రీ(పూర్వప్రాథమిక). ప్రైమరీ(ప్రాథమిక) స్కూల్స్‌ద్వారా చిన్నతనం నుంచే విద్యార్థుల్లో తెలుగుతో పాటుగా ఆంగ్లపరిజ్ఞానం వృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సీఎం జగన్ అన్నారు..పీపీ-1,పీపీ-2,ప్రిపరేటరీ,1వ తరగతి,2వ తరగతి ఫౌండేషన్ స్కూళ్ళు, స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో,దీనికి అనుకుని ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని విలీనం చేస్తున్నారు.ఈ విధంగా ఫౌండేషన్ స్కూళ్లను ప్రారంభిస్తున్నామన్నారు.నూతన విద్యావిధానం వల్ల ఉపాధ్యాయులకు, పిల్లలకు మేలు కలుగుతుందనే విషయాన్ని గుర్తించాలని ఆయా సందర్భాల్లో సీఎం జగన్ అధికారులతో ప్రస్తావించడంతో పాటు ఆధునికీకరిస్తున్న అధికారులనుంచి ఫీడ్ బ్యాక్‌ను నివేదికల రూపంలో తీసుకుంటున్నారు. నాడు,నేడు మొదటి విడతలో రూ.4000కోట్లకు పైగా వ్యయంతో ఇంపమింయ 16వేల విద్యాలయాల రూపురేఖలు మార్చివేసామన్నారు. నాడు,నేడు రెండో దశ ఖర్చు అంచనా రూ.11,267కోట్లు అని తెలిపారు.నాడు,నేడు కింద 468 జూనియర్ కళాశాలలు అభివృద్ధి చేస్తామన్నారు. నాడు,నేడు పనులకు సంబంధించి నవీనాలయంలో 12వేల మంది ఇంజినీర్లు, సిబ్బం దికి శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు,స్కూల్‌లో శానిటేషన్ వ్యవస్థ అత్యంత స్వచ్ఛంగా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కనీసం 21,654 తరగతి గదులు నిర్మించాల్సి ఉంటుందన్న ప్రాథమిక అంచనా అని అధికారులు తెలిపారు. 8,9,10 తరగతి విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్‌కు వీలైనవిధిస్తితులు డాలన్నారు. పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులకు జగనన్న విద్యాకానుకను అందిస్తామని,ఇందుకు కోసం రూ.960కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలకు విధిగా ప్రహరీ ఉండాలన్నారు.విద్యావిధానం విధి విధానాలపై ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ ఉండాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో విద్యామంత్రి బొత్స సత్యనారాయణ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ,పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్,పాఠశాల విద్యా కమీషనర్ సురేష్‌కుమార్,ప్రభుత్వ సలహాదారులు ఏ.మురళీ,మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ఏఆర్ అనురాధ, మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎ,సిరి, ఎండిఎం డైరెక్టర్ దివాస్, గనులశాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎంసెట్ ఫలితాలు

## ఇంజనీరింగ్‌లో 80%, అగ్రికల్చర్, ఫార్మసీలో 88.34%, ఈసెట్‌లో 90.69 శాతం ఉత్తీర్ణత

హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త: ఎంసెట్- 2022 ఫలితాలతోపాటు.. ఈ సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఎంసెట్ మొదటి ర్యాంక్‌ను తెలంగాణ విద్యార్థి సాధించగా 2 నుంచి 8 వరకు ఏపీ విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మ సీలో టాప్-5 ర్యాంకులను తెలంగాణ విద్యార్థులే సొంతం చేసుకున్నారు. ఎంసెట్‌తోపాటు అగ్రి కల్చర్, ఫార్మసీలో అర్హత గత ఏడాది కంటే తగ్గింది. ఈసెట్ ఫలితాల్లోనూ గత ఏడాది కంటే ఈ ఏడాది అర్హత శాతం తగ్గింది. గత ఏడాది ఇంజనీరింగ్‌లో 82.08 శాతం అర్హత సాధించగా.. ఈ ఏడాది 80.41 శాతం అర్హత సాధించారు. అగ్రికల్చర్ ఫార్మసీలో గతఏడాది 92.48 శాతం అర్హత సాధిం చగా.. ఈఏడాది 88.34శాతం అర్హత సాధిం చారు. ఇక ఈసెట్‌లో అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది దరఖాస్తులు తగ్గాయి.. అలాగే అర్హత శాతం కూడా తగ్గింది. గత ఏడాది 95.16 శాతం అర్హత సాధించగా.. ఈ ఏడాది 90.69 శాతం అర్హత సాధించారు.

ఎంసెట్, ఈసెట్-2022 ఫలితాలను విద్యా శాఖ మంత్రి పి. సబిత ఇంద్రారెడ్డి శుక్రవారం జేఎన్‌టీయూ క్యాంపస్‌లో విడుదల చేశారు.

త్వరలో కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. అయితే ఫలితాలను విడుదల చేసిన అనంతరం సాయంత్రమే ఈ నెల 21 నుంచి ఎంసెట్ కౌన్సెలింగ్‌ను ప్రారంభించనున్నట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ అడ్మిషన్ల కన్వీనర్ అయిన నవీన్ మిట్టల్ షెడ్యూల్‌ను జారీ చేశారు. ఎంసెట్, ఈసెట్ ఫలితాల విడుదల కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి, ఎంసెట్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఏ గోవర్దన్, ఈసెట్-2022 కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి, జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్ పాల్గొన్నారు. మంత్రి సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఎంసెట్ పరీక్షలను వర్షాలు కురుస్తున్న సమ యంలో నిర్వహిం చినప్పటికీ అధికారులు ఎటు వంటి ఇబ్బందులు రాకుండా నిర్వహించారని తెలిపారు. వర్షాల నేపథ్యంలో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను వాయిదా వేసుకొని తరువాత నిర్వహించి నట్లు తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చిన అధికారులను, సహకరించిన వివిధ శాఖలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎంసెట్-2022 పరీక్షలను తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.

ఎంసెట్ పరీక్షలను రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ 23 జోన్లను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇంజనీ రింగ్ పరీక్షను 108 కేంద్రాల్లో.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షను 88 కేంద్రాల్లో నిర్వహించినట్లు మంత్రి మీడియాకు తెలిపారు. ఎంసెట్ ఫలితాల్లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు.. అలాగే అర్హత సాధించిన విద్యార్థులకు శుభాకాం క్షలు తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులు మంచి కోర్సులను ఎంపిక చేసుకొని మంచి భవి ష్యత్‌ను పొందాలని ఆకాంక్షించారు. ఎంసెట్‌తోపాటు.. ఈ సెట్ కౌన్సెలింగ్‌కు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన ఫీజులను ఇంకా నిర్ణయించలేదని.. అందుకు సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ ప్రతిపాదనలు ప్రభుత్వానికి రాగానే నిర్ణయం తీసుకుంటామని మంత్రి సబిత ఇంద్రారెడ్డి విలేకరుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇంజనీరింగ్ టాప్-10 ర్యాంకుల్లో మొదటి ర్యాంకు.. 9, 10 ర్యాంకులు తెలంగాణ విద్యార్థులు సాధించగా.. 2 నుంచి 8 వరకు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీలో మొదటి మూడు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. రాష్ట్రంలో పోటీ పరీక్షల నిర్వహణలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి బాగా పనిచేసిందని మంత్రి తెలిపారు.

అలాగే ఎంసెట్ నిర్వాహకులు కూడా కొవిడ్ నిబంధనల మేరకు పరీక్షలను నిర్వహించి.. ఫలితాల వెల్లడికి కృషి చేశారని తెలిపారు.

ఎంసెట్‌కు 1,72,238 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,56,860 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 1,26,140 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 80.41 శాతం మంది అర్హత సాధించారు. అలాగే అగ్రికల్చర్, ఫార్మసీలో 94,476 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 80,575 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 71,180 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 88.34 శాతం మంది అర్హత సాధించారు.


శుక్రవారం హైదరాబాద్‌లో ఎంసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న టిఎస్ మంత్రి సబిత, విద్యాశాఖాధికారులు

**ఇంజనీరింగ్ టాప్-5 ర్యాంకుల వారి వివరాలు..**

| ర్యాంక్ | పేరు | జిల్లా | మార్కులు |
|---|---|---|---|
| 1 | పోలు లక్ష్మిసాయి లోహిత్‌రెడ్డి | రంగారెడ్డి | 151.61 |
| 2 | నక్కా సాయిదీప్తికా | శ్రీకాకుళం | 150.54 |
| 3 | పోలిశెట్టి కార్తికేయ | గుంటూరు | 150.53 |
| 4 | పల్లి జలాక్షి | శ్రీకాకుళం | 149.95 |
| 5 | మెంద హిమవంశీ | శ్రీకాకుళం | 149.86 |

**అగ్రికల్చర్, ఫార్మసీ టాప్-5 ర్యాంకుల వారి వివరాలు..**

| ర్యాంక్ | పేరు | జిలా | మార్కులు |
|---|---|---|---|
| 1 | గడ్డమీది నాగరాణి | మేడ్చల్ | 81 |
| 2 | పాటిబండ ఆదిలక్ష్మి ప్రియ | మేడ్చల్ | 80 |
| 3 | ఇలగందుల నరేష్ కుమార్ | నిర్మల్ | 78 |
| 4 | ఎం శషికుమార్ | రంగారెడ్డి | 72 |
| 5 | ఎన్‌వి శాంతిస్వరూప్ | మేడ్చల్ | 71 |

**ఈసెట్-202లో 90.69 శాతం మంది అర్హత**

ఇంజనీరింగ్, బీఫార్మసీ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్-2022 ఫలితాల్లో 90.69 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు.

ఈ సెట్ పరీక్షకు 24,055 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 22,001 మంది హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 19,954 మంది (90.69శాతం) మంది అర్హత సాధించారు. మొత్తం 11 బ్రాంచ్‌ల్లో ప్రవేశాల కోసం ఈసెట్-2022 పరీక్షను నిర్వహించారు. ఎంసెట్‌తోపాటు, ఈ సెట్ ర్యాంక్ కార్డులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని.. విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్లు ప్రొఫెసర్ గోవర్ధన్, ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

**ఈ సెట్ టాప్-5 ర్యాంకర్ల వివరాలు..**

| ర్యాంక్ | పేరు | జిల్లా | మార్కులు |
|---|---|---|---|
| 1 | జుటూరు నేహా | గుంటూరు | 154.14 |
| 2 | వంటాకు రోహిత్ | విశాఖపట్నం | 153.90 |
| 3 | కల్లం తరుణ్‌కుమార్ రెడ్డి | గుంటూరు | 153.11 |
| 4 | కొత్తపల్లి మహేష్ అంజన్ | మేడ్చల్ | 152.79 |
| 5 | గుంటుపల్లి శ్రీరామ్ | గుంటూరు | 152.78 |

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:12/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 865647
2nd Prize Rs.7000/- 20714
3rd Prize Rs.3500/-
41859 46963 50454 53185 60259
84439 90131 96270 97003 99377
4th Prize Rs.200/-
0024 0806 0819 2147 2608 2649 2985
5100 5763 7271
5th Prize Rs.100/-
0722 2106 2585 2827 2839 4633 4787
5341 6004 8596
6th Prize Rs.50/-
0107 1162 2586 3956 5421 7214 9181
0148 1205 2631 4036 5603 7232 9201
0164 1252 2689 4142 5752 7485 9256
0208 1401 2695 4281 5969 7619 9342
0212 1408 3021 4290 6111 7627 9436
0242 1449 3033 4588 6124 7866 9445
0474 1514 3149 4956 6250 8038 9694
0477 1535 3261 4992 6387 8103 9722
0568 1553 3334 5037 6391 8168 9814
0583 1599 3460 5137 6626 8256 9850
0834 1694 3543 5160 6639 8261
0850 1960 3605 5266 6702 8436
0993 1974 3615 5371 6738 8446
1111 2497 3632 5397 6876 8739
1156 2547 3723 5399 7184 9017

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 453596
2nd Prize Rs.7000/- 05580
3rd Prize Rs.3500/-
11429 18311 18482 25167 28797
33668 35755 36788 43186 73977
4th Prize Rs.200/-
0782 2865 3365 3801 4907 6697 6845
7774 7814 8827
5th Prize Rs.100/-
0208 3986 5131 5288 6541 7512 7699
8065 8461 9724
6th Prize Rs.50/-
0296 1933 3508 5115 6480 7540 9128
0621 1979 3676 5214 6627 7558 9141
0687 2100 3812 5295 6690 7559 9163
0817 2152 4069 5367 6821 7605 9207
0820 2183 4106 5371 6839 7640 9295
0841 2245 4131 5402 6893 7812 9315
0904 2253 4182 5475 6930 7854 9423
1212 2268 4423 5572 6969 7989 9572
1261 2639 4528 5800 7068 8217 9792
1303 3079 4596 5805 7070 8219 9846
1410 3205 4636 5917 7216 8250
1426 3334 4640 5951 7325 8455
1618 3338 4682 6174 7348 8913
1665 3491 4751 6240 7395 8971
1830 3506 4791 6404 7411 9000

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:12/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 739429
2nd Prize Rs.7000/- 90193
3rd Prize Rs.3500/-
11553 13318 40324 43564 51486
67865 74514 80641 85897 89060
4th Prize Rs.200/-
0721 1909 2122 2429 2732 5324 8020
8635 8881 9474
5th Prize Rs.100/-
0371 1066 2331 3338 4639 5684 6558
7023 9383 9806
6th Prize Rs.50/-
0111 1409 2529 4003 5004 6756 8402
0170 1547 2606 4014 5050 6938 8429
0325 1661 2673 4018 5137 7040 8569
0381 1667 2773 4105 5265 7354 8688
0755 1751 2855 4120 5518 7371 8696
0807 1799 2889 4138 5698 7645 8716
0864 1856 3185 4239 5725 7686 9024
1010 1923 3258 4402 5752 7692 9097
1015 2089 3335 4490 5812 7775 9571
1109 2105 3356 4604 5908 7989 9576
1114 2162 3429 4669 5974 7993
1134 2187 3549 4722 6063 8066
1223 2299 3807 4744 6104 8073
1241 2426 3842 4761 6339 8253
1334 2500 3962 4850 6349 8349

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 982764
2nd Prize Rs.7000/- 28350
3rd Prize Rs.3500/-
04989 11546 19757 26775 45425
60437 61823 65499 78004 92041
4th Prize Rs.200/-
0176 1206 1317 1525 2465 3114 5250
5473 6330 9544
5th Prize Rs.100/-
0086 1825 2457 3414 6245 6386 6458
7018 7646 9829
6th Prize Rs.50/-
0021 1502 2837 4459 5589 7788 9120
0091 1684 2841 4529 5707 7825 9124
0506 1730 3000 4562 5809 8001 9375
0544 1852 3042 4578 5897 8047 9568
0667 1980 3049 4682 6009 8081 9731
0813 1985 3273 4710 6184 8156 9743
0839 2055 3464 4914 6263 8174 9862
0899 2063 3632 5006 6293 8250 9866
0910 2128 3634 5095 6442 8268 9943
0912 2175 3665 5215 6645 8346 9969
1195 2182 3704 5264 6657 8465
1257 2185 3736 5334 6892 8760
1302 2197 3910 5363 7127 8854
1389 2346 4171 5546 7567 8934
1493 2551 4319 5583 7584 9054

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:12/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 534572
2nd Prize Rs.7000/- 28497
3rd Prize Rs.3500/-
01410 02030 23915 29986 40592
53290 62005 74431 78119 89746
4th Prize Rs.200/-
2274 2780 3045 4184 4885 5035 7509
8573 9030 9723
5th Prize Rs.100/-
0589 2398 6731 7470 7530 8111 8709
8743 9393 9813
6th Prize Rs.50/-
0498 1897 3979 5297 7081 8128 9260
0583 2260 4101 5370 7098 8330 9473
0829 2281 4401 5456 7105 8447 9478
0891 2542 4486 5495 7288 8529 9486
0939 2544 4619 5589 7314 8665 9598
1007 2609 4651 5618 7318 8713 9646
1049 2630 4656 5752 7492 8754 9671
1237 2774 4735 5776 7632 8763 9691
1345 2887 4742 5876 7750 8951 9880
1404 2933 4795 6032 7799 8988 9997
1456 3002 4927 6205 7817 9057
1496 3093 4998 6260 7870 9191
1502 3271 5126 6432 7898 9203
1782 3663 5144 6503 7959 9225
1853 3731 5169 6793 8122 9242

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 427538
2nd Prize Rs.7000/- 46525
3rd Prize Rs.3500/-
00560 10202 13289 44246 46201
58792 63979 77427 80161 90891
4th Prize Rs.200/-
2072 4383 5584 6687 7154 7178 7619
7740 8164 8177
5th Prize Rs.100/-
0348 2302 2898 3750 4340 4343 4921
5676 5810 8590
6th Prize Rs.50/-
0138 1258 2288 4194 5950 7409 8668
0205 1315 2599 4250 5966 7603 9017
0354 1387 2601 4392 6137 7723 9052
0358 1451 2749 4425 6245 7893 9266
0521 1513 2988 4457 6425 7918 9355
0568 1527 3015 4487 6627 7945 9417
0641 1537 3128 4524 6747 7981 9527
0779 1822 3211 4527 6815 8048 9534
0830 1836 3371 4539 6843 8183 9631
0941 1886 3654 4769 6867 8194 9868
0961 1901 3719 4863 6982 8326
1138 1975 3781 5474 6997 8400
1181 2020 3786 5532 7222 8414
1184 2231 3912 5709 7262 8521
1202 2256 4068 5915 7288 8649

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:12/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 916440
2nd Prize Rs.7000/- 17994
3rd Prize Rs.3500/-
09315 11855 55267 56765 58844
58894 83867 84314 84376 98672
4th Prize Rs.200/-
0297 0994 1644 4360 7079 7531 8649
9144 9416 9878
5th Prize Rs.100/-
0016 0770 1112 1421 3938 4505 5079
5945 9164 9565
6th Prize Rs.50/-
0122 1193 2603 3597 5340 6859 8665
0139 1247 2689 3742 5371 6902 8770
0167 1291 2850 3930 5424 6905 8867
0186 1429 2883 4297 5517 6932 8926
0378 1596 2905 4435 5696 7115 8952
0395 1611 2935 4451 5711 7196 9054
0518 1673 3002 4481 5968 7234 9087
0666 1721 3026 4500 5988 7349 9137
0681 1776 3141 4581 6171 7351 9161
0712 1977 3150 4602 6273 7818 9901
0721 2048 3227 4829 6336 7828
0785 2144 3328 4868 6364 7943
0809 2153 3335 4885 6540 7995
0880 2161 3416 4898 6580 8008
1167 2292 3561 4952 6793 8459

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 176463
2nd Prize Rs.7000/- 88199
3rd Prize Rs.3500/-
01783 06045 08317 69781 74712
75725 89028 91791 91947 95781
4th Prize Rs.200/-
1560 1949 2685 4283 6889 7771 7776
8657 8723 9299
5th Prize Rs.100/-
0055 1126 1369 1984 2164 2225 2414
6933 7591 9659
6th Prize Rs.50/-
0148 2095 4075 5954 6963 8423 9561
0240 2104 4104 6025 7268 8440 9653
0271 2201 4141 6121 7328 8444 9737
0286 2416 4186 6314 7336 8635 9779
0294 2453 4201 6368 7423 8643 9786
0388 3059 4287 6401 7455 8799 9803
0586 3272 4504 6416 7491 8810 9828
0815 3289 4561 6444 7496 8822 9855
1021 3553 4748 6525 7556 8923 9943
1036 3703 4829 6568 7648 8957 9975
1232 3714 4852 6570 7690 9183
1447 3769 5057 6785 7746 9254
1605 3775 5306 6884 7951 9449
1858 3848 5461 6938 8187 9521
1969 4027 5858 6952 8376 9555

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:12/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 649482
2nd Prize Rs.7000/- 35321
3rd Prize Rs.3500/-
09081 37075 37425 39351 49396
51289 58139 63962 79741 93106
4th Prize Rs.200/-
0203 2181 2748 2846 3741 4812 7191
9615 9623 9946
5th Prize Rs.100/-
2569 3396 3502 3991 3993 4438 5226
8591 9065 9660
6th Prize Rs.50/-
0089 1015 3144 4911 6321 7920 8903
0190 1153 3171 4920 6376 7985 9059
0272 1693 3326 5020 6397 8160 9397
0287 1742 3377 5043 6427 8173 9451
0298 1802 3603 5124 6519 8214 9481
0378 1821 3681 5147 6584 8218 9529
0439 1930 3721 5181 6738 8282 9653
0541 1990 3727 5540 7013 8329 9850
0594 2208 3823 5555 7017 8567 9889
0665 2338 3941 5673 7042 8575 9990
0801 2448 4023 6093 7126 8604
0811 2461 4362 6148 7269 8682
0858 2507 4400 6226 7671 8721
0910 2687 4408 6230 7819 8837
0974 2994 4464 6312 7822 8838

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 783300
2nd Prize Rs.7000/- 65284
3rd Prize Rs.3500/-
02473 15115 31343 35456 36472
54818 64146 70135 73410 84644
4th Prize Rs.200/-
2053 2513 4605 5027 5972 6260 6546
7851 8522 9988
5th Prize Rs.100/-
1856 1858 2108 2629 3434 3822 5725
6005 6237 8674
6th Prize Rs.50/-
0006 0757 2484 4068 5516 7812 9397
0039 0775 2521 4140 5541 8102 9413
0109 0943 2815 4161 5668 8153 9529
0145 1111 2816 4288 5789 8167 9533
0187 1534 2937 4497 5911 8191 9565
0209 1637 3084 4561 5997 8366 9605
0251 1723 3182 4614 6085 8388 9608
0266 1738 3221 4664 6138 8468 9687
0281 1751 3233 5052 6163 8629 9839
0401 1894 3444 5072 6552 8823 9892
0467 1914 3527 5141 6565 8898
0594 2022 3637 5285 6760 8932
0629 2322 3789 5325 6811 9218
0703 2399 3794 5470 6991 9275
0719 2451 3896 5515 7285 9308

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:12/08/22

SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 527970
2nd Prize Rs.7000/- 51840
3rd Prize Rs.3500/-
16745 27626 38513 49358 51241
62953 73146 73833 84710 95928
4th Prize Rs.200/-
0234 1222 1394 1454 3644 7123 7672
8046 9198 9445
5th Prize Rs.100/-
0862 1038 2432 4235 4301 6448 7159
7612 8505 9203
6th Prize Rs.50/-
0123 0932 2863 4811 6566 7862 9567
0162 1031 2867 4833 6906 8303 9590
0199 1039 3065 4994 6931 8387 9617
0255 1325 3455 5026 7076 8692 9623
0376 1864 3571 5357 7147 8720 9687
0393 1871 3867 5386 7268 8783 9719
0468 1928 3876 5473 7311 8863 9731
0483 1986 3901 5507 7313 8878 9892
0506 2195 4003 5571 7485 9111 9914
0537 2376 4126 5594 7619 9282 9998
0569 2385 4130 5726 7622 9311
0673 2411 4454 5992 7739 9317
0684 2569 4629 6202 7760 9373
0710 2807 4677 6272 7790 9437
0921 2826 4721 6341 7834 9516

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 672668
2nd Prize Rs.7000/- 26910
3rd Prize Rs.3500/-
15656 37236 48505 59129 59806
61776 72436 83282 83839 94928
4th Prize Rs.200/-
0228 0336 0584 1592 1669 1770 2526
6104 6897 7561
5th Prize Rs.100/-
1366 3480 5926 6681 7964 8204 8849
9180 9386 9717
6th Prize Rs.50/-
0052 1378 3335 5582 6883 8200 9280
0061 1467 3344 5648 7022 8271 9354
0193 1507 3496 5671 7028 8336 9540
0304 1526 3633 5686 7049 8356 9641
0399 1785 3668 5785 7053 8426 9709
0437 1975 3718 5839 7077 8456 9724
0553 2125 4017 5863 7183 8499 9753
0585 2227 4133 6191 7274 8560 9785
0603 2475 4493 6271 7352 8689 9949
0659 2535 4635 6364 7736 8720 9961
0738 2635 4738 6571 7742 8809
0751 2669 5057 6686 7814 8810
1026 2851 5420 6726 8084 8858
1322 2980 5510 6837 8166 8866
1341 3295 5536 6857 8189 9093

# జంట మృతదేహాలు

≫ అలా కొట్టుకుపోయిన మృతదేహం మళ్లీ తిమ్మాపురం తీరాన్ని చేరింది. ఒకేసారి ఈ రెండు మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకు రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ యువతి యువ కుని మధ్య ఏమైనా సంబంధాలు ఉన్నాయా? వీరిద్దరి మరణానికి కారణం ఏమై ఉంటుంది అన్నవీరిద్దరి మరణానికి కారణం ఏమై ఉంటుంది అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీ హెచ్‌కు తరలించారు. పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టిటిడిలో అవినీతి తిమింగలం

≫ వ్యాపారం చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై ఏకంగా టిటిడి నిఘాభద్రత విభాగం విఐ శంకర్‌బాబు ఫిర్యాదుతో తిరుమల 2టౌన్ సిఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టిన తిరుమల పోలీసులు శుక్రవారం సూపరింటెండెంట్ మల్లికార్జునతో బాటు మరో ఐదుమందిని అదుపులోకి తీసుకున్నారు. తదుపరి ఎంతకాలంగా ఈ అక్రమ వ్యవహారం సాగిస్తున్నాడనే కోణంలో విచారణ చేస్తున్నట్లు సిఐ చంద్రశేఖర్ తెలిపారు. సూపరింటెండెంట్ హోదాలో అక్రమాలకు తెరలేపిన అతని గురించి టిటిడిలో దుమారం రేగింది.

# తెలంగాణలో కొత్తగా 476పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు12:**రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 476 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,28,471పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.

## వారం - వర్జ్యం

13-8-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
విదియ తె.3-15; శతభిషం తె.2-36
వర్జ్యం ఉ.10-35 ల 12-06
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# తగ్గిన ఖరీఫ్ వరి సాగు

≫ చేరుకోలేకపోయింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఈ లోటు మరికొన్ని రోజుల్లో భర్తీ అయ్యే అవకాశం ఉన్నట్లు కేంద్ర వ్యవసాయ మత్రిత్వ శాఖ అధికారులు భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం వరి నాట్ల సమయం ముగియడంతో అ అవకాశం అంతంత మాత్రంగానే కన్పిస్తోంది. దేశంలోనేని తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, త్రిపుర, అస్సాం, కర్నాటక, మేఘాలయ, హర్యానా, మిజోరాం, ఉత్తరాఖండ్, కాశ్మీర్, సిక్కిం వంటి 17 రాష్ట్రాల నుండి తక్కువగా వరి విస్తీర్ణం నమోదైంది.

కాగా వరిని అధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లోని పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, మిజోరాం, త్రిపురలో లోటు వర్షపాతం నమోదైంది. అధిక జిల్లాల్లో భారీగా లోటు వర్షపాతం రికార్డయింది. మరోపక్క మరికొన్ని ముఖ్యమైన పంటల విస్తీర్ణంలో సైతం వెనుకబడి ఉన్నాయి. ముఖ్యంగా పప్పు దినుసుల విషయానికి వస్తే ఈ ఖరీఫ్ సీజనులో పప్పు ధాన్యాల గరిష్ట విస్తీర్ణం గత ఏడాదితో పోల్చితే 13.5 శాతం తగ్గింది. మహారాష్ట్ర, కర్నాటక, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలో పప్పు ధాన్యాల విస్తీర్ణం అంతంత మాత్రంగానే ఉంది. మరో ముఖ్యమైన ఖరీఫ్ పంట అయిన మొక్కజొన్న విస్తీర్ణం కూడా దాదాదాపు 5 శాతం పడిపోయింది. గత ఏడాదితో పోలిస్తే 1.82 మిలియన్ హెకార్ల విస్తీర్ణం తగ్గింది.

# కృష్ణమ్మ పరవళ్లు

≫ ఇక నాగార్జునసాగర్ వద్ద కూడా ఇదే పరిస్థితి నెలకొంది. నీటి నిల్వ సామర్థ్యం 312.05 టిఎంసిలు కాగా ఇప్పటికి 306.10 టిఎంసిల నిల్వకు చేరుకుంది. ఎగువ ప్రాంతం నుంచి ఉమారు నాలుగు లక్షల 20 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా అదే పరిమాణంలో నీటిని 26 గేట్లు ఎత్తివేసి దిగువకు వదులుతున్నారు. పులిచింతల వద్ద వరద నీటి ప్రభావం ఎక్కువగా ఉండటంతో 14 గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు వదులుతున్నారు. ఈ ప్రాజెక్ట్ నీటి నిల్వ సామర్థ్యం 45.77 టిఎంసిలు కాగా ఇప్పటి వరకు సుమారు 39 టిఎంసిల నీరు వచ్చి చేరింది. దీనితో మూడు లక్షల 80 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా మూడున్నర లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. విజయవాడ వద్ద ఉన్న ప్రకాశం బ్యారేజీకి గరిష్టస్థాయిలో నీరు వచ్చి చేరడంతో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. పోలీసు పికెట్ ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నారు. ఈ బ్యారేజీ వద్ద 70 గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు వదులుతున్నారు. శుక్రవారం సాయంత్రం సమయానికి సుమారు 4 లక్షల 44 వేల 640 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీనితో అంతే పరిమాణంలో నీటిని దిగువకు వదులుతున్నారు. వరద నీటి ప్రభావం ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎపి విపత్తుల సంస్థ ఎండి బిఆర్ అంబేద్కర్ హెచ్చరికలు జారీ చేశారు. వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

ఆయా ప్రాంతాల్లో అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారని చెప్పారు. వాగులు, వంకలు, కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దని ఆయన హెచ్చరించారు. గోదావరి నది కూడా క్రమంగా ప్రవాహం పెంచుకుంటూ ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తోంది. దీనితో భద్రాచలం వద్ద గరిష్టస్థాయి నీరు చేరుకుంది. వరద నీటి ప్రవాహం వల్ల మణుగూరు. పినపాక ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో పంటకు నష్టం కలిగింది. రహదారులు గోదారినీటితో నిండి పోవడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. గోదావరికి తోడు శబరి నది కూడా పొంగి పొర్లుతుండటంతో ఏటపాక, చింతూరు ప్రాంతాల్లో పలు ప్రాంతాలు నీటమునిగాయి. ధవళేశ్వరం వద్ద రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఇక్కడ 15 అడుగుల గరిష్ట స్థాయికి నీరు చేరింది. 14 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఈ నీరు కోనసీమ జిల్లాల్లోని పలు ప్రాంతాలను ముంపునకు గురిచేస్తూ సముద్రంలో కలుస్తోంది. దీనితో 120 లంక గ్రామాలు నీటమునిగాయి, పి.గన్నవరం, రాజోలు, సఃనేటిపల్లి, అప్పనపల్లి, పాశర్లపూడి తదితర ప్రాంతాల్లో పలు గ్రామాలు నీటమునిగాయి. కొన్ని ప్రాంతాల్లో వరద నీరు రహదారులపై నుంచి ప్రవహించడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సరిగ్గా నెల రోజుల క్రితం ఇదేవిధంగా వరద నీరు రావడంతో ప్రజలు తమ ఇళ్లను వదిలి సహాయక శిబిరాల్లో గడిపారు.నీరు ఉధృతి తగ్గడంతో ఇంటికి వచ్చిన వారికి మళ్లీ వరద రావడంతో తీవ్ర ఇబ్బం దులు ఎదురౌతున్నాయి. అధికారులు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

## వార్తాఫలం

**మేషం:** వ్యవసాయదారులకు సామాన్యం. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**వృషభం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. స్త్రీలకు శ్రేయస్కరం.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలు. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణ సూచన. కళాకారులకు, క్రీడాకారులకు ప్రోత్సాహం.

**సింహం:** విద్యార్థులకు సానుకూలం. గృహాలకరణ వస్తువులు కొనుగోలు.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలుస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** చిరు వ్యాపారులకు పోటీ అధికం. సాహిత్య సభలు, సమావేశాలకు హాజరు.

**వృశ్చికం:** వాక్చాతుర్యంతో అన్ని పనులు చక్కబెట్టుకుంటారు. చర్చలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** కళాకారులకు ప్రోత్సాహం. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**మకరం:** వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**కుంభం:** స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.

**మీనం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

13-8Pg3exHMNWJQE:Layout 1 8/13/22 1:20 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
13-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 194, పేజీలు : 10+6 వెల : 6.50

ప్రధాని పదవిపై ఆసక్తి లేదు: బీహార్ సిఎం
జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల దుశ్చర్య 5లో

# ప్రతి పాఠశాలకు ఇంటర్నెట్



## 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు
## ప్రతి తరగతి గదిలో డిజిటల్ బోధనకు టివి
## విద్యావిధానం అమలులో ప్రత్యేక సాఫ్ట్‌వేర్
## బాలికల భద్రతకు ప్రత్యేక చర్యలు: ముఖ్యమంత్రి జగన్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించనున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు.అత్యంత ఖరీదైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తోందన్నారు.ఏ కార్పోరేట్ పాఠశాలల్లోను లేని సదుపాయాలు ప్రభుత్వ స్కూళ్ళలోకి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ప్రతి పాఠశాలల్లో అన్ని తరగతుల్లో డిజిటల్ పద్దతిలో విద్యాబోధన కోసం టీవీలు ఏర్పాటు చేస్తామన్నారు.దశలవారిగా అన్ని పాఠశాలల తరగతి గదుల్లో డిజిటల్ స్క్రీన్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.నాడు,నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్ళలో నిర్వహణ వచ్చే ఏడాది విద్యాకానుక ఏప్రిల్ నాటికి అందించాలన్నారు.8వ తరగతి విద్యార్థులకు సెప్టెంబర్‌ల ట్యాబులు అందిస్తామన్నారు.విద్యార్థులకు ట్యాబులను వెంటనే ప్రొక్యూర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలల నిర్వహణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. విజయవాడ నగర శివారుల్లోని తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో శుక్రవారం విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు.ఆరు కేటగిరిల్లో స్కూళ్ళ ఏర్పాటు- మ్యాపింగ్, పాఠ్యంశాలవారిగా ఉపాధ్యాయులు,ఇంగ్ల్షు బోధన,డిజిటల్ లెర్నింగ్,మండలానికి రెండు జూనియర్ కళాశాల ఏర్పాటు,పాఠశాల విద్య, మనబడినాడు,నేడు,ఫౌండేషన్ విద్యాలయాలపై సీఎం జగన్ సమీక్షలో ప్రస్తావించారు.సీఎం జగన్ నూతన విధాన ముసాయిదాకు అనుగుణంగా రూపొందించిన పాఠ్యపుస్తకాలను, అపిట్యూడ్ టెస్టు ప్రణాళికలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారిగా ఏర్పాటవుతున్న స్కూళ్ళకు అనుగుణంగా సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులను పెట్టే కార్యక్రమం జూలై2024 నాటికి పూర్తి కావాలన్నారు.ఇప్పటి వరకు 1310 పాఠశాలకు సీబీఎస్ఈ అఫిలియేషన్ చేయించడంలో అధికారుల కృషి అభినందనీయమన్నారు.ప్రతి హైస్కూల్,హైస్కూల్ ప్లస్ స్కూళ్ళన్ని కుడా సీబీఎస్ఈ అఫిలియేషన్‌లో ఉండాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగించవద్దని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల సేవలు పాఠశాలల్లో చదువులు చెప్పేందుకు మాత్రమే వినియోగించుకోవాలని అన్నారు.విద్యా, సామాజికంశాలపట్ల ఉపాధ్యాయుల్లో బాధ్యతాయుతమైన పనితనం ఉందన్నారు.వారిని కేవలం బోధన కోసం ఉపయోగించుకోవడం వలన అత్యుత్తమ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తాయన్నారు.విద్యావ్యవస్థలో మంచి సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు.ఇవి సత్ఫలితాలు సాధించే దిశలో ఉపాధ్యాయులను సేవలను అందిపూచుకోవాలన్నారు.మన ప్రభుత్వ పాఠశాలల్లో గమనిస్తే ఉపాధ్యాయుల్లో ఉన్నత విద్యావంతులున్నారన్నారు.వారి సేవలను సరిగ్గా వినియోగించుకుంటే నాణ్యమై విద్యను సాధించగలమన్నారు. నూతన విద్యావిధానానికి అనుగుణంగా పాఠశాలల మ్యాపింగ్ పూర్తి కావాలన్నారు.ఎస్ఈఆర్‌టీ నిబంధనలకు అనుగుణంగా ప్రధానోపాధ్యాయులు తరచు సమావేశాలు నిర్వహించకుండా నెలకు ఒక్కటి మాత్రమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యను అనుసరించి ఉపాధ్యాయ నిష్పత్తిఉండాలన్నారు.పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయుల బోధన ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూతన విద్యా విధానం అమలులోకి రావాలన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఏ నిర్ణయం వలన ఏపాఠశాల మూతపడ దన్నారు. విద్యార్థులకు మూడు కిలో మీటర్ల పరిధిలో ఉన్నత పాఠశాలలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ప్రతి మండలానికి ప్రభుత్వ కోఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తోన్నట్లు తెలిపారు. దీంతో ≫2



శుక్రవారం ఢిల్లీలో పోలీసులు స్వాధీనం చేసుకున్న తూటాలు

# ఢిల్లీలో ఉగ్ర కలకలం

## 2వేలకు పైగా తూటాలు లభ్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** స్వాతంత్ర్య దినోత్సవం సమయంలో భారీ విధ్వంసానికి ఉగ్రవాదులు చేసిన కుట్రను ఢిల్లీ పోలీసులు భగ్నం చేశారు. ఢిల్లీలో ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని అక్రమంగా రవాణా చేస్తోన్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి పెద్ద ఎత్తున తాటాలను స్వాధీనం చేసుకున్నారు. పంద్రాగస్టు వేళ ఉగ్రవాదులు జరగొచ్చన్న నిఘా వర్గాల హెచ్చరికల మేరకు దేశ రాజధాని ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. నగరవ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగానే ఆనంద్ విహార్ ప్రాంతంలో సోదాలు చేపడుతుండగా కొందరు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో విచారణ జరిపి పోలీసులు ఆరుగుర్ని అరెస్టు చేశారు. నిందితులు ఆయుధాల స్మగ్లింగ్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి 2వేల తూటాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల ఢిల్లీలో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదిని పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే.


**ప్రజలకు కేంద్రం హెచ్చరికలు**

భారతదేశ 75 స్వాతంత్ర్యదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నాయి. దేశంలోని ప్రతి ఇంటి మీద త్రివర్ణ పతాకం రెపరెపలాడాలని కేంద్ర ప్రభుత్వ 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల్లో జాతీయ జెండాలను ప్రజలకు పంపిణీ చేస్తుంది. మరో మూడు రోజుల్లో ≫2

# కొత్తకేసులకంటే రికవరీలే అధికం

## గత 24 గంటల్లో 16,561 మందికి కరోనా, 49 మంది మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రపంచదేశాలకు ధీటుగా కరోనా కొత్తకేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 16,561 మందికి కరోనాసోకి వారిలో 49 మంది చనిపోయారు. రికవరీలు 18,053వరకూ ఉన్నాయి. గత 24 గంటల్లో 1541 మంది క్రియాశీలకేసులు కూడా తగ్గడంతో మొత్తం దేశంలో క్రియాశీలకేసులు 1,23,535కి చేరాయి. రికవరీలు కూడా మొత్తం 4,35,73,094 చేరుకున్నాయి. ఇక 49 మంది గడచిన 24 గంటల్లో చనిపోగా మొత్తం మృతుల సంఖ్య 5,26,928కి పెరిగింది. రాష్ట్రాలవారీగాచూస్తే కొత్తకేసులు మహారాష్ట్రలో 1877 మందికిసోకి ఐదుగురుచనిపోగా కేరళలో 1212 మందికిసోకి పంది మంది చనిపోయారు. కర్ణాటకలో 1691 మందికిసోకి ఆరుగురుచనిపోయారు. తమిళనాడులో 8902మందికిసోకితే ఉత్తరప్రదేశ్‌లో 1018 మందికిసోకి ముగ్గురుచనిపోయారు. పశ్చిమబెంగాల్‌లో 598 మందికిసోకి నలుగురుచనిపోగా ఢిల్లీలో 2726 మందికిసోకి ఆరుగురుచనిపోయారు. ఒడిశాలో 530, రాజస్థాన్‌లో 658మందికి సోకితే గుజరాత్‌లో 552 మందికిసోకి ఇద్దరుచనిపోయారు. మధ్యప్రదేశ్‌లో 108 మందికిసోకింది. హర్యానాలో 1075 మందికిసోకితే,బీహార్‌లో 120 మందికిసోకింది. తెలంగాణలో 612, పంజాబ్‌లో 410, అస్సాంలో 214, జమ్ముకాశ్మీర్‌లో 6378, ఉత్తరాఖండ్‌లో 180,హిమాచల్‌ప్రదేశ్‌లో 349, గోవాలో 115,మిజోరమ్‌లో 226మందికిసోకినట్లు కేంద్ర ఆరోగ్యశాఖప్రకటించింది. వీటిలో ఐదారురాష్ట్రాల్లోనే వెయ్యికిపైగా కేసులునమోదయ్యాయి. దేశరాజధాని ఢిల్లీలో 17శాతానికిపైగా పాజిటివిటీరేటు నమోదుకావడంతో అక్కడ ఆంక్షలు మొదల య్యాయి. మాస్క్‌లేకుండా వస్తే జరిమానాలు విధించాలన్న ఆదేశాలు అమలవుతున్నాయి. రోజువారి పాజిటివిటీరేటుచూస్తే 5.44శాతంగా ఉంది. వారం ప్రాతిపదికనచూస్తే 4.88శాతంగా ఉంది. ఇప్పటివరకూ దేశంలో మొత్తం 207.47 కోట్ల టీకాడోసులు వేసినట్లు వెల్లడి అయింది. ఇప్పటికే కేంద్రపాలితప్రాంతాలరాష్ట్రాలవద్ద 7.32కోట్ల టీకాడోసులు వినియోగించుకోలేదని కేంద్రం ప్రకటించింది. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.53శాతం కాగా మరణాల రేటు1.19శాతంగా నమోదయినట్లు కేంద్రం వెల్లడించింది.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 59.35 కోట్లు
మరణాలు-64.49 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 16,561
మరణాలు - 49

**తెలంగాణలో**

తాజా కేసులు- 476
మృతులు -0

# టిటిడిలో అవినీతి తిమింగలం

## సూపరింటెండెంట్ దర్శనాల దందా: భక్తులకు శఠగోపం

**తిరుమల/తిరుపతి,ఆగస్టు 12ప్రభాతవార్తప్రతినిధి:** సేవాభావంతో విధులు నిర్వహించాల్సిన సూపరింటెండెంట్ అధికారి ఏకంగా రెండుచేతులా సంపాదించాలని పథకంతో దర్శనాల అక్రమాలకు తెరలేపాడు. గత రెండు సంవత్సరాలుగా భక్తులకు సుపథం, విఐపి బ్రేక్, కల్యాణం పేరుతో దర్శనాల టిక్కెట్లు చేయిస్తూ భారీ మొత్తంలో అక్రమార్జన చేశాడు. దేవుని చెంత అతని పాపం పండటంతో ఏకంగా అతనిపై ,అతనికి సహకరించిన కుటుంబసభ్యులు, ఇద్దరు దళారులు మొత్త ఆరుమందిపై టిటిడి విజిలెన్స్ వింగ్ ఇన్‌స్పెక్టర్ బి.శంకర్‌బాబు తిరుమల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగుచూసింది. ఓ వైపు తిరుమలలో దర్శన దళారులను ఏరివేసే ప్రయత్నంలో సుమారు వందల సంఖ్యలో పోలీసు కేసులు నమోదు చేయడం, ఏకంగా కొందరిని కొండకు రానీయకుండా చర్యలు తీసుకోవడం టిటిడి ఇఓగా ఏవి ధర్మారెడ్డి సఫలీ తక్రుతులయ్యారు. అయితే సొంత ఇంటిలోనే దొంగలున్నారనే వాస్తవాలను టిటిడి అధికారులు గుర్తించలేకపోయారు. ఏకంగా భక్తుల నుంచి టిటిడి నిఘాభద్రత విభాగానికి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఏకంగా సూపరింటెండెంట్ స్థాయి అధికారి దేవుని దర్శనాల దందాలు బాగోతం వెలుగుచూసింది. గత కొంతకాలంగా ఈ అధికారి బ్యాంకు,అతని కుటుంబసభ్యుల బ్యాంకు ఖాతాలకు జరిగిన సుమారు 3లక్షల రూపాయలుపైగా లావాదేవీలు చూసి టిటిడి భద్రత విభాగం, పోలీసులు విస్తుపోయారు.

**-దర్శన దళారీ అవతారమిలా!:** టిటిడిలో క్రింది స్థాయి ఉద్యోగుల నుంచి పై స్థాయి సూపరింటెండెంట్ హోదా వరకు వారికి తమ తమ సిఫార్సు లేఖలపై దర్శనాలు మంజూరు చేస్తారు. ఇలా అవుతున్న దర్శనాల టిక్కెట్లను తమచేతివాటం చూపి భారీగా బ్లాక్‌లో అమ్ము కుని జేబులు నింపుకుంటున్నారు. గతంలో పలు కారణాలతో ఆరోపణలు ఎదుర్కొని టిటిడికి చెందిన విశాఖలోని కల్యాణమండపం/ఇన్‌ఫర్మేన్ కేంద్రంకు బదిలీ చేశారు. అయినా అతని ప్రవర్త నలో మార్పురాలేదు. ఎలాగో ఇటీవల తిరు పతిలోని టిటిడి ధర్మప్రచారపరిషత్ విభాగంకు సూపరింటెండెంట్‌గా బదిలీ పై వచ్చారు. ఇలా వచ్చిన అతని వ్యవహారం. దర్శనాల టిక్కెట్లు సిఫార్సులపై నిఘా విభాగం దృష్టి పెట్టింది. ఈ నిఘాలో సూపరింటెండెంట్ ఎం.మల్లికార్జున, అతని కుటుంబసభ్యులు భార్య కె.విజయ కుమారి, కుమార్తె నవ్యశ్రీ,బావమరిది ఉప్పల హరికృష్ణ, దళారులు విజయవాడకు చెందిన నోముల వెంకటమురళీకృష్ణ, టి.గణేష్ వెంకట సుబ్బారావులు భక్తులకు దర్శనాల టిక్కెట్లు సమకూర్చి అందుకు ప్రతిఫలంగా పెద్దమొత్తంలో తీసుకునేవారు. సుపదం దర్శనాలకు ,విఐపిబ్రేక్, కల్యాణం దర్శనాలకు ఇలా టిక్కెట్‌కు భారీ మొత్తంలో డబ్బులు తీసుకుని ఎ ≫2




# మోడీకి తగ్గని ప్రజాదరణ

## ఎన్నికలు జరిగితే ఎన్‌డిఎకే అధికారం

## ఇండియా టుడే సీ ఓటర్ సర్వే

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రధానిమోడీ ఆధ్వర్యంలోని బిజెపి ఎన్‌డిఎ మిత్రపక్షాలు మొత్తం సీట్లు సాధిస్తాయని సర్వేలు చెపుతున్నాయి. తాజాగా ఓ సర్వేలో దేశవ్యాప్తంగా ప్రజల నాడిని పసిగట్టి జరిపిన సర్వేలో ప్రధానిగా జనం మోడీకే పట్టం కట్టారని తేలింది. ఈ విషయంలోఇతర పార్టీల నాయకులకు అందనంత ఎత్తులోమోడీ ఉన్నారు. ఇండియాటుడే మ్యాగ్‌జైన్ సి ఓటర్‌తో కలిసి నిర్వహించిన సర్వేలో ఇప్పటికప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్‌డిఎ కూటమికి 286 సీట్లు వస్తాయని తేల్చింది. ఎన్‌డిఎనుంచి నితీష్‌కుమార్‌పార్టీ జెడియు వైదొలగడంతో గతంలో అంచనావేసిన 307 సీట్లకంటే 21స్థానాలు తగ్గుతాయని వెల్లడించింది.

ప్రస్తుతం బిజెపి కూటమికి లోక్‌సభలో 303 మంది సభ్యుల మెజార్టీ ఉంది. ది మూడ్ ఆఫ్‌ది నేషన్ పేరుతో ఫిబ్రవరి ఆగస్టుమధ్య నిర్వహించిన సర్వేలో 1,22,016 మంది పాల్గొన్నారు. అయితే ఈసర్వేలో ఎక్కువభాగం ఎన్‌డియే నుంచి జెడియు బయటకు వెళ్లకముందు నిర్వహించారు. బీహార్ సిఎం నితీశ్ కుమార్ మంగళవారం ఎన్డీయేనుంచి బయటకు వచ్చి ఆర్జెడీ కాంగ్రెస్‌లతో కూడిన మహాకూటమి 2.0లో భాగస్వామిగా చేరారు. ఎనిమిదేళ్లకుపైగా అధికారంలో ఉన్నా అధిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగం గత వేసవిలో కొవిడ్ 19 రెండోదశలో విమర్శలు ఎదుర్కొన్న ప్రధాని మోడీకి ఇప్పటిక ఈప్రజాదరణ చెక్కుచెదరలేదు. వ్యక్తిగతంగా తన రాజకీయ ప్రత్యర్థులకంటే పైనే ఉన్నారు. తదుపరి ప్రధానిగా సుమారు 53శాతం మంది మోడీని కోరుతుండగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి తొమ్మిదిశాతం, ఢిల్లీసిఎం కేజ్రీవాల్‌కు ఏడుశాతంమంది మద్దతు తెలిపారు. అయితే ప్రతిపక్షంగా కాంగ్రెస్ పనితీరుపై 49శాతంమంది సంతృప్తి వ్యక్తంచేయగా 34శాతం మంది అధ్వాన్నంగా ఉందని తెలిపారు. అయితే కాంగ్రెస్‌కు రాహుల్‌గాంధీ నాయకత్వం వహించాలని 23 శాతంమంది కోరుకున్నట్లు సిఓటర్‌సర్వేలో తేలింది.



ఇక తెలంగాణ విషయానికివస్తే ఇపుడు ఎన్నికలు జరిగితే బిజెపి పుంజుకుంటుందని సి ఓటర్‌సర్వే తేల్చింది. అధికార టిఆర్ఎస్‌కు ఎనిమిదిస్థానాలు,కాంగ్రెస్‌కు మూడుస్థానాలు లభించవచ్చని తేల్చింది. కాంగ్రెస్ పార్టీ పరంగాచూస్తే దేశంలో గత సార్వత్రిక ఎన్నికల్లో 52స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్ ఇపుడు 146 సీట్లవరకూ గెలిచే అవకాశాలున్నాయని సి ఓటర్ సర్వే 2019కంటే ఈసారి కొన్ని సీట్లు తగ్గవచ్చని అంచనావేసింది. కిందటిసారి వైఎస్సార్సీకి ఏపిలో 22ఎంపి స్థానాలువచ్చాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలుజరిగితే 18సీట్లు మాత్రమే వస్తాయని, వైఎస్సార్సీ ఖాతాలోని ఆ నాలుగుస్థానాలు టిడిపి కైవసం చేసుకుంటుందని వెల్లడించింది. అదే సమయంలో వైసిపికి 127 అసెంబ్లీస్థానాలు వస్తాయని సర్వే తెలిపింది. గత ఎన్నికల్లో వైఎస్సార్సీకి 151 అసెంబ్లీస్థానాలు దక్కినసంగతి తెలిసిందే.

# తగ్గిన ఖరీఫ్ వరి సాగు

## పప్పు ధాన్యాల సాగులో సైతం
## తెలుగు రాష్ట్రాల్లో నాట్లు అంతంత మాత్రమే
## వెనుకబడిన 17 రాష్ట్రాలు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ప్రస్తుత ఖరీఫ్ సీజనులో దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకూ వరి సాగు విస్తీర్ణం 13 శాతం తగ్గింది. జూన్ నెలలో రుతువపనాల వైఫల్యంతోపాటు, దేశంలోని చాలా ప్రాంతాల్లో జూలై నెలలో ముందుకు సాగకపోవడమే వరి సాగు విస్తీర్ణం తగ్గడానికి కారణమని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ భావిస్తోంది. దేశంలోని చాలా ప్రాంతాల్లో జూలై నెల చివరి నాటికి వరి నాట్లు పూర్తయినప్పటికీ గత ఏడాదితో పోల్చి చూస్తే ప్రస్తుత ఖరీఫ్ సీజనులో వరి సాగు విస్తీర్ణం 13.27 శాతం తక్కువగా ఉంది. జూన్ నెలలో ప్రారంభమై అక్టోబర్ నెలలో ముగిసే ఖరీఫ్ సీజనులో పండించే ప్రధాన ఆహార ధాన్యాలలో వరి ఒకటిగా ఉంది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఇప్పటి వరకూ దాదాపు 23.15 మిలియన్ హెక్టర్ల విస్తీర్ణంలో వరి సాగు జరిగింది. గత ఏడాది ఇదే కాలానికి నాటిన దాని కంటే 3.55 మిలియన్ హెక్టార్లు తక్కువ. జూలై చివరి నాటికి వరి సాగు సాధారణ విస్తీర్ణం మధ్య అంతరం చాలా ఎక్కువగా ఉంది. ఈ అతరం - 41.6 శాతంగా నమోదైంది. ఈ సీజన్‌లో వరి సాగు లక్ష్యం 41.31 మిలియన్ హెక్టర్లుగా ఉంది. కానీ నాటిన విస్తీర్ణం 39.17శాతంతో సాధారణం కూడా ≫2

# కృష్ణమ్మ పరవళ్లు

## నిండుకుండలా ప్రాజెక్ట్‌లు
## దిగువ ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరికలు
## శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజీల వద్ద ఆంక్షలు
## గోదావరి నదికి మళ్లీ వరద- భద్రాచలం, తూర్పుగోదావరి, అల్లూరు జిల్లాల్లో వరద ప్రభావం

**ప్రభాతవార్త/న్యూస్ నెట్‌వర్క్**

కృష్ణానది పరవళ్లు తొక్కుతోంది. గరిష్టస్థాయిలో నీరు ప్రవహిస్తుండటంతో అన్ని ప్రాజెక్టులలో గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు వదులుతున్నారు. దీనితో లోతట్టు గ్రామాలు జలమయం అయ్యాయి. పలు ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరికలను జారీ చేశారు. తగ్గినట్టే తగ్గిన గోదావరి ఉధృతి కూడా తిరిగి ప్రభావం చూపుతోంది. గత నెలలో వరద నీటితో కష్టాలు ఎదుర్కొని ఇప్పుడే తేరుకుంటున్న భద్రాచలం, తూర్పు, పశ్చిమగోదావరి, అల్లూరు జిల్లాల ప్రజలకు మళ్లీ కష్టాలు ప్రారంభం అయ్యాయి. ఈ ప్రాంతాల్లో వరదలు రావడం సాధారణమే అయినా ఆగస్టు నెల తరువాత ఒకసారి మాత్రమే ఇబ్బందులు ఉండేవి. అయితే అందుకు భిన్నంగా ఈసారి నెల రోజుల ముందుగానే గోదావరికి వరద రావడంతో ప్రజలు తేరుకోలేని పరిస్థితి నెలకొంది. సుమారు పక్షం రోజుల పాటు కురిసిన భారీ వర్షాలతో భద్రాచలం, ధవళేశ్వరంల వద్ద గరిష్టస్థాయిలో నీటిమట్టం నమోదు అయ్యింది. ఆ తరువాత క్రమంగా నీటి ప్రవాహం తగ్గి లంక గ్రామాల ప్రజలు తిరిగి తమ ఇళ్లకు చేరుకున్నారు. వరదల వల్ల తమకు కలిగిన నష్టాన్ని, కష్టాన్ని దిగమింగుకునే లోగా మరోసారి అటు గోదావరి, ఇటు శబరి నదులు ఒక్కసారిగా పొంగి పొర్లడంతో మళ్లీ లంక గ్రామాలు నీట మునిగాయి.



ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరవళ్లు

కృష్ణానది పరివాహక ప్రాంతంలో జూరాల వద్ద సుమారు 2 లక్షల 35 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా దిగువకు 2 లక్షల 20 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఇక్కడ 8 గేట్లు ఎత్తివేసి నీటిని కిందకు వదులుతున్నారు. తుంగభద్ర ప్రాజెక్ట్ నిల్వ నీటి సామర్థ్యం 105.86 టిఎంసిలు ఉండగా ఇప్పటికే సుమారు వందకు పైగా టిఎంసిల నిల్వ చేరింది. దీనితో సుమారు లక్షా 85 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇక శ్రీశైలం వద్ద సుమారు నాలుగు లక్షల 20 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్ట్ నీటి నిల్వ సామర్థ్యం 215.81 టిఎంసిలు కాగా ఇప్పటి వరకు సుమారు 212 టిఎంసిల నీరు చేరింది. దీనితో ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీరు సుమారు నాలుగు లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. ఇక్కడ పదిగేట్లను ఎత్తివేసి నీటిని వదులుతున్నారు. ≫2

# సముద్రతీరాన జంట మృతదేహాలు

## రుషికొండ వద్ద ఒడ్డుకు కొట్టుకొచ్చిన వైనం

**విశాఖ క్రైం ప్రభాతవార్త:** విశాఖ సాగర తీరాన జంట మృతదేహాలు కలకలం రేపుతున్నాయి. ఈ నెల 11న రుషికొండ తీరానికి ఓ యువకుడి మృతదేహం కొట్టుకువచ్చిన సంఘటన మరవకముందే శుక్రవారం తెల్లవారు జామున ఓ యువతి మృతదేహం తిమ్మాపురం తీరానికి కొట్టుకు వచ్చింది. విశాఖ సాగర తీరాన యువతి యువకుల మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకురావడం చర్చనీయాంశంగా మారింది. వేర్వేరు ప్రదేశాల్లో ఈ రెండు మృతదేహాలు లభ్యం కాగా, వీరిద్దరికి మధ్య ఉన్న సంబంధం ఏమిటి అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే నంద్యాల ప్రాంతానికి చెందిన వెంకట్ రెడ్డి అనే 30 ఏళ్ల యువకుడు చదువు నిమిత్తం 4 సం.లు క్రితం విశాఖ వచ్చాడు. అనంతర కాలంలో అతడికి వారి కుటుంబానికి ఎలాంటిసంబంధాలు లేవని తెలుస్తోంది. ఉన్నత విద్య అభ్యసించడంలో భాగంగా నగరానికి వచ్చిన అతడు శుక్రవారం ఉదయం ఋషికొండ వద్ద సముద్ర తీరాన శవమై తేలాడు. ఇతడు మృతికి గల కారణాలు ఏమిటన్న విషయమై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇదిలా ఉండగా విజయనగరం జిల్లా తెర్లాం ప్రాంతానికి చెందిన దివ్య (25) అనే యువతి రుషికొండ వద్ద గల ఓ హాస్టల్లో ఉంటూ సివిల్ సర్వీసెస్‌కి ప్రిపేర్ అవుతోంది. అయితే ఆ యువతి మృతదేహం కూడా ఒడ్డుకు కొట్టుకువచ్చిఆతర్వాత లోనికి కొట్టుకుపోయింది. ≫2

13-8Pg4:Layout 1 8/13/22 12:04 AM Page 1



వార్త

ఒప్పు చేదుగానే ఉంటుంది, కానీ దాని ఫలితం మాత్రం మధురంగా ఉంటుంది.

-రూసో

## పశుప్రవృత్తికి పగ్గాలెప్పుడు?

భారతదేశం వంటి సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. సమాజంలో పూజనీయులైన మహిళల ప్రాణ,మాన,ధన రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవమర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నారు. చట్టసభల్లో మహిళాబిల్లును ఏనాడో అటకెక్కించారు. కానీ మహిళా అభ్యున్నతి, సంక్షేమమే తమ ధ్యేయమని, మరోపక్క ఎప్పటికప్పుడు ప్రకటనలు మీద ప్రకటనలు చేస్తూనేఉంటారు. రానురాను మహిళల రక్షణ విషయంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తనపని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో అంతకు రెట్టింపు స్థాయిలో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు,సంధ్యలు పెరిగేకొద్దీ,విజ్ఞానం ఆర్జించే కొద్దీ, మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సంస్కారం, సత్ప్రవర్తన మరింత పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమనిస్తున్నారేమోననిపిస్తున్నది. మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచార సంఘటనలు ఆవేదన కాదు ఆందోళన కలిగిస్తున్నాయి.కరోనా కాలంలో ఏకంగా గృహహింసలు నాలుగింతలు పెరిగినట్టు అనేక సర్వేలు వెల్లడించాయి. ఎందరో మహిళలు బయటకు చెప్పుకోలేక అటు పోలీసుస్టేషన్ గడపఎక్కలేక, తమలో తాము కృంగిపోయి, ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు అన్నీఇన్నీకావు. కుల,మత,వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరోపక్క మూర్ఖత్వంతో మూఢనమ్మకాలు, కులవ్యవస్థలు ఉన్న భ్రమతో నేటికీ కన్నతల్లిదండ్రులే హత్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల హైదరాబాద్ శివారులో తన కుమార్తె తమను ఎదిరించి కులాంతర వివాహం చేసుకున్నందుకు ఆ తండ్రి విచక్షణ మరిచి గొంతుకోసి హత్య చేశాడు. ఏడునెలల గర్భవతి అని తెలిసినా ఇవన్నీ విస్మరించి ఆనాటి పగతో విచక్షణ మరిచి రాక్షసుడిగా మారి గొంతు తెగకోసి నేరుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. మొన్న మంగళవారం ప్రేమించలేదని అక్కసుతో నల్గొండ పట్టణ శివారులో ఒక యువతిపై ప్రేమోన్మాది దాడి చేసి విచక్షణారహితంగా కత్తితో పొడిచాడు. దాదాపు పది కత్తిపోట్లకు గురైన ఆ యువతి చావుబతుకుల మధ్య ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నది. ఇలా ఒకటి,రెండు కాదు. నిత్యం ఎక్కడో ఒక చోట ఈ హత్యలపరంపర కొనసాగుతూనే ఉంది. ఇక ప్రేమ వివాహాలు చేసుకున్నమోసాలు అన్నీఇన్నీకావు. కొన్ని సందర్భాల్లో మోసపోయిన యువతులు మోసం చేసిన వారి ఇంటి ముందు ధర్నాలు, నిరాహార దీక్షలు చేసిన సంఘటనలు కోకొల్లలు.రానురాను ఇవి మితిమీరిపోతున్నాయి.భారతదేశం మహిళలకు ప్రమాదకరమైన దేశంగా మారిందని థామ్సన్ రాయిటర్స్ ఫౌండేషన్ మూడేళ్ల క్రితం జరిపిన సర్వేలో తేల్చిచెప్పింది. పద్దెనిమిది, ఇరవై తొమ్మిదేళ్ల వయసులో ఉన్న యువతుల్లో ఒకటిన్నర శాతం లైంగిక హింసకు గురయ్యారని గత యేడాది జాతీయకుటుంబ ఆరోగ్య సర్వే వెల్లడించింది. వివాహిత మహిళల్లో దాదాపు ఇరవైతొమ్మిది శాతం భర్తల చేతిలో శారీరక, మానసిక హింస వివిధరూపాల్లో ఎదుర్కొన్నట్లు కూడా సర్వేలో వెల్లడయింది.యాభైనుంచి డెబ్బై శాతం భారతీయ మహిళలు జీవితకాలంలో కనీసం ఒకసారి అయిన గృహహింసకు గురైనవారేనని ఈ సర్వేలు వెల్లడిస్తున్నాయి. మహిళలపై కొనసాగుతున్న హింసపట్ల కొందరు రాజకీయ నాయకులు ఉదాసీన వైఖరి కనబరుస్తుండడం అధికార వర్గాల్లో కూడా అంతగా పట్టించుకోకపోవడం వల్ల మహిళలపై హింస ఆందోళనకరస్థాయిలో పెరిగిపోతున్న వాదనను తోసిపుచ్చలేం. ఒక్క దేశరాజధాని ఢిల్లీనగరంలోనే మానభంగం కేసులు నలభైనాలుగు శాతానికి పెరిగినట్లు పోలీసు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. లైంగిక వేధింపులు ఏడువందల నుంచి వెయ్యికిపైగా పెరిగాయి. దేశవ్యాప్తంగా 2020లో రోజుకు ఎనభైఏడు మానభంగాల కేసులు నమోదయ్యాయని జాతీయ నేరరికార్డులబ్యూరో 2020-21 నివేదిక వెల్లడిస్తున్నది. ఏ యువతి తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదు చేయడానికి సాహసించడం లేదు. పోలీసులు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబుచెప్పడం సాక్ష్యాలతో రుజువు చేయడం అందరికి సాధ్యమయ్యే పనికాదు. ఒకవేళ అన్నీ సమకూర్చినా వారు తీసుకునే చర్యలతో వేధింపులు ఆగిపోతాయని ఏ యువతి నమ్మే పరిస్థితిలో లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఏదిఏమైనా మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, బలాత్కారాలు, వెంటపడి వేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు. అత్యాచార అభియోగంపై జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చి మళ్లీ అత్యాచారానికి పాల్పడుతున్నారంటే చట్టాలంటే ఎంతటి భయభక్తులున్నాయో చెప్పనక్కర్లేదు. దేశంలో అత్యాచారాల పరిస్థితి నేరస్థులను కట్టడిచేయలేని నిస్సహాయ స్థితిని చూస్తే ఎప్పటికీ ఈ నేరాలు కట్టడి చేయలేమోననిపిస్తున్నది. అలాని పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారులను నియమిస్తున్నారు. కానీ ఆశించిన ఫలితాలు రావడంలేదు. చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా నేరాలు మరింతగా పెరుగుతున్నాయి. కేంద్ర,రాష్ట్ర పాలకులు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. అప్పుడే ఈ పశుప్రవృత్తికి కొంతవరకైనా పగ్గాలు వేయగలుగుతాం. లేకపోతే భారతావనిలో మహిళల భద్రత ప్రశ్నార్థకం అవుతుంది. ఇది దేశానికి ఏమాత్రం క్షేమం కాదు.

ప్రజల్ని ప్రేమించలేనివాడు ఎన్నటికీ దేశభక్తుడు కాలేడు.



ప్రకాశం పంతులు

జయం అంతిమమైనది కానట్టే, ఓటమి అన్నది ప్రమాదకరమైనది కాదు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు

### విఫలమవుతున్న లక్ష్యాలు

ప్రజాస్వామ్యంలో అధికారం ఒకేచోట వ్యవస్థీకృతం కాకుండా, ఒక వ్యవస్థ చేసే తప్పుల్ని మరోచోట సరిచేసుకునే ఏర్పాటును మన రాజ్యాంగం రాజ్యసభ ద్వారా చేసింది. భారత సమాఖ్య వ్యవస్థకు పెద్దల సభఆత్మవంటిది. అయితే ప్రజల ఆకాంక్షలకు తగినట్లుగా ప్రస్తుత రాజ్యసభ పనితీరు లేదనేది సుస్పష్టం. రాజ్యసభ ఏర్పాటులో ఎంత ఉదాత్తమైన లక్ష్యాలు ఉన్నా అమలులోకి వచ్చేసరికి అవి విఫలమవుతున్నాయి. మేధావులు, నిపుణులు,ఆలోచనాపరులతో ఉండాల్సిన రాజ్యసభకు రాజకీయ పార్టీలు కులం, డబ్బు ప్రాతిపదికన అన్ని పార్టీలు తమ సొంత ఎజెండాతో ప్రజాస్వామిక విలువలను, ప్రజల ఆకాంక్షలను తుంగలోకి తొక్కి సభ్యులను పంపిస్తున్నాయి. అనేక ఆరోపణలు ఉన్నవారికి చట్టసభలు అడ్డాగా మారుతున్నాయి. పారిశ్రామికవేత్తలు, కోటీశ్వరులు కోట్లు సీట్లను కొనుక్కొని ప్రవేశిస్తే ఇక సామాన్యులకు అవకాశం ఎలా లభిస్తుంది?

-సి.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

### జల సంక్షోభం

జలమే జీవనాధారం, జీవాధారం అన్నది నానుడి. కానీ మన దేశంలోమంచినీటి సంక్షోభంరోజురోజుకూ తీవ్రతరం అవడం, రానున్న కాలంలో తాగడానికి గుక్కెడు నీళ్లు దొరుకుతాయా అన్న ప్రశ్నకు కాదు అనే సమాధానం వస్తుంది. 2040వ సంవత్సరానికి తాగునీటికి తీవ్ర కరవు ఏర్పడుతుందని ఎన్నో అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వాలు కొన్ని కోట్ల మంది ఆవాసముంటున్న మనదేశంలో తాగునీరందించడానికి పెనుభారాన్ని మోయలేకమోస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు వెలువరించిన నివేదికలో ప్రపంచ జనాభాలో 18 శాతం కలిగివున్న భారత్ జల వనరులలో నాలుగుశాతం మాత్రమే ఉందని 133కోట్లమంది భారతీయులలో 78 శాతం మందికి భారత ప్రభుత్వం సరైన తాగునీరు అందించేకపోతుందనే చేదు నిజాలు వెల్లడించింది.

-విజయదుర్గ, విజయ్‌నగర్‌కాలనీ, హైదరాబాద్

### వేతనాలు సకాలంలో అందించాలి

ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖుజీతాలు అందక విలవిల్లాడుతున్నారు. నేటి వరకు జీతాలు వేయలేని పరిస్థితి. ఆర్థికశాఖ విడతలవారీగా జీతాలను సర్దుబాటు చేస్తుంది. ఇలాగే కొనసాగితే ప్రభుత్వ ఉద్యోగులకు కష్టాలు తప్పవు. మొదటి తారీఖునే గృహ సంబంధిత రుణాలు కట్టలేక అపరాధ రుసుము భరిస్తున్నారు. ఇకనైనా ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తే సంతోషం.

-వై.చంద్రకాంత్‌గౌడ్, సిద్దిపేట

### చెట్లను నరికితే శిక్షించాలి

రోడ్లపై మధ్య ఉండేచెట్లను, రోడ్డుకు ఇరువైపులా ఉండే చెట్లను ఇష్టారాజ్యాంగా ముఖ్యంగా కేబుల్‌లైన్ వేసేవాళ్లు, ఫ్లెక్సు పెట్టే వారుఅడ్డమొచ్చిన కొమ్మలంటూ నరికిపారేస్తున్నారు. పెద్ద పెద్ద కొమ్మలు నరికిమోడులు మిగులుస్తున్నారు.జిహెచ్‌ఎంసి వారు చెట్లు నాటుటకు,వాటిని పెంచి పెద్ద చేయడానికి ఎంతో ఖర్చు, శ్రమపెడుతున్నారు.వీరి ఆగడాలకు అడ్డుకట్ట లేవా? పర్యావరణ శాఖ దీనిని గమనించి జాగ్రత్తలు తీసుకుని ఇలాంటి కార్యకలాపాలు చేసే వారిని కఠినంగా శిక్షించాలి. ముఖ్యంగా వేసవికాలంలో ఉండవలసిన చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేసి చెట్ల విలువలను తెలియని మూర్ఖులను కఠినంగా శిక్షించే ఆదేశాలు అధికారులకు ఇవ్వాలి.రాజకీయ,ప్రాంతీయ ఒత్తిడులు లేకుండా ఈపై పనులు చేసే వారిని కఠినంగా శిక్షించాలి. అప్పుడే వారిలో భయం వస్తుంది. ఎవరికైనా కావలసింది నీడే కదా. ఆ నీడనే సర్వనాశనం చేయడం దేనికి.

-జి సీతారామయ్య, హైదరాబాద్

### దేశసేవపై అవగాహన పెంచాలి

దేశంలో పౌరులకు లింగబేధం, కుల,మత, విచక్షణ లేకుండా ప్రభుత్వాలు ప్రజలందరికీ ఇంటి వసతి, పౌష్టిక ఆహారం, ఉచితవిద్య,ఆరోగ్యం ప్రజలకు అందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు వారధిగా ఉండాలి. మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రజల ప్రాథమిక హక్కులు పరిరక్షించబడతాయి. నేటి విద్యార్థి, యువత ప్రభుత్వరంగంలో చేరి దేశ సేవ చేయాలనే ఆలోచనలకు స్వస్తి పలికి విదేశీ విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగంతోపాటు ఎక్కువ జీతాలు ఇస్తారని ఆశతో దేశసేవకు ఉపయోగపడుట లేదు. కావున పౌరసేవలు పౌర హక్కుల గురించి గ్రామస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించి దేశ భక్తులుగా తీర్చిదిద్దాలి.

-ఎ. వేణుమాధవ్,హైదరాబాద్

### అన్నదాత గుండెల్లో గుబులు

రాబోవుఆరునెలల్లో అన్నివ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను రోజుకు 9 గంటల పాటు అందచేస్తున్నారు. ఇక నుంచి విద్యుత్ వినియోగాన్ని లెక్కించి అందుకు అయ్యే ఖర్చును నగదు బదిలీ కింద ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసి నేరుగా డిస్కమ్‌కు బదిలీ చేయనుంది. దశలవారీగా రాయితీని తీసివేసేందుకే మీటర్లు బిగిస్తున్నారని రైతులు సందేహిస్తున్నారు.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గాంధీయిజమా? బ్రాందీయిజమా?

ఆదాయం కోసమే ప్రభుత్వాలే దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి, ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండి అంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్నోసార్లు సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రకటించారు. 2004 ఎన్నికల్లో దశలవారీగా రాష్ట్రంలో మద్యనిషేధాన్ని అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ అధి కారంలోకి వచ్చిన తర్వాత యేడాదికియేడాదికి ఆదాయం పెంచుకుంటున్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు పూర్తిచేసుకొని వజ్రోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించుకొంటున్నా గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుండి బయటపడలేని పల్లెలు కోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామం దుర్భిణి పెట్టివెతికినా కన్పించక పోవచ్చు.

దామెర్ల సాయిబాబా

'కరమ్‌చంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండేనా' అనిఎంతో ఆవేదనతో అన్నాడు ఒక కవి. నిజానికి మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం.స్వతంత్ర భారతావని వజ్రోత్సవాలు జరుపుకుంటున్నవేళ మహాత్ముడిని పదేపదే గుర్తు చేసుకుంటున్నాం. ఆయన ఇచ్చిన సందేశాలను వల్లెవేసుకుంటున్నాం.ఆయన చూపిన మార్గంలో నడవాలని మన నేతలు పదేపదే ఉద్బోధిస్తూనేవుంటారు. కానీ ఆయన అందించిన ఈ మద్యపాన నిషేధం పిలుపును మాత్రం పక్కన బెట్టడం దురదృష్టకరం. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి మద్య పానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేది సిద్ధాంతం, నినాదం. అఖిలభారత కాంగ్రెస్ సమావేశాల్లో ఎన్నోసార్లు తీర్మానాలు చేశారు.ఆ మాటకొస్తే దాదాపు అన్ని పార్టీలు మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనే విషయంలో ఏకీభవించారనే చెప్పొచ్చు. అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధాన్ని దేశంలోని మొట్టమొదటిసారిగా అమలు చేసింది అప్పటి ఉమ్మడి మద్రాసురాష్ట్రం. ఆనాడు తాగుబోతులంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండేవికావు. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరించినట్లుగా వ్యవహరించేది. ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. పూర్తి మైకంలో పదిమందిలోకి రావడానికి ఏమనుకుంటారోనని సిగ్గు,బిడియం ఉండేది. తాగుబోతుల విషయంలో అప్పటి ప్రభుత్వాలు కూడా ఎంతో కఠినంగా వ్యవహరించేవి. దొంగసారా, మద్యంఅమ్మకం దారులపై ప్రభుత్వం ఎంతో దృఢవైఖరి అవలంబించేది. రానురాను పరిస్థితులు మారిపోయాయి. ఆదాయం కోసమే ప్రభుత్వాలే దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి, ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండి అంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్నోసార్లు సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రకటించారు. 2004 ఎన్నికల్లో దశలవారీగా రాష్ట్రంలో మద్యనిషేధాన్ని అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ అధి కారంలోకి వచ్చిన తర్వాత యేడాదికియేడాదికి ఆదాయం పెంచుకుంటున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తి చేసుకొని వజ్రోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించుకొంటున్నా గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుండి బయటపడలేని పల్లెలు కోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామం దుర్భిణి పెట్టివెతికినా కన్పించక పోవచ్చు.బెల్టుషాపు విధానాన్ని ప్రవేశపెట్టి ఆనాడు తెలుగుదేశం నేతలు పుణ్యంకట్టుకున్నారు. ఇప్పుడు తగ్గించినా, పూర్తిగా కను మరుగు చేస్తున్నామని చెప్పినా ఏదోరకంగా ఆవ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. ఇక రికార్డుపరంగా సారాను నిషేధించారు కానీ, అమలుచేసే త్రికరణశుద్ధి పాలకులకు లేకపోవడం, దీనికితోడు సిబ్బంది కొరతకూడా నీరుగారుస్తున్నది. కారుచౌకగా లభించే గుడంబా, నాటుసారా వ్యాపారం తెలుగు రాష్ట్రాల్లో మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నది. ఈ నాటుసారా, గుడంబా తయారీ ఒక కుటీర పరిశ్రమగా తయారై పోయింది. అప్పుడప్పుడు రికార్డులకోసం నాటుసారా బట్టీలను పగలకొట్టి కేసులు పెడుతున్నారు. కానీ కేసులన్నా, దాడులన్నా, ఎక్సైజ్ అధికారులన్నా, పోలీసులన్నా ఏమాత్రం భయభక్తులు లేకుండా పోయాయి. అందుకే వారు పది బట్టీలు పగులకొడితే ఇరవై పుట్టుకొస్తున్నాయి. ఈ అక్రమసారా వ్యాపారాన్ని ఎలాగూ ఆపలేమని కొందరు మద్యం వ్యాపారులు మద్యం పేరుతో చీప్‌లిక్కర్ తయారుచేసి నాటుసారా తాగేవారిని తమవైపు తిప్పుకుంటున్నారు. ఒకరకంగా చెప్పాలంటే చీప్‌లిక్కర్ అంటే రంగుకలిపిన నాటుసారా. రెక్టిఫైడ్ స్పిరిట్‌లో నీళ్లుకలిపి రంగు పొడి చల్లిసీసాల్లో నింపితే చీప్‌లిక్కర్ అవుతుంది. తగిన పరిణామంలో నీరు కలవకపోయినా, వాడే రంగులు కాలం చెల్లిపోయినా, ఖాళీ సీసాలు సరిగ్గాశుభ్రం చేయకపోయినా, కలుషిత నీరు కలిపినా చీప్ లిక్కర్ కాస్తా విషతుల్యంగా మారుతుంది. దీనికి తోడు కొందరు వ్యాపారులు త్వరగా కిక్ బాగా ఎక్కించాలని రసాయనికాలు, చివరకు పెస్టిసైడ్స్ కూడా కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ చీప్ లిక్కరే అత్యధికశాతం అమ్ముడుపోతున్నది. ఈచీప్ లిక్కర్ తాగి దేశవ్యాప్తంగా లక్షలాదిమంది నిరుపేదలు ఆస్పత్రులపాలవుతు న్నారు. మరికొందరు ప్రాణాలు

**ఒక్క మాట**

పోగొట్టుకుంటున్నారు. తరచుగా ఈ సంఘటనలు జరుగుతున్నాయి. ఇంకొందరు ఈ చీప్‌లిక్కర్ తాగి కృంగికృశించి మంచానికి పరిమితమై లేవలేని స్థితిలో ప్రాణాంతక వ్యాధుల పాలవుతున్నారు. ఇదంతా ఎక్సైజ్ అధికారులకు, పాలకులకు తెలియందికాదు. ఒకప్పుడు ఎక్సైజ్ అధికారులన్నా, పోలీసులన్నా గడగడలాడే ఈ వ్యాపారులు ఇప్పుడు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఆనాడు తాచుపాముల్లాగా బుస కొట్టిన ఎక్సైజ్ అధికారులు నేడు ఒకపక్క లంచాలు, మరొకపక్క రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గి వానపాముల్లాగా మారి కాలం గడుపుతున్నారు. అందుకు వీరిని నిందించే కంటే ఈ పాపానికి పాలకులనే బాధ్యులను చేయాలి. మద్యం మత్తులో జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. మహిళలపై అత్యాచారాలు,హత్యలు తదితర నేరాలకు అంతేలేకుండాపోతున్నది. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన నిర్భయ కేసులో కానీ, హైదరాబాద్ శివారులో జరిగిన దిశ కేసులో కానీ దాదాపు అన్ని కేసుల్లోనూ నిందితులు మద్యంమత్తులో ఉన్నవారే. ఇక ప్రమాదాల గూర్చి చెప్పక్కర్లేదు. ఎనభైశాతానికిపైగా ప్రమాదాలు మద్యంమత్తులో వాహనచోదకులు ఉండడం వల్లనే జరిగినవేనని అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక్కడ ఒక సంఘటన గుర్తుకువస్తున్నది. తెలుగుదేశం ప్రభుత్వకాలంలో 'వారుణవాహిని' పేరుతో గ్రామాలకు గ్రామాలనే మత్తులో ముంచుతున్న రోజులవి. కరీంనగర్ కలెక్టర్, జిల్లాపరిషత్ ఛైర్మన్,అప్పటి పార్లమెంటు సభ్యుడు జువ్వాడి చొక్కారావుతోపాటు జిల్లా అధికారులు మల్యాల సమీపంలో ఒక అధికారిక కార్యక్రమంలో పాల్గొని తిరిగివస్తూ వరికోతలు ముగించుకొని ఇంటికి వెళ్తున్న మహిళలతో ముచ్చటించారు. మద్యం,వారుణవాహిని ద్వారా సారా అమ్మకాన్ని చొక్కారావు ఆ మహిళలను ప్రశ్నించారు. మద్యం, సారాఅమ్మకాల వల్ల కుటుంబాలు, కుటుంబాలే కూలిపోతున్నాయని, తాగుబోతుల సంఖ్య పెరిగిపోతున్నదని, చీకటిపడితే బయటకురాలేని పరిస్థితులు నెలకొంటున్నాయని ఆ మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. అందుకు చొక్కారావు స్పందిస్తూ రెండురూపాయలకు కిలోబియ్యం కావాలి, రోడ్లు కావాలి, కరెంట్ సబ్సిడీలు కావాలి, జనతాచీరలు కావాలి, వీటన్నింటికి డబ్బులు ఎక్కడి నుండి వస్తాయి? ఎలా చేస్తామని ప్రశ్నించారు. అలావస్తున్న ఆదాయం కూడా కార్యక్రమాలు చేయడానికి దోహదపడుతున్నాయని ఉన్నతాధి ఒకరు వివరించారు. దీంతో అప్పటివరకు వెనుకనుండి సంభాషణ అంతా ఓపికగా వింటున్న ఒకయువతి ముందుకువచ్చి ఊరికొక వ్యభిచార గృహానికి లైసెన్సు ఇవ్వండి, లైసెన్సుకు ఫీజు పెట్టండి, అప్పుడు ఇంకా చాలాడబ్బు వస్తుంది. సంక్షేమ కార్యక్రమాలు ఇంకా పెద్ద ఎత్తున చేయొచ్చని అక్కడఉన్న పెద్దలను ఉద్దేశించి ఆవేశపూరితంగా అనడంతో ఒక్కసారిగా అందరూనివ్వెరపోయారు. మద్యపానం పట్ల మహిళలు ఎంతటి మానసిక వేదన చెందుతున్నారో ఆసంఘటన అద్దంపడుతున్నది.అప్పటికీ,ఇప్పటికీ పరిస్థితి మరింత దిగజారింది. తెలంగాణలో గతయేడాది సగటున రోజుకు ఎనభై రెండుకోట్ల రూపాయల మద్యం సేవించారని అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. మొన్న డిసెంబరు 31, జనవరి 1వ తేదీల్లో ఏకంగా రెండువందల నలభైఎనిమిది కోట్ల రూపాయల మద్యం విక్రయాలు జరిగాయి. గతఏడాది చివరి ఐదురోజుల్లో దాదాపు తొమ్మిది వందల కోట్ల రూపాయల మద్యాన్ని తాగారు. గత యేడాది మొత్తం ఒక్క తెలంగాణాలోనే ముప్ఫైవేల కోట్లరూపాయలకుపైగా మద్యాన్ని సేవించినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. పొరు గునున్న ఆంధ్రప్రదేశ్‌లో మరింతదారుణంగా ఉంది. మద్యం ద్వారా ఆదాయాన్ని ఎలా పెంచుకోవాలనేది నిత్యం అన్వేషణగా మారిపోయింది. రెండు దశాబ్దాల కాలంలో భారత్‌లో మత్తుపానీయాల వాడకం దాదాపు యాభైఐదు శాతం పెరిగిందని ఆర్థికసహకార అభివృద్ధి సంస్థ ఐదేళ్ల క్రితమే వెల్లడించింది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు ఈ విషయంలో మనసుపెట్టి ఆలోచించాలి. ఆదాయం కోసం ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టడం ఏమాత్రం సమంజసం కాదు. దశలవారీగానైనా మద్యనిషేధం అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అప్పుడే మహాత్ముడిని మరిచిపో లేదంటూ యేటా ఘనంగా నిర్వహిస్తున్న గాంధీ జయంతులకు, వర్ధంతులకు ఇప్పుడు అత్యంత వైభవంగా నిర్వహించుకుంటున్న వజ్రోత్సవాలకు అర్థంపర్థం ఉంటుంది. ●

# సామాన్యులకు సత్వర న్యాయం లభించేనా?

రావుశ్రీ

దేశం అంతా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఈజ్ ఆఫ్ లివింగ్ వలే భారతీయులు అందరికీ అనగా 'అండర్ ట్రయల్స్' అందరికీ త్వరితగతిన న్యాయం 'ఈజ్ ఆఫ్ జస్టిస్' ఈ 75 సంవత్సరాల స్వాతంత్ర్యసంబరాలు ఆజాద్ కా అమృతోత్సవం వేళ అందాలని కోరుకుందాం. కారణం దేశవ్యాప్తంగా సుమారు ఐదుకోట్ల కేసులు వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. 2009 లా కమిషన్ నివేదిక ప్రకారం ప్రస్తుతం ఉన్న న్యాయమూర్తులు ఆధారంగా ప్రస్తుతం ఉన్న కేసులను పరిష్కరించడానికి సుమారు 464 సంవత్సరాలు పడుతుంది అని తెలిపారు. ఇటువంటి పరిస్థితులకు 46శాతం కారణాలు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు అని కూడా తెలిపింది.అందుకే 1924లో ఇంగ్లాండ్ చీఫ్ జస్టిస్ లార్డ్ హేవర్డ్ తరచూ మాట్లాడుతూ న్యాయంచేయడం మనవిధి.కానీ ఆ న్యాయం వేగంగా అందివ్వాలి అనే విషయంపై దృష్టికేంద్రీకరించాలి అని తెలిపారు.వాస్తవమే కదా.లేకపోతే రకరకాల కారణాలు వలన నేరం మోపబడిన వారు వాస్తవంగా నేరంలో భాగస్వామ్యం కాకపోతే, ఆ కుటుంబ సభ్యులుపడే ఆర్థిక, సామాజిక క్షోభ వర్ణనాతీతం. ఇటువంటి విషయాలు దృష్టిలో ఉంచుకుని శీఘ్రంగా న్యాయం అందించుటకు న్యాయస్థానాల సంఖ్య,న్యాయమూర్తుల సంఖ్య,మౌలిక సదుపాయాలు, రకరకాల యంత్రాంగం సమకూర్చుకుని కేసులను సత్వరమే పరిష్కరించాలి. అందులో భాగంగానే ఇటీవల న్యాయమూర్తుల నియామకాలు వేగవంతంచేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ కారాగారాల్లో 3.5 లక్షల మంది అండర్ ట్రయల్స్‌గా ఉన్నారు. ఇక చాలా మంది లాయర్లు తమ ఫీజులు నగదు రూపంలో తీసుకుంటున్నారు. ఇక దేశ సర్వోన్నత న్యాయస్థానంలో ఒకసారి వాదన వినిపించడానికి పేరుపొందిన లాయర్లు లక్షల రూపాయలు ఫీజులు తీసుకుంటున్నారు అని తెలియవచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో సామాన్యులకు న్యాయం దక్కేనా? భారత రాజ్యాంగం ఆశించిన సమాన న్యాయం దేశ ప్రజలకు అందరికీ ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి ఎండమావి వలే ఉంటుంది అని అనుటలో సందేహంలేదు. కావున లాయర్లు తీసుకునే ఫీజులు కూడా డిజిటల్ రూపంలో ఉండాలనే డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యన్.వి.రమణ, ప్రధాని నరేంద్రమోడీ, న్యాయవ్యవస్థ ముఖ్యంగా న్యాయమూర్తులు నియామకంలో వేగంగా అడుగులు వేయుట అభినందనీయం.కొందరు వ్యక్తులు ఇటీవల న్యాయమూర్తుల విషయంలో రకరకాలుగా తక్కువగా కామెంట్స్ చేయడం జరుగుతుంది.బెదిరించడం, మరికొందరిని హత్యచేయడంజరుగుతుంది. ఇది క్షమించరానినేరంగా ప్రభుత్వాలు,ప్రజలుచూడాలి. దేశం అన్నిరంగాల్లో అభివృద్ధిసాధించాలంటే, ప్రజలకు సత్వర న్యాయం జరగాలన్నా,శాంతి సౌభాగ్యాలతో జీవితాలు సాగాలన్నా న్యాయవ్యవస్థ మూలస్తంభం అనిగ్రహించాలి. ప్రభుత్వాలు పారదర్శకంగా పాలన అందించడానికి, రాజ్యాంగ స్ఫూర్తితో అందరూ పనిచేయడానికి న్యాయవ్యవస్థ మూలస్తంభం అనిగ్రహించాలి. దేశం అన్నివిధాలుగా అభివృద్ధి సాధించాలంటే శాసన,కార్యనిర్వహణ, న్యాయవ్యవస్థలతో పాటు మీడియా కూడా తమ పాత్రలు పారదర్శకంగా పాటించాలి. ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్య స్ఫూర్తికి ప్రతిరూపంగా ఈ వ్యవస్థలన్నీ పనిచేయాలి. ●

# వ్యక్తిగత సమాచార గోప్యతా బిల్లుకు మంగళం!

డాక్టర్ ఎం. సురేష్ బాబు

దేశంలోని పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నుంచి పరిరక్షించడమే లక్ష్యంగా వ్యక్తిగత సమాచార పరిరక్షణ బిల్లును కేంద్రం 2018లో తెరపైకి తెచ్చింది. నాలుగేళ్ల సుదీర్ఘ కాలం తరువాత వ్యక్తిగత డేటా రక్షణ బిల్లును కేంద్రం ఉపసంహరించుకుంది. సవరణలతో మళ్లీ ప్రవేశపెట్టాలని నిర్ణయించుకుంది. సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఈ బిల్లుకు 81 వసరణలు ప్రతిపాదించడంతో కేంద్ర సమాచార, సాంకేతిక మంత్రిత్వశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. 2019 డిసెంబరు 11న ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. గోపత్యా హక్కు ప్రాథమిక హక్కు అని 2017 ఆగస్టులో సుప్రీంకోర్టు తేల్చిచెప్పిన అనంతరం 2019డిసెంబర్‌లో ఈ బిల్లుకు కేంద్రం రూపకల్పన చేసింది. ప్రజల సమాచార గోప్యతా చట్టానికి సంబంధించిన ఈ బిల్లు పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని విపక్షాలు ఆరోపించాయి. వ్యక్తిగత డేటాను యాక్సెస్ చేసేందుకు ప్రభుత్వానికి అవకాశం కల్పించేలా గతంలో చట్టం జాతీయ భద్రత, ఇతర కారణాల పేరుతో వ్యక్తుల వ్యక్తిగత డేటాను యాక్సెస్ చేయడానికి ఈ చట్టం ప్రభుత్వానికి విస్తృత అధికారాలు కల్పిస్తున్నదని విమర్శించాయి. కేంద్ర దర్యాప్తు సంస్థలు, నిఘా ఏజెన్సీలకు ఈ చట్టం నుంచి పలు మినహాయింపులు ఇచ్చింది. ప్రజల వ్యక్తిగత సమాచారానికి గోప్యత కల్పించడం, ఓ ప్రాధికార సంస్థ ద్వారా రక్షణ కల్పించడం ఈ బిల్లు ఉద్దేశం. జాతీయ ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలు, జాతీయ భద్రత, శాంతిభద్రతలు, దేశ సార్వభౌమత్వం, సమగ్రతకు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం తమ దర్యాప్తు సంస్థలకు ఈ చట్టం పరిధి నుంచి మినహాయింపు ఇవ్వొచ్చు. 2019 డిసెంబరులో ఇది సంయుక్త పార్లమెంటరీ కమిటీ ముందుకు వెళ్లింది. ఆ కమిటీ వివిధ రంగాల నిపుణులు, భాగస్వామ్య సంస్థలతో చర్చించి బిల్లులో అనేక మార్పుచేర్పులు చేసింది.వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనైనా బిల్లు చట్టరూపం దాలుస్తుందా? అనేది అనుమానమే! గత ఐదు సంవత్సరాలుగా వ్యక్తిగత సమాచార గోప్యతకు సంబంధించి దేశంలో చర్చోపచర్చలు జరుగుతూనే ఉన్నాయి. జస్టిస్ బి.ఎన్‌శ్రీకృష్ణ నేతృత్వంలో రూపొందించిన డేటా ప్రొటెక్షన్ బిల్లుని 2019లో పార్లమెంటులో ప్రవేశపెట్టి దీనికి సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేశారు. దాదాపు రెండు సంవత్సరాల తరువాత కమిటీ తుదినివేదిక ఇవ్వడం జరిగింది. పౌరుల వ్యక్తిగత గోప్యతకు రక్షణ కల్పించడానికి ఉద్దేశించిన పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2019 (పీడీపీ) ముసాయిదాకు పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఆమోదం తెలిపింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈబిల్లు ఉభయసభల ముందుకురానుంది. గోప్యత హక్కు, ప్రాథమిక హక్కు అని 2017 ఆగస్టులో సుప్రీం కోర్టు తేల్చిచెప్పిన అనంతరం 2019 డిసెంబర్‌లో ఈ బిల్లుకు కేంద్రం రూపకల్పన చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థలు, నిఘా ఏజెన్సీలకు ఈ చట్టం నుంచి పలు మినహాయింపులు ఇచ్చింది. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని గోప్యత కల్పించడం, ఓ ప్రాధికార సంస్థ ద్వారా రక్షణ కల్పించడం ఈ బిల్లు ఉద్దేశం. జాతీయ ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలు, జాతీయ భద్రత, శాంతిభద్రతలు, దేశ సార్వభౌమత్వం, సమగ్రతకు సంబంధించిన




అంశాల్లో కేంద్రప్రభుత్వం తమ దర్యాప్తు సంస్థలకు ఈ చట్టం పరిధినుంచి మినహాయింపు ఇవ్వొచ్చు. దీనిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ఆనాడు ఈ బిల్లును జెపిసి పరిశీలనకు నివేదించారు. కేంద్రప్రభుత్వం రాబోవు పార్లమెంటు సెషన్లో ప్రవేశపెట్టనున్న వ్యక్తిగత సమాచార రక్షణ బిల్లు తీవ్రమైన ప్రతిఘటనకు దారితీస్తున్నది. ఇందులో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థ సమాచార గోప్యత విషయంలో కేంద్రం చూపుతున్న వివక్షే కారణం. ఈ బిల్లు చట్టంగా మారితే కేంద్ర ప్రభుత్వానికి వ్యక్తిగత సమాచార రక్షణ విషయంలో విశేషాధికారులు దఖలు పడనున్నాయి. ఇది అంతిమంగా నియంతృత్వానికి దారితీసే ప్రమాదముందని ఆందోళనవ్యక్తం చేస్తున్న విపక్షాలు కేంద్రానికి అసమ్మతి నోట్‌పంపాయి. దేశంలో పౌరులు, వ్యక్తులు, సంస్థలకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని రక్షించే విషయంలో ఆందోళనలు అంతకంతకూ పెరుగుతున్నాయి.ముఖ్యంగా పెగాసెస్ వంటి స్పైవేర్‌లను వాడటంద్వారా కేంద్రం ఇలాంటి వ్యక్తిగత సమాచారాన్ని తీసుకుంటోందని ఆరోపణలు వెల్లువెత్తుతుండడం, దీనిపై సుప్రీం కోర్టు సైతం నిపుణులకమిటీతో విచారణచేయిస్తున్న తరుణంలో పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని రక్షించడం కేంద్రానికి సవాళ్లు విసురుతోంది. దీంతో కేంద్రంవ్యక్తిగత సమాచార రక్షణ బిల్లును తెచ్చేందుకు సిద్ధమవుతోంది. ప్రజల వ్యక్తిగత సమాచారంపై ప్రభుత్వానికి గుత్తాధిపత్యం ఉండేట్లు బిల్లు ఉందని విపక్షాల వాదన. కేంద్ర ప్రభుత్వం పౌరుల, సంస్థల వ్యక్తిగత సమాచారాన్ని రక్షించే పేరుతో తీసుకొస్తున్న బిల్లులో అంశాలపైవిపక్షాలు ముందే పెదవి విరుస్తున్నాయి.ఈ బిల్లువల్ల పౌరుల,సంస్థల వ్యక్తిగతసమాచారం, రక్షణ సంగతేమోకానీ కేంద్రానికి మాత్రం వారిపై పెత్తనం చెలాయించే విశేషాధికారాలు దఖలు పడటం ఖాయమంటున్నారు. ఈ బిల్లులో పొందుపరిచిన పలుఅంశాలపై విపక్ష ఎంపిలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లు యధాతథంగా పార్లమెంటులో ఆమోదంపొందితే కేంద్రం తమకు కావాల్సిన వారి డేటాను మాత్రమే రక్షించే వీలుంటుందని, మిగతా డేటా కేంద్రం చేతుల్లోకి వస్తుంది అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఏ ఎజెన్సీనిఅయినా మొత్తంచట్టం నుంచి మినహాయించేలా కేంద్రప్రభుత్వానికి అపరిమితమైన అధికారాలను ఇది ఇవ్వ డానికి అలాగే సెక్షన్35పై అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. వ్యక్తి గత సమాచారం ఇచ్చేందుకు సమ్మతించే నిబంధనల నుంచి ప్రభుత్వం,ప్రభుత్వసంస్థలు కొన్ని మినహాయింపులు ఇవ్వడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. ఈ బిల్లును ప్రస్తుత రూపంలో పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు బిల్లులోని సెక్షన్12,35 ప్రకారం ప్రభుత్వానికి, దాని సంస్థలకు అందించే విస్తృత మినహాయింపులపై జెపిసి కమిటీ అభ్యంతరం వ్యక్తంచేసింది.ఆధునిక నిఘా నెట్‌వర్క్‌ను ఏర్పాటు,ఇలా పెట్టే నిఘాతో ఉత్పన్నమయ్యే హానిపై కేంద్రం దృష్టిసారించకపోవడం,ఈ బిల్లులో అంశాలపై పార్లమెంటరీ పర్యవేక్షణలేకపోవడం,ఫ్రేమ్‌వర్క్ కింద వ్యక్తిగతేతర డేటా నియంత్రణ, జరిమానాల లెక్కింపులో వైఫల్యంపై ఎక్కడ ప్రస్తావించలేదని జెపిసితెలిపింది. ఈ బిల్లులో లోపాలున్నాయి. పార్లమెంటులో చర్చకుపెట్టాలని పార్లమెంటరీ కమిటీ తీర్మానించింది. ఇప్పటికే వాట్సాప్,ఫేస్‌బుక్‌తో యూజర్ల డేటాను షేరింగ్ చేయడం భారత రాజ్యాంగం ప్రకారం ప్రైవసీఉల్లంఘన అవుతుందనే ఆందోళనల నేపథ్యంలో తాత్కాలికంగా ఈప్రైవసీ పాలసీ నిలిపివేస్తున్నట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. వ్యక్తిగత డేటా రక్షణ బిల్లును కేంద్రం తాత్కాలికంగా ఉపసంహరించుకుంది. సవరణతో మళ్లీ ప్రవేశపెట్టాలని నిర్ణయించుకుంది. ●

# ఒక్కరోజులో 4.85 లక్షల మందికి కరోనా

## ప్రతి పదిలక్షల జనాభాలో 76వేల మందికి వైరస్ - ప్రపంచంలో 59.35 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు - 64.49 లక్షలకు చేరుకున్న మృతులు

**జనీవా, ఆగస్టు 12:** ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. కొత్తగా గడచిన 24 గంటల్లో 4.85 లక్షలమందికి కరోనాసోకినట్లు తేలింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76,139 మందికి వైరస్ సోకుతుంటే వారిలో 827 మంది చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 59.35 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.49 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 56.55 కోట్లకు పైబడ్డాయి. మరో 2.15 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.83 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 18.88 లక్షలమంది చనిపోయారు. మరో 9491 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.02 కోట్లకుపైగా ఉంటే మరో 62.10 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.22 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.12 లక్షలమంది చనిపోయారు. మరో 9949 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.52 కోట్లకుపైగా ఉంటే మరో 54.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.58 కోట్లకుపైగా కరోనా బాధితులు వెలుగులోకిరాగా వారిలో 14.54 లక్షలమంది చనిపోయారు. మరో 13,144 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 79.69 లక్షలకుపైగా నమోదయ్యాయి. మరో 79.69 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.29 కోట్లమందికి కరోనాసోకి 13.20 లక్షల మంది చనిపోయారు. మరో 10,577 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.05 కోట్లకుపైడితే మరో 10.33 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.18కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.89 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.18 కోట్లమందికి కరోనాసోకి వారిలో 17,956 మంది చనిపోయారు. రికవరీలు 1.14 కోట్లకుపైగా నమోదుకగా మరో 3,75లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# చేతులు జోడించి చెబుతున్నా..

# ప్రధాని పదవిపై నాకు ఆసక్తి లేదు



## బీహార్ సిఎం నితీష్

**పాట్నా, ఆగస్టు 12:** ప్రధాన మంత్రి పదవిపై తనకు ఆసక్తి లేదని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. ఈ విషయంలో రోజూ తనకు చాలా ఫోన్ కాల్స్ వస్తున్నాయని చెప్పారు. బిజెపి ఎన్డీఏతో తెగదెంపులు చేసుకున్న నితీష్ బీహార్లో జెడియూ, ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమితో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన మంత్రి పదవిపై తాను దృష్టిపెట్టవచ్చనే వార్తలను ఆయన ఖండించారు. చేతులు జోడించి చెబుతున్నా. నాకు అలాంటి ఆలోచనలు లేవు. అందరి కోసం పనిచేయడమే నా పని. ప్రతిపక్షాలన్నీ కలిసి పనిచేసేలా కృషి చేస్తాను. వాళ్లు కూడా ఇదే పని చేస్తే బాగుంటుంది అని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి నుంచి వైదొలిగి మిత్రపక్షమైన బిజెపికి నమ్మకద్రోహం చేశారంటూ బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలపై నితీష్ స్పందించారు. ఇవి అర్థరహిత, నిరాధార ఆరోపణలు అన్నారు. ఇక బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వి యాదవ్‌కు జెడ్ ప్లస్ భద్రత కల్పించడంపై ప్రశ్నించే హక్కు బిజెపికి లేదన్నారు. తేజస్వి భద్రతకు అభ్యంతరం చెప్పాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తేజస్వి డిప్యూటి సిఎం. అతను జెడ్ ప్లస్ భద్రత ఎందుకు పొందకూడదు? బిజెపి వాళ్లు పిచ్చి మాటలు మాట్లాడతారు. అవన్నీ పనికిరావిని అని నితీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** నర్సాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తన సెక్యూరిటీ, తనయుడిపై ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని వేసిన రఘురామ పిటిషన్‌ను సుప్రీం కోర్టు శుక్రవారం డిస్మిస్ చేసింది.



కాగా ఎపి ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌పై దాడి కేసులో రఘురామ సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఇక విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు లాయర్ అదనపు సమాచారం కోసం సమయం కోరారు. ఈ క్రమంలో ధర్మాసనం కేసు ఎఫ్ఐఆర్ దశలోనే ఉంది కదా, విచారణ కానివ్వాలని అభిప్రాయం వ్యక్తం చేస్తూ అత్యున్నత న్యాయస్థానం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఇదిలా ఉండగా, రఘురామ కృష్ణరాజుకు తెలంగాణ హైకోర్టులో కూడా చుక్కెదురైన విషయం విదితమే. గచ్చిబౌలి పిఎస్‌లో దాఖలైన కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా, హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు పేర్కొంది. అయితే రఘురామకృష్ణరాజు ఇంటి వద్ద విధి నిర్వహణలో ఉన్న ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌ను ఇంట్లో నిర్బంధించి దాడి చేశారన్న విషయంలో గచ్చిబౌలి పిఎస్‌లో కేసు నమోదైంది. ఈ క్రమంలో కేసు కొట్టివేయాలని క్వాష్ పిటిషన్ దాఖలుచేశారు. పిటిషన్‌పై విచారణలో భాగంగా కోర్టులో పోలీసులు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌ను ఇంటోలన నిర్బంధించి దాడి చేశారని కోర్టుకు తెలిపారు. ఈ విషయంలో తమ వద్ద తగిన ఆధారాలు ఉన్నాయని కోర్టుకు చెప్పారు. కేసు దర్యాప్తు కీలక దశలో ఉందని పోలీసులు స్పష్టం చేశారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బంది సస్పెండ్ అయ్యారని తెలిపారు. దీంతో పోలీసుల వాదనతో ఏకీభవించిన హైకోర్టు, రఘురామకృష్ణరాజు వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు పేర్కొంది.

# రిటైల్ ద్రవ్యోల్బణం 6.71%

## ఆర్‌బిఐ అంచనాలను దాటేసిన ద్రవ్యోల్బణం


**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** రిటైల్ ద్రవ్యోల్బణం జులైనెలలో 6.71శాతంగా నమోదయింది. గడచిన మార్చినెలనుంచి చూస్తే ఆరునెలల కనిష్టానికి నమోదయిందని అంచనావేసినా రిజర్వుబ్యాంకు లక్ష్యం కంటే పెరిగింది. ఏడునెలలుగా ఆర్‌బిఐ అంచనాలు దాటి రిటైల్‌ద్రవ్యోల్బణం నమోదవుతోంది. జూన్‌నెలలో ఏడుశాతం నమోదయింది. వరుసగా మూడోనెలలో కూడా ఏడుశాతమే నమోదయింది. ఏడాది క్రితం ఇదేనెలలో 7.01శాతంగా ఉంది. గతనెలలో ఆహారధరలు కొంతమేర తగ్గాయి. అయితేఇంధన ధరలు కూడా కొంతమేర ఒత్తిడిని తగ్గించాయనే చెప్పాలి. జులైనెలలో ఆహారద్రవ్యోల్బణం 6.75శాతంగా ఉంది. అదే జూన్‌నెలలో 7.75శాతంగా నమోదయింది. జులైనెలలో రిటైల్‌ద్రవ్యోల్బణం అంచనాలకు అనుగుణంగానే నమోదయిందని కోటక్ మహీంద్ర చీఫ్ ఎకానమిస్ట్ ఉపాసనా భరద్వాజ్ అన్నారు. అయితే ఆర్‌బిఐ ఆరుశాతం కంటే మించి నమోదయింది. 2023 జనవరి వరకూ కూడా ఇదే తీరు కొనసాగవచ్చని ఆమె చెప్పారు. రెపోరేట్లు కూడా ఈ ఏడాది చివరినాటికి ఆరుశాతంగా ఉండవచ్చని, ఆర్‌బిఐ తటస్థ వైఖరిని అనుసరించే అవకాశాలు లేకపోలేదని కోటక్ ఆర్థికవేత్త తెలిపారు.



జనవరినెలలో ఆరుశాతం ఉంటే ఫిబ్రవరిలో 6.1, మార్చిఎలో ఏడుశాతం, ఏప్రిల్‌లో 7.8శాతం, మేనెలలో ఏడు, జూన్‌లో ఏడు, జులైలో 6.7శాతంగా నమోదయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు తొమ్మిదిశాతంగా ఉంది. ఉక్రెయిన్ సంక్షోభానికి ముందే బ్యారెల్‌కు 100 డాలర్లకంటే తక్కువకు వచ్చింది. ప్రభుత్వం కూడా జోక్యంచేసుకుని ఇంధనంపై సుంకాలు తగ్గించడం, గోధుమలపై ఆంక్షలు వంటివి కొంతమేర ఊతం ఇచ్చాయనే అంచనా. అయితే ఇప్పటికీ వినియోగరంగ ధరలు రానున్న కాలంలో కొంతమేర పెరుగుతాయన్న అంచనాలున్నాయి. ఆర్‌బిఐ అంచనాలు ద్రవ్యోల్బణంపరంగా ఎగువస్థాయిలో నాలుగుశాతంగా అంచనావేసి రెండుశాతం అటూ ఇటూగా ఉంటుందని వెల్లడించింది. అంటే ఆరుశాతంవరకూ ఉండవచ్చని అంచనావేసింది. అందుకు అనుగుణంగాచూస్తే ఇపుడు ఆర్‌బిఐ అంచనాలకంటే కూడా ద్రవ్యోల్బనం పెరిగింది. ద్రవ్యోల్బణగణాంకాలు వెలువడటంతో తన కీలక రెపోరేట్‌ను మొట్టమొదటిసారిగాపెంచింది. 40 బేసిస్‌పాయింట్లు పెంచింది. మేనెలలో జరిగిన సమావేశంలో తీసుకున్న చందంగానే జూఇన్‌లో 50బేసిస్‌పాయింట్లు, ఆగస్టులో 50 బేసిస్‌పాయింట్లు పెంచింది. ప్రస్తుతం రెపోరేటు 5.40శాతంగా ఉంది. అంతకుముందు ఈనెలలో ఆర్‌బిఐ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థికసంవత్సరానికి ఎలాంటిమార్పు ఉండదని 6.7శాతంగా ఉంటుందని వెల్లడించింది. 2022:23 ఆర్థికసంవత్సరంలో మొదటి మూడుత్రైమాసికాల్లో ఇదే తీరునడుస్తుందని అంచనావేసింది. భారత్‌లోని గ్రామీణ ప్రాంతంలో ద్రవ్యోల్బణం జూన్‌నెలలో 7.09శాతం ఉంటే జులై నెలలో 6.80శాతంగా ఉందని తేలింది. పట్టణప్రాంతాల్లో రిటైల్‌ద్రవ్యోల్బణరేటు 6.49శాతంగా ఉంటుందని తేలింది. అలాగే పారిశ్రామిక ఉత్పత్తి జూన్‌నెలలో 12.3శాతంగా ఉంది. మేనెలలో 19.6రుశాతంపెరిగితే జూన్‌నెలకు కొంతమేర తగ్గింది. 2020 మార్చినెల నాటికి కరోనా వైరస్ దేశం మొత్తం కుదిపేయడంతో 18.7శాతంనుంచి 57.3శాతానికి ఉత్పత్తి మందగించింది. లాక్‌డౌన్లు, కరోనా ఆంక్షల కారణంగానే తగ్గినట్లు కేంద్రం చెపుతోంది.

# క్షమాపణలు కోరిన బ్రిటిష్ హై కమిషనర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** యుకే వీసా అనుమతుల్లో జాప్యం విషయమై భారత్‌లోని బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్ స్పందించారు. వీసాలు అనుమతుల్లో జాప్యం గురించి వివరిస్తూ ట్విట్టర్ వేదికగా ఒక విడియో సందేశాన్ని పంపించారు. ఈ మేరకు అలెక్స్ విడియోలో యుకే వీసాల విషయమై ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరిని ఉద్దేశించి ఎల్లిస్ ఇలా అన్నారు.' మీలో చాలా మంది 15 రోజుల పని నిమిత్తం యుకేకి వెళ్లడానికి వీసాలను దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇలాంటి వాటికి సంబంధించి పలు వీసా అప్లికేషన్స్ వచ్చాయి. ఆయా వీసాల ప్రాసెసింగ్‌కి



సమయం పడుతోంది. ఈ ఆలస్యం కారణంగా నష్టపోతున్న ప్రతి ఒక్కరికి క్షమాపణలు చెబుతున్నాయి. కొవిడ్ తర్వాత యుకే వీసాలకు డిమాండ్ పెరిగింది. అంతేకాకుండా రష్యా ఉక్రెయిన్‌ల యుద్ధం వల్ల కూడా ఈ డిమాండ్ మరింత ఎక్కువైందని చెప్పారు. అలాగే ఈ వీసా ప్రక్రియ వేగవంతం చేసుకునేలా ప్రజలకు శిక్షణ ఇస్తాం. మొదటగా చాలా మంది ప్రాధాన్యత ఇచ్చే వీసా సేవనే మీకు అందుబాటులో ఉంచుతాం. అలాగే మీ వద్ద కావాల్సిన సరైన పత్రాలు ఉన్నాయని నిర్ధారించడంలో మాకు సహరించండి. అలాగే మీ వీసా సురక్షితంగా ఉండే వరకు మీ విమానటిక్కెట్‌కు కట్టుబడి ఉండొద్దు. యుకే వీసాలు పరిమితి గడువులోగా మంజూరయ్యేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. కేవలం సందర్భకుల వీసాలు జారీచేయడానికే ప్రస్తుతం ఆరు వారాల సమయం పడుతుంది. కొన్ని రకాల వీసా అప్లికేషన్లకు మూడు వారాలకు పైగా పట్టొచ్చు. సాధ్యమైనంత త్వరగా ఈ వీసాలు జారీచేసేలా తాము కృషి చేస్తున్నాం అని అన్నారు.



# రాఖీ అంటేనే ఆ గ్రామంలో భయం

**లక్నో, ఆగస్టు 12:** రక్షబంధన్ అంటే ఒక పండుగ కాదు అన్నచెల్లెల్లు, అక్కతమ్ముళ్ల మధ్య ఒక విడదీయలేని బంధం. ప్రతి కష్టంలో తోడు ఉంటానని అన్నతమ్ముళ్ల ఇచ్చే అభయం. కానీ రాఖీ పండుగ అంటేనే ఓ గ్రామం హడలిపోతుంది. యుపిలోని దుమారియాడిహ్ భిఖంపూర్ జగత్ పూర్వా గ్రామంలో ఎవరూ రాఖీ గురించి ఉత్సాహంగా ఉండరు లేదా పండుగ పేరును కూడా ఉచ్చరించరు. రక్షాబంధన్ జరుపుకుంటే, తమకు చెడు జరుగుతుందని వారు నమ్ముతారు. ఈ పండుగ రోజే గతంలో అనేక అవాంఛనీయ సంఘటనలు జరిగాయి. జగత్ పూర్వాలో 20 గృహాలు ఉన్నాయి. అక్కడ దాదాపు 200 మంది పిల్లలు రాఖీ అంటే భయపడుతున్నారు. సమీప గ్రామాలలో కూడా రక్షాబంధన్ అనే పదాన్ని చెబితేనే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అక్కడి సోదరీమణులు ఆ రోజు రాఖీలు కట్టడానికి నిరాకరిస్తారు. తమ పూర్వీకులు నెలకొల్పిన సంప్రదాయాలను ఉల్లంఘించ కూడదన్నారు. 'ఏమా ఇళ్లలో సోదరీమణులు తమ సోదరుల మణికట్టుపై దారం కట్టినప్పుడల్లా, ఈ గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరిగాయి" అని ఆ గ్రామానికి చెందిన కొంత మంది చెప్పారు. ' 1955లో స్వాతంత్ర్యం వచ్చిన ఎనిమిదేళ్ల తర్వాత మా కుటుంబంలో రక్షా బంధన్ రోజు ఉదయం ఒక యువకుడు హత్యకు గురయ్యారని సూర్యనారాయణ మిశ్రా అన్నారు. ఒక దశాబ్దం క్రితం రక్షా బంధన్ రోజున సోదరీమణుల అభ్యర్థనపై రాఖీ కట్టాలని నిర్ణయించుకున్నారు. కానీ ఆ రోజు కూడా ఏదో ఒక అవాంఛనీయ సంఘటన జరిగింది. ఆ తర్వాత రాఖీ కట్టుకునే ధైర్యం ఎవ్వరూ చేయలేదు. ఈ రోజు కూడా ఈ భయం సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీ కట్టకుండా అడ్డుకుంటుందని మరొకరు చెప్పారు.

# బెంగాల్ సిఎంకు షాక్.. మాజీ ఎంపి రాజీనామా

**కోల్‌కతా, ఆగస్టు 12:** బెంగాల్ సిఎం మమత బెనర్జీకి ఎదురు దెబ్బ తగిలింది. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కొద్దిరోజులకే రాజ్యసభ మాజీ ఎంపీ పవన్ వర్మ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. జనతాదళ్ (యునైటెడ్) నుంచి గతయేడాది నవంబర్‌లో తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. తృణమైల్ కాంగ్రెస్‌లో చేరిన 10 నెలలకే తను పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు ట్విట్టర్‌లో ప్రకటించారు. ప్రియమైన మమత బెనర్జీ జీ, దయచేసి తృణమూల్ కాంగ్రెస్‌కు నా రాజీనామాను ఆమోదించండి. మీ అభిమానానికి, మర్యాదలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అంటూ పేర్కొన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణ పాటించడం లేదని ఆరోపిస్తూ, జనతాదళ్ అప్పటి జాతీయ డిప్యూటీ ఛైర్మన్ ప్రశాంత్ కిషోర్‌తో పాటు వర్మను జనవరి 2020లో బహిష్కరించింది. పవన్ వర్మ దేశాలకు భారత రాయబారిగా, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతినిధిగా పనిచేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 16,561, మృతులు 49

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,23,557

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 16,561 కేసులు నమోదయ్యాయి. 49 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,23,557కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,73,094మంది కోలుకోగా 1,23,535మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,928కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.53 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,66,243కి చేరగా,79,06,291మంది వరకు కోలుకున్నారు. 1,48,162మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,34,188కి చేరింది. అందులో 66,53,895మంది కోలుకున్నారు. 70,602మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,26,085కి చేరింది. అందులో 39,75,855మంది కోలుకున్నారు. 40,176 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,56,430కి చేరింది. అందులో 35,10,109మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన నళిని

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న నళినీ శ్రీహరన్ తనను విడుదల చేయాలని కోరుతూ



సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నళిని జూన్ 17న మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేసింది. మద్రాస్ హైకోర్టు ముందస్తు విడుదల కోసం ఆమె చేసిన అభ్యర్థనను తిరస్కరించింది. అయితే ఇదే కేసులో దోషిగా ఉన్న ఎజి పెరారివాలన్‌ను అత్యున్నత న్యాయస్థానం తీర్పు మేరకు మే నెలలో విడుదల చేయాలన్ని ఆమె గుర్తు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. ఈ కేసులో రవిచంద్రన్ కూడా విడుదల చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషులుగా తేలిన నళినీ శ్రీహరన్, రవిచంద్రన్, రాష్ట్ర గవర్నర్ అనుమతి లేకుండానే తమను విడుదల చేయాలంటూ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, దీనిని జూన్ 17న తిరస్కరించింది. దీంతో ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 31యేళ్లకుపైగా జైలు జీవితాన్ని అనుభవించానని, తనకు క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ నళిని శ్రీహరన్ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై 2015 నుంచి తమిళనాడు గవర్నరు వద్దే పెండింగ్‌లో ఉందని, నళిని పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చిందని ఆమె తరపున న్యాయవాది సర్వోన్నత న్యాయస్థానానికి వెల్లడించారు. ఇదే హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న ఏడుగురిలో ఒకరైన ఎజీ పేరారివాలన్‌ను విడుదల చేసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం, మే 18న సుప్రీంకోర్టు తన అసాధారణ అధికారాలను వినియోగించింది. 30యేళ్లకుపైగా శిక్ష అనుభవిస్తున్న నేపథ్యంలో విడుదల చేయాలని పేర్కొంది. ఎజి పెరారివాలన్ విడుదల తర్వాత, రవిచంద్రన్, ఆయనతో సహా మిగిలిన ఆరుగురు దోషులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా ప్రభుత్వాన్ని కోరారు. గవర్నరు విడుదల ఫైళ్లను మూడేళ్లుగా పరిగణనలోకి తీసుకోకుండా ఉంచారని, ఇది రాజ్యాంగ వ్యతిరేకమంటూ వారు పేర్కొన్నారు.



# నోయిడాలోని 40 అంతస్తుల కూల్చివేతకు గడువు పొడిగింపు

**నోయిడా, ఆగస్టు 12:** నోయిడాలో నిబంధనలకు విరుద్ధంగా 100 మీటర్ల ఎత్తులో కట్టిన 40 అంతస్తుల జంట టవర్లను ఈ నెల 28వ తేదీన కూల్చివేయనున్నారు. ఈ టవర్లను ముందుగా ఈ నెల 21న కూల్చివేయాలని కోర్టు ఆదేశించింది. తాజాగా కూల్చివేత డెడ్‌లైన్‌ను వారం రోజులు పొడిగించింది. మొత్తం ప్రక్రియను సెప్టెంబర్ 4వ తేదీలోగా పూర్తి చేయాలని నోయిడా అథారిటీని ఆదేశించింది. దివాలా తీసిన సూపర్ టెక్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీ నిర్మించిన ఈ టవర్స్‌ను కూల్చేందుకు మరికొంత గడువు కావాలని నోయిడా అధికారులు కోర్టును కోరారు. వారి విజ్ఞప్తిని కోర్టు అంగీకరించింది. అంతకుముందు రోజే పేలుడు పదార్థాలతో ఈ జంట టవర్లను నేలమట్టం చేయడానికి సుప్రీంకోర్టు నియమించిన సాంకేతిక నిపుణుడు ఆమోదం తెలిపాడు.


ఈ నెల 28వ తేదీనే కూల్చివేత చేపట్టాలని చెప్పినప్పటికీ, ఏదైనా సాంకేతిక లోపాలు, వాతవరణ సంబంధిత సమస్యలు ఏర్పడితే కూల్చివేత పూర్తి చేసేందుకు వారం రోజుల బఫర్ టైమ్ ఇచ్చింది. జంట టవర్ల కూల్చివేతకు 3,500 కిలోల పేలుడు పదార్థాలను ఉపయోగిస్తామని అధికారులు తెలిపారు. వీటిని టవర్ల పిల్లర్లతో పాటు ఇతర ప్రాంతాల్లో చేసిన 9,400 రంధ్రాల్లో నింపుతామన్నారు.

రియల్ ఎస్టేట్ దిగ్గజం సూపర్‌టెక్ నిర్మించిన 40 అంతస్తుల ట్విన్ టవర్లను కూల్చివేయాలని గత యేడాది ఆగస్టు 31న సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ టవర్లలో 900 ఫ్లాట్లు, 21 దుకాణాలు ఉన్నాయి.

# జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల దుశ్చర్య

## వలస కూలీ దారుణ హత్య

**శ్రీనగర్, ఆగస్టు 12:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరో దారుణానికి పాల్పడ్డారు. బండిపొర జిల్లాఓని సొద్‌నారా సంబాల్ ప్రాంతంలో ఓ వలస కార్మికుడిని కాల్చిచంపారు. బందిపూర్ జిల్లాలోని అజాస్ ప్రాంతంలో గురువారం అర్థరాత్రి ఈ దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఉగ్రవాదులు కార్మికుడిని లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని, దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అక్కడ మరణించాడని జమ్మూకశ్మీర్ పోలీసులు వెల్లడించారు.



మృతుడు బీహార్‌లోని మధేపురాకు చెందిన మహ్మద్ అమ్రేజ్‌గా గుర్తించారు. అర్థరాత్రి సమయంలో ఉగ్రవాదులు మహ్మద్ అమ్రేజ్‌పై కాల్పులు జరిపారని, అతన్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా, అక్కడ మరణించినట్లు కశ్మీర్ జోన్ పోలీసులు ట్వీట్ చేశారు. కాగా గురువారం రాజౌరి జిల్లాలోని సైనిక శిబిరంపై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో నలుగురు జవాన్లు అమరులయ్యారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో సైనికులు ఇద్దరు ముష్కరులను మట్టుబెట్టారు.

ఈ దాడి జరిగిన కొన్ని గంటల్లోనే ఉగ్రవాదులు వలస కార్మికుడిని లక్ష్యంగా చేసుకుంటూ దాడికి పాల్పడ్డారు. దీంతో జమ్మూకశ్మీర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ ప్రాంతంలో ముమ్మర తనిఖీలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

# కారుణ్య మరణం కోసం స్విట్జర్లాండ్‌కు..

## అడ్డుకోవాలని కోర్టులో పిటిషన్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతోన్న ఓ వ్యక్తి కారుణ్య మరణానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. భారత్‌లో అందుకు అనుమతి లేకపోవడంతో స్విట్జర్లాండ్ వెళ్లి మరణించేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఈ క్రమంలో చికిత్స పేరు చెప్పి యూరప్ వీసా కూడా పొందాడు. అయితే, ఆయన వెళ్లేది చికిత్స కోసం కాదని కారుణ్య మరణానికేనంటూ బాధితుడి మిత్రురాలు పేర్కొంటున్నారు. దీంతో ఆయనను స్విట్జర్లాండ్ వెళ్లకుండా అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. మైయాల్జిక్ ఎన్సెఫలోమైయోలిటీస్ అనేది దీర్ఘకాలిక అలసట వ్యాధి. వ్యాధి బయటపడిన కొన్ని నెలల్లోనే శారీరకంగా, మానసికంగా తీవ్ర సమస్యలు ఎదురవుతాయి. దీంతో వ్యక్తి ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుంది. ఈ వ్యాధికి చికిత్స లేదు. నోయిడాకు చెందిన ఓ 49 యేళ్ల వ్యక్తి 2014 నుండి ఈ వ్యాధి లక్షణాలతో బాధపడుతున్నాడు. కొన్నిరోజుల క్రితం వరకు ఎయిమ్స్‌లో చికిత్స తీసుకున్నాడు. కొవిడ్ కారణంగా దాతల సహాయం నిలిచిపోవడంతో చికిత్సకు ఆటంకం కలిగింది. దీంతో ఇటీవల ఆరోగ్యపరిస్థితి మరింత క్షీణించడంతో ప్రస్తుతం బెడ్‌కే పరిమితమయ్యాడు. ఈ క్రమంలో కారుణ్య మరణానికి సిద్ధమైన బాధితుడు స్విట్జర్లాండ్ వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాడు.

# జాన్సన్ అండ్ జాన్సన్ బేబి టాల్కమ్ పౌడర్‌లో కేన్సర్ కారకాలు

## ప్రపంచవ్యాప్తంగా అమ్మకాలు నిలిపివేయనున్న సంస్థ

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగించే జాన్సన్ అండ్ జాన్సన్ బేబీ టాల్కమ్ పౌడర్ 2023 తర్వాత కనిపించదు. ఈ ఉత్పత్తిని 2023లో నిలిపివేయాలని కంపెనీ నిర్ణయం తీసుకుంది. దీని స్థానంలో కార్న్ స్టార్చ్‌తో చేసిన పౌడర్‌ను ప్రవేశపెట్టనుంది. జాన్సన్ అండ్ జాన్సన్ తాను విక్రయించే బేబీ టాల్కమ్ పౌడర్ కారణంగా వినియోగదారుల నుంచి సుమారు 38 వేల కేసులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇందులోని ఆస్బెస్టాస్ ఓవేరియన్ కేన్సర్‌కు దారి తీస్తున్నట్లు పలువురు మహిళలు కోర్టు మెట్లెక్కారు. కానీ దశాబ్దాల పాటు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన స్వతంత్ర దర్యాప్తులో తమ ఉత్పత్తి సురక్షితమేనని వైద్య నిపుణులు తేల్చినట్లు జాన్సన్ అండ్ జాన్సన్ ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా పోర్ట్‌ఫోలియోను మదింపు చేసిన తర్వాత, బేబీ పౌడర్ ఉత్పత్తుల తయారీకి కార్న్ స్టార్చ్‌కు మళ్లాలని నిర్ణయించినట్లు జాన్సన్ అండ్ జాన్సన్ ప్రకటించింది. ఇప్పటికే కొన్ని దేశాల్లో కార్న్ స్టార్చ్ పౌడర్‌ను విక్రయిస్తున్నట్లు పేర్కొంది. జాన్సన్ అండ్ జాన్సన్ టాల్కమ్ పౌడర్‌ను 20 20లోనే అమెరికా, కెనడాలో నిలిపివేసింది.

## సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: సిపిఐ

పాడేరు, ఆగస్టు11, ప్రభాతవార్త




ఈనెల 26,27,28 తేదీలలో విశాఖపట్నం లో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 27 మహాసభలను జయ ప్రదం చేయాలని, సిపిఐ పార్టీ జిల్లా కార్య దర్శి పొట్టిక సత్యనారాయణ, పార్టీ పాడేరు మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ తెలిపారు. వారు మాట్లాడుతూ దేశ స్వతం త్ర ఉద్యమ నేపథ్యంలో 1925 డిసెంబర్ 26 కాన్పూర్ నగరంలో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆ ఉద్యమంలో అగ్రభాగాన్ని నిలుస్తూనే రైతులు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, కార్మికులు, పేద మధ్యతరగతి ప్రజానీకం జీవితంలో వెలుగు నింపాలని మహా ఉజ్వల పోరాటాలు చేసింది. స్వతంత్ర అనంతరం కూడా అదే పంథాతో ముందుకు వెళుతున్న చరిత్ర ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టు పార్టీగా పేదల పక్షాన నిలుచొని రాజీలేని పోరాటాలు నిర్వహి స్తున్నామని అలాంటి చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ 27వ రాష్ట్ర మహాసభలు విశాఖపట్నంలో జరుగు తుందని ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ఈ నెల 16 చింతపల్లిలో..**

అల్లూరి సీతారామరాజు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి సమావేశం ఈనెల 16న మంగళవారం చింతపల్లిలో నిర్వహిస్తున్నట్టు జిల్లా కార్యదర్శి పుట్టిక సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కే రాజు, మువ్వల లక్ష్మణరావు, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో 14 నుండి అగ్నివీర్ ఆర్మీ నియామక ర్యాలీ

**450 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు -సుమారు 60 వేల మంది హాజరయ్యే అవకాశం -దళారుల మాయమాటలకు మోసపోవద్దని సూచనలు -బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ శ్రీకాంత్**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోఈ నెల 14వ తేదీ నుండి పటిష్ఠ బందోబస్తు నడుమ అగ్నివీర్ ఆర్మీ నియామక ర్యాలీని నిర్వహించనున్నారు. ఇందిరా ప్రియ దర్శినీ స్టేడియం నందు జరగనున్న అగ్నివీర్ ఆర్మీ నియామక ర్యాలీ బం దోబస్తు ఏర్పాట్లను శుక్రవారం నగర కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ పరిశీ లించారు. ఈ ర్యాలీని ఎంతో పటిష్టం గానూ, సవ్యముగా నిర్వహించేందుకు 450 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు ఈ సందర్భంగా సీపీ పేర్కొన్నారు. మొదటి రోజు 2700 మంది అభ్యర్థులు పాల్గొం టారనీ, సుమారు 60 వేల మంది అభ్యర్థులు ఈ ర్యాలీలో పాల్గొంటారని అంచనా వేస్తున్నట్టు తెలి పారు. ఇందిరా ప్రియదర్శినీ స్టేడియంకు ప్రత్యామ్నాయంగా ఈ ఈవెంట్స్‌ను నిర్వహించేందుకు బీచ్‌రోడ్ నందు కూడా భద్రతా ఏర్పాట్లను చేస్తున్నట్టు తెలిపారు. బస్టాండ్, రైల్వేస్టేషన్ నుండి స్టేడి యం వద్దకు అభ్యర్థులు వచ్చేందుకు రవాణా ఏర్పాట్లను చేసేందుకు పరిశీలిస్తున్నామన్నారు. స్టేడి యం వద్ద టాయిలెట్స్, బ్యారికేడ్‌లకు కోసం జి.వి.ఎం.సితో చర్చించామన్నారు. దేశ రక్షణకు సంబం ధించిన ఇటువంటి నియామకాలు ఎంతో నిస్పక్షపాతముగా జరుగుతాయన్నారు. కావున ఎటువంటి దళారులు, మధ్యవర్తుల మాయమాటలు మోసపోవద్దనీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## జగనన్న పాలనలో అందరికీ సమన్యాయం

పాడేరు, ఆగస్టు12, ప్రభాతవార్త



గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపాలనలో తరతమ బేధం లేకుండా అందరికీ సమ న్యాయం జరుగుతుందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్య లక్ష్మి అన్నారు. అర్హత ఉంటే చాలు ప్రభుత్వ సంక్షేమ పథకం ఇవ్వడం ఆదేవి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇప్పటి వరకూ చూడ లేదని, అది కేవలం జగనన్న ప్రభుత్వంలోనే సాధ్యమైనది అందుకే జనమంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు నీరాజనం పలుకుతున్నారని ఆమె పునరుద్ఘాటించారు. పాడేరు నియో జకవర్గంలోని జి.మాడుగుల మండలం అక్కుళ్ళు, దొడ్డిగొంది, చిట్రిపాడు, పెదపాడు, వల్లంగుల, బందవీధి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ప్రతి గడపకూ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కష్టసుఖాలను తెలుసుకుంటూ ప్రజా సంక్షేమ పథకాల అమలు తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కొట్టగుల్లి భాగ్యలక్ష్మి స్వయంగా ఆసరా కోల్పోయిన వారితో ఎక్కువ సమయం గడుపుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల సొమ్మును ఎలా వినియోగించుకున్నారు విషయాన్ని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు తమ ఇంటికొచ్చి సమస్యలు తెలుసుకుంటున్నందు కుగాను ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ఈ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తుందని, పార్టీలు, కులం, మతాలు చూడం, ప్రాంతాలు చూడం, కులాలు చూడమని ముఖ్యమంత్రి అనాడు ప్రతిపక్షంలో ఉన్న పుడు చెప్పింది చెప్పినట్టుగా నేడు అమలు చేస్తున్నారని అందుకే జగన్మోహన్ రెడ్డికి దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి తొలుత గిరిజన పక్షపాతిగా పని చేశారని, ఆ తర్వాత తండ్రికి తగ్గ తనయుడిగా పూర్తిగా గిరిజన సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వినూత్న పాలనను అందిస్తున్నారని కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తెలిపారు. గిరిజన సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా మనకు ప్రత్యేక జిల్లాను కేటాయించి పాలనను మరింత చేరువ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి గిరిజనులంతా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు, పాలమామిడి సర్పంచ్ రామకృష్ణ, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, వార్డు మెంబర్ కె.రాజారావు, వేమల రాధ, వైస్ కొర్రా స్వామి, చల్లంగి ప్రసాద్, పాంగి రామకృష్ణ, గెమ్మెలి సర్పంచ్ కొండబాబు, వైఎస్ ఆర్ సీపీ నాయకులు మసాడి గంగరాజు, పాంగి ఆంద్రయ్య, కొర్రా శివ, వేలంగి గణపతి, యువజన నాయకులు లంకెల కళ్యాణ్, వైయస్ ఆర్‌సీపీ యువజన నాయకులు చల్లంగి గణపతి, ఎంపీటీసీ పాంగి శంకరరావు, పాలమామిడి ఉపసర్పంచ్ రామస్వామి, జల్లి విజయకుమారి (సింగర్స) తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల స్వయం ఉపాధి రుణాలు మంజూరుకు దరఖాస్తుల ఆహ్వానం

**ఏపిడిఏఎస్ సిఏసి సహాయ సంచాలకులు సిహెచ్ సుబ్బిరెడ్డి**

పాడేరు, ఆగస్టు12, ప్రభాతవార్త

దివ్యాంగుల స్వయం ఉపాధి పథకాలకు ఒక లక్ష రూపాయలు నుంచి ఐదు లక్షల రూపాయలు వరకు రుణాల మంజూరు చేస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధుల సహాయ సంస్థ జిల్లా సహాయ సంచాలకులు సిహెచ్ సుబ్బిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు వయసు కలిగిన 40 శాతం పైబడి వైకల్యం కలిగిన వారు రుణం పొందడానికి అర్హులని తెలిపారు. అదేవిధంగా బుద్ధిమాంద్యం కలిగి ఉంటే పద్నాలుగేళ్ళు దాటిన వారు కూడా అర్హులు అని తెలిపారు. రుణాలు పొందటానికి ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు వైద్య ధ్రువీకరణ పత్రం, ఆధార్, నివాస, కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు రేషన్ కార్డ్, పాన్ కార్డ్, విద్యార్హత, శిక్షణ ధ్రువ పత్రాలు రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, బ్యాంకు ఖాతా మొదటి పేజీ జతపరచి సెప్టెంబర్ 10 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన వివరించారు. దరఖాస్తుతోపాటు ఒక ప్రభుత్వ ఉద్యోగి షూరిటీ ఉండాలన్నారు. ప్రాజెక్ట్ వ్యయం ఒక లక్ష రూపాయలు దాటితే జిల్లా పరిశ్రమల శాఖ ఆమోదించిన నివేదిక జత చేయాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను సహాయ సంచాలకులు లేదా మేనేజర్, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ, రాణి చంద్రమణి దేవి ఆసుపత్రి ఆవరణ, చిన్న వాల్తేర్, విశాఖపట్నం 530017 అనే చిరునామాకు దరఖాస్తులు పంపించాలన్నారు. ఇతర వివరాలకు 94415 68462 నంబర్‌లో సంప్రదించాలని సహాయ సంచాలకులు తెలిపారు.

## స్వాతంత్ర్య సమయోధులు చిత్ర ప్రదర్శన

పాడేరు, ఆగస్టు12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐఓసీ పెట్రోల్ బంకులో 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అజాది కా అమృత్ మహోత్సవ్ పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగవేత కార్యక్రమం భాగంగా రాష్ట్ర గిరిజన మోర్చా ఆధ్వర్యంలో 300 జాతీయ జెండా పంపిణీ చేసి స్వాతంత్ర్య సమయోధులు చిత్ర ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు ఆనంతయ్య, మండల ప్రధాన కార్యదర్శి కొర్ర బొంజుబాబు, దురు బాలకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడేరు కోర్టులో న్యాయ అవగాహన సదస్సు

పాడేరు, ఆగస్టు12, ప్రభాతవార్త



పాడేరు ప్రథమ శ్రేణి జుడిషియల్ కోర్టు వద్ద అజాధిక అమృత్ మహొత్సవంలో భాగంగా జడ్జి ఉమాదేవి న్యాయ అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ న్యాయ అవగా హన సదస్సులో జడ్జి మాట్లాడుతూ ప్రజలం దరికీ చట్టాలపై అవగాహన అవసరమని, స్వతంత్రం సిద్ధించి 74 సంవత్సరాలు పూర్తి చేసుకుని 75 సంవత్సరంలో ఆడుగు పెడు తున్నామని ఆ సందర్భంగా స్వతంత్ర సమర యోధులను గుర్తు చేసుకోవాలని, అలాగే గిరిజన ప్రాంతంలో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని, అలాగే భారత రాజ్యాంగంలో గిరిజనుల కొరకు ప్రత్యేకమైన చట్టాలు హక్కులు కేటా యించబడి ఉందని గుర్తు చేస్తూ, రాజీ మార్గమే రాజ మార్గమని కావున కాక్షిదారులు మరియు పిర్యాధి దారులు లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాడేరు ప్రథమ స్థాయిని జ్యుడీషియల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాగుపల్లి రమేష్, డిఎల్ఎస్ఏ మెం బర్ తమర్భ ప్రసాద్ నాయుడు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

మాడుగుల ఆగస్టు 12 ప్రభాతవార్త



పంటలకు ఉపయోగించే ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు హెచ్చరించారు. శుక్రవారం అయినా ఘాట్ రోడ్ జంక్షన్‌లో గల విజయలక్ష్మి, వరలక్ష్మి, వెంకటరమ ణ ఎరువులు దుకాణాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎరువు లు విక్రయాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అలాగా కానీ ఎడల తౌస రీలు తప్పవని హెచ్చరించారు. అలాగే దుకాణాల్లో ఎరువులు నిల్వలు పరిశీలించారు. బిల్లు పుస్తకాలపై రైతులు సంతకాలను పరిశీలించారు. ప్రతి కొనుగోలుదారునికి విధిగా రసీదు ఇవ్వాలని సూచించారు. ఇంకా పలు విషయాలను దుకాణాల నిర్వహణకు తెలియజేశారు. ఈ సందర్భంగా మూడు దుకాణా లలో ఎరువుల నమూనాలను సహకరించి నాణ్యత ప్రమాణాలు గురించి ప్రయోగశాలకు తరలించారు. ఈ పరీక్షలో ఎక్కడైనా నాణ్యత ప్రమాణాలు తగ్గినట్టు అనిపిస్తే అట్టి యజమానులపై చర్యలు తప్పవు న్నారు. అలాగే దుకాణాల వద్ద విధిగా ధరలు పట్టిక ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు డి.సత్యనారాయణ, బి.జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ అదనపు భవనాలకు ఎంపిపి శంకుస్థాపన

మాడుగుల ఆగస్టు 12 ప్రభాతవార్త



మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో అదనపు భవనాలకు మాడుగు ల ఎంపీపీపీ రామ ధర్మజ శుక్రవారం శంకుస్థాపన చేశారు. మొత్తం 16 లక్షల రూపాయలతో నాడు నేడు పథకంలో ఐదు గదులు నిర్మించినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉండాల ని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి నాడు నేడు పథకాన్ని ప్రవేశ పెట్టారని దీని ద్వారా ఇప్పటికే రాష్ట్రంలో కోట్ల రూపాయలతో అనేక ప్రభుత్వ పాఠశాలలో రూపుదిద్దుకున్నాయని చెప్పారు. దానిలో భాగంగానే ఇప్పటికే నాడు నేడు పథకంలో అనేక పాఠశాలలో రూపు దిద్దు ఉన్నాయని చెప్పారు. అలాగే మాడుగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు వసతులు కోసం 16 లక్షల రూపాయలతో ఐదు భవనాలు నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఇందువలన విద్యార్థులకు వసతి కొరత తీరుతాదని అన్నారు. జెడ్పిటిసి కె.రమణమ్మ, మాడుగుల సర్పంచ్ ఎట్ల కళావతి, ఎంపీటీసీ కే మహేశ్వరి కో ఆప్షన్ నెంబర్ షేక్ ఉనిషా, వైసిపి నాయకులు బి.శ్రీనివాసరావు, వై.హేమంత్, కె.మోద కొండ, ఎంకే వల్లాపురం సర్పంచ్ కరణం రాము, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మ ఆలయానికి ఎంపీపీ శంకుస్థాపన

మాడుగుల ఆగస్టు 12 ప్రభాతవార్త



ఈ ప్రాంత ఇలవేల్పు శ్రీ మోదకొండమ్మ వారి ఆలయాన్ని పోతనపూడి గ్రామంలో నిర్మించ నున్నారు. ఇందుకు సంబంధించి మాడుగుల ఎంపిపి వి.రామధర్మజ శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. పోతనపూడి కొండయ్య పాలెం పెంటయ్యపాలెం గ్రామస్తులు సహకా రంతో దాతలు విరాళాలతో ఈ ఆలయాన్ని నిర్మించనున్నారు. కాబట్టి దాతలు ముందుకు వచ్చి అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహ కారం అందించాలని కోరుతున్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాసరావు, జడ్పిటిసి కే రమణమ్మ, స్థానిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పాలిటి వరం జగనన్న విద్యా దీవెన

మాడుగుల, ఆగస్టు 12 ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన ఒక వరమని ఎంపీపీ వీ.రామధర్మజ చెప్పారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జగ నన్న విద్యా దీవెన అవగా హన సదస్సులో ఆయన మాట్లాడుతూ, గతంలో పేదవారుగలవారు బలహీన వర్గాల వారు ఉన్నత చదువులు చదువుకునేం దుకు ఎన్నో ఇబ్బంది పడేవారిని అవన్నీ చూసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి విద్యార్థి ఆర్థిక ఇబ్బందులతో బాధపడరాదని వారందరూ ఉన్నత విద్యలు అవకాశం ఉంటే విదేశీయులు కూడా చదువుకోవాలని భావించి విద్యా దీవెన, వసతి దీవెన అమ్మబడి వంటి పథకాలు ప్రవేశపెట్టి లక్షలాది మంది విద్యార్థులకు బాసటగా నిలిచారని, మరి ఆసలు నెరవేరుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యం లోనే మాడుగుల నియోజకవర్గంలో గల నాలుగు మండలాల్లో 6, 121 మంది విద్యార్థులు రద్దు చేకూరి విధంగా మూడు కోట్ల 25 లక్షల 25 వేల రూపాయలు ఈసారి లబ్ది చేకూరిందని చెప్పారు. విద్యా ర్థులు ఈ మొత్తాన్ని సద్దినపర్చుకొని ఉన్నత చదువులు అభ్యసించాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రు లకు కూడా ఈ పథకాలు ఎంతో ఊరట ఇస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు విద్యార్థిని చెక్కులను అందజేశారు. ఎండిఓ మీనా కుమారి, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, కోఆప్షన్ నెంబర్ షేక్ ఉన్నిషా, జీడిపేట సర్పంచి కృష్ణమూర్తి, వైసిపి నాయకులు బి శ్రీనివాసరావు, గూడెపు హరికృష్ణ సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ శ్రేణులకు రాఖీ కట్టిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు ఆగస్టు 12 ప్రభాతవార్త

రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర నివాసం వద్ద రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సంద ర్భంగా మండలంలో గల వైసీపీ శ్రేణులు కార్యకర్తలు జడ్పీ చైర్‌పర్సన్ నివాసానికి చేరుకున్నారు. అనంతరం చైర్‌పర్సన్ సుభద్ర వైసీపీ శ్రేణులకు కార్యకర్తలకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. అనంతరం కార్యకర్తలు పార్టీ శ్రేణులు జడ్పీ చైర్మన్ సుభద్రను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎస్.జగబంధు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకట రమేష్, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌తోపాటు మండలంలో వైసిపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### ముంచంగిపుట్లో ఘనంగా
## రక్షాబంధన్ వేడుకలు

ముంచంగి పుట్టు, ఆగస్టు 12 ప్రభాతవార్త

రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు పెద్దలు అంతా అక్కచెల్లెమ్మలతో రాఖీ కట్టించుకుని పలు బహుమతులు అందించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు అదేవిధంగా మండల కేంద్రంలో రక్షాబంధన్ వేడుకలు వైభవంగా జరిగాయి.

## ఎండ్రిగ పర్వతంలో త్రివర్ణ పతాకం జెండా ఎగరేసిన ఐటీడీఏ పీవో

పెదబయలు, ఆగస్టు 12 ప్రభాతవార్త



పెదబయలు మండలం అతి మారుమూల ప్రాంతమైన కిముడు పల్లి వన బంగి పంచాయతీలకు ఆనుకొని ఉన్నటువంటి ఏజెన్సీ ప్రాంతంలోని లోనే అతి ఎత్తయిన ఎంట్రీగా బ్రిటిష్ కాలం నుండి పేరుగాంచిన ఇటువంటి ప్రాంతం. ఈ పర్వతం ఎక్కాలంటే సుమా రు మూడు గంటలు వెచ్చించి పైకి ఎక్కవలసిన పరిస్థితి ఏర్పడు తుంది. ఈ పర్వతంపై భాగం నుండి అప్పట్లో బ్రిటిష్ వాళ్లు విశ్రాంతి గది కూడా నిర్మించి ఉండేవారు. అది ఆ రోజుల నుండి కూడా ఓ పర్యాటక ప్రదేశం. కానీ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా ఆ ప్రాంతానికి అభివృద్ధి చేసేందుకు ఏ ప్రభుత్వం కూడా ముందుకు రాలేదు. ప్రస్తుత పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ ఈ ప్రాంతం అభివృద్ధి కొరకు ప్రయత్నం చేస్తున్నారు. ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నడక మార్గాన ఇటీవలే రెండుసార్లు ఈ శిఖరం ఎక్కి ఆ శిఖరంపై షెడ్ కూడా నిర్మించారు. ఈ శిఖరం ఎక్కే ఎందుకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన చేశారు. అయితే శుక్రవారం నాడు ఎలాగైనా పర్వతంపై జాతీయ పథకం ఎగురవేయాలని నేపథ్యంతో ఆయన బృందంతో వనబంగి దేముడు పల్లి ప్రజలు, స్థానిక ప్రజాప్రతి నిధులతో జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పర్వతానికి గిరిజన ప్రాం తం లో ఒకటి ప్రత్యేక పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. అంచనా వ్యయం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంలో ఆయనతోపాటు దేముడుపల్లి ప్రజలు, వాన బంగి ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్రేడలో గడప గడపకు మన ప్రభుత్వం


పెదబయలు, ఆగస్టు 12 ప్రభాతవార్త



పెదబయలు మండలం పర్రేడ పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పాల్గొన్నారు. పర్రెడ, నంది మెట్ట గ్రామాల్లో గడప గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథ కాలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణం చేయాలనీ, చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్య నారాయణ, జెడ్పీటీసీ కూడ బొంజుబాబు, సర్పంచ్ చెండా రవి శంకర్, నాయకులు సూరయ్య, కొండల రావు, కనక రాజు, వార్డు సభ్యులు, మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### ఇండియన్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్‌లో
## స్వాతంత్రోద్యమ ఘట్టాలతో ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు

విశాఖపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త




ఇండియన్ బ్యాంక్ డాబా గార్డెన్స్ మెయిన్ బ్రాంచ్‌లో స్వాతంత్రోద్యమ ఘట్టాలతో ప్రముఖ మైన ఫొటోలతో బ్రాంచ్ ఆవరణలో ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బ్రాంచి చీఫ్ మేనేజర్ సంతోష్ కుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. స్వాతంత్రోద్యమ కాలంలో మన నేతలు పోరాడిన ఘట్టాలను కళ్లకు కట్టినట్టు ఈ చిత్రాలను ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది, కస్టమర్ల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంకేతికంగా అభివృద్ధి

విశాఖపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త

నాణ్యమైన, విలాసవంతమైన సాంకేతికంగా అభివృద్ధి చెందిన స్కోడా ఇండియా ఆటో వారి కొడియాక్‌ను జనవరిలో ప్రారంభించామని అధిక అమ్మకాలు జరగడంతో వినియోగదారుల డిమాండ్‌ను అనుసరించి 2023 మొదటి త్రైమాసకానికి భారతదేశంలోని అన్ని డీఆర్సీ వద్ద బుకింగ్స్ మొదలయ్యాయని బ్రాండ్ డైరెక్టర్ జాక్ పోలీస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## చింతవానిపాలెంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్

**గ్రామంలో శానిటేషన్‌కై బ్లీచింగ్ చేసిన అధికారులు**

కొయ్యూరు, ఆగస్టు12, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు పంచాయితీ చింతవాని పాలెంలో ఆజా దికా అమృత్ మహోత్స వాల్లో భాగంగా హర్ ఘర్ తరంగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతీఇంటిలో జాతీయ జెండాను ఎగురవే యడం తోపాటు గ్రామంలో సచివాలయ అధికారులు, వైద్యసిబ్బంది, అంగనవాడికార్యకర్తలు, ఆశా వర్కర్లు కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రతీఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అటుపై గ్రామంలో పారిశుధ్యపరిరక్షణకుగాను బ్లీచింగ్ వెదజల్లించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కె.మల్లిఖార్జున్, పంచాయితీకార్యదర్శి రామగోవిందు, వైద్యసిబ్బంది, అంగనవాడికార్యకర్త, ఆశావర్కరు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని రాజేంద్రపాలెం, మర్రివాడ, బూదరాళ్ల, శరభన్నపాలెం, యు.చీడిపాలెం, రేవళ్ల, మంప, ఎం.మాకవరం, నల్లగొండ తదితర పంచాయితీల్లో గ్రామసచివాలయాల సిబ్బంది, పంచాయితీకార్యదర్శుల నేతృత్వంలో గ్రామవాలంటీర్ల ద్వారా గ్రామాల్లో ఇంటింటికి జాతీయజెండాలను అందజేయించి ఎగురవేయిస్తున్నారు. దీనితో ప్రస్తుతం గ్రామాల్లో త్రివర్ణపతాకాల రెపరెపలు కనబడుతున్నాయి. రామరాజుపాలెం ప్రాధమికపాఠశాలలో మండల బిజెపినేతల ఆధ్వర్యంలో అమృత్ మహోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు.

## మర్రిపాలెం డిగ్రీకళాశాలలో ఆజాదికా పోటీలు



కొయ్యూరు, ఆగస్టు12, ప్రభాతవార్త

మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వమహిళా డిగ్రీకళాశాలలో 'ఆజాదికా అమృత్ మహోత్సవ్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు గత వారంరోజులుగా వివిధ అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈనెల8న 75సంవత్సరాల స్వాతంత్ర్యభారతదేశం'అనే అంశంపై వ్యాసరచనపోటీ నిర్వహించారు. అలాగే ఈనెల10న స్వాతంత్ర్య సముపార్జనలో వీరనారీమణుల పాత్ర' అనే అంశంపై వక్తృత్వపోటీలు నిర్వహించారు. అలాగే ఈనెల11న దేశభక్తిని ప్రభోదించే పాటలు, నృత్యప్రదర్శనపోటీలు నిర్వహించారు. ఇక12న 'ఏక్‌భారత్ శ్రేష్టభారత్'అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ షేక్‌హారూన్ నేతృత్వంలో నిర్వహించిన ఈ పోటీలను ఎన్ఎస్ఎస్ పిఓలు శ్రీమన్నారాయణ, మంగమ్మ అలాగే కళాశాల అధ్యాపకులు పర్యవేక్షించారు.

# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణలక్ష్మి పూజలు



-అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు శుక్రవారం శ్రీ అమ్మవారికి విశేష పూజ నిర్వహిం చారు. వేదమంత్రముల మధ్యనాదస్వార సుస్వరాల మధ్య పూజలు నిర్వహించారు. ఈ పూజలో 280మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు. పోస్టల్ ద్వారా పూజలు 61మంది భక్తుల పేరున 2మంది పేరున పరోక్ష పూజలు నిర్వహించి వార్కి తీర్థప్రసాదములు పంపుట జరిగింది.

**శ్రీ చక్రానవర్ణార్చన లక్ష్మీహోమము:**

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా శ్రీ చక్రానవర్ణార్చన లక్ష్మీహోమం ఉదయం8.30 నుంచి మిగతా11లో





# పారిశ్రామిక విప్లవానికి నాంది

-16న సీఎం చేతుల మీదుగా ఏ.టి.సి.టైర్ల కంపెనీ ప్రారంభం -ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమర్‌నాథ్

అచ్యుతాపురం (అల్లిపురం), ఆగస్టు 12, ప్రభాతవార్త

మరో భారీ పరిశ్రమ విశాఖ జిల్లాకు రాబోతోంది అత్యంత ప్రతిష్టాత్మకమైన యకోమా టైర్ల తయారీ కర్మాగారం అచ్యుతాపురం సెజ్‌లో తన కార్య కాలపాలను ప్రారంభించడానికి సిద్ధంగా వుంది. ఈ కార్మాగారాన్ని ఈనెల 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారం భించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్,ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు, ఎలమంచిలి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి సుకుమార్ వర్మ (తేజ) తో కలిసి శుక్రవారం పరిశీలిం చారు. అలాగే కంపెనీ ఆవరణలో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటించే ప్రాంతాన్ని పరిశీలించి యాజమాన్యానికి అమర్‌నాథ్ కొన్ని సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ అత్యం త ప్రతిష్టాత్మకమైన యకోమా టైర్ల తయారీ కర్మాగారం విశాఖకు రావటం వలన ఈ ప్రాంతానికి ఎంతో ప్రయో జనం చేకూరుతుందని అన్నారు. వ్యవ సాయం, మైనింగ్ తదితర రంగాల్లో ఉపయోగించే వాహనాలకు అనువైన టైర్లను ఇక్కడ తయారు చేయనున్నారని మిగతా11లో




# తెలుగుదేశంలో ఆగస్టు అలజడి!

**బాబుతో పాటు, ఆయన భజన బృందానికి ఒకటే ఆందోళన**

**వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త



ఆగస్టు వచ్చిందంటే చాలు టీడీపీ నేత చంద్రబాబునాయుడుకు, ఆయన అనుచర బృందానికి ఒకటే అలజడి, ఆందోళన, ఆయన కొడుకు లోకేష్, ఇతర నారా కుటుంబ భజన సంఘం సభ్యులకు 27 సంవత్సరాల నాటి ఘటనలే గుర్తుకొస్తున్నాయని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వివరించారు.. ఆగస్టు 15వ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ భారదేశంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఉత్సాహం ఓ పక్క మిన్నంటుతున్నాయన్నారు. అయితే... ఆగస్టుకు సంబంధించిన ఆందోళన, అలజడి మాత్రం చంద్రబాబు, ఆయన భజన బృందంలో కనిపిస్తోందన్నారు. అప్పుడు సొంత పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకి వెన్నుపోటు పొడిచి ఆయన నుంచి అధిఆకరం అడ్డుగోలుగా చంద్రబాబు గుంజుకున్న విషయం టీడీపీ నేతల కళ్లకు కనిపిసో_ుందన్నారు. చంద్రబాబు బుర్రకు పదునెంతో హైదరాబాద్ హుస్సేన్ సాగర్ సాక్షిగా వైశ్రాయ్ హోటల్ శిబిరం పర్యవసానాలు నిరూపించాయని పేర్కొన్నారు. అప్పటి నుంచి 2004 వేసవి వరకు సాగిన చంద్రబాబు విన్యాసాలు తెలుగుదేశం శ్రేణుల్లో తమ కొత్త నేత తెలివితేటలపై అచంచల విశ్వాసం నింపాయని పేర్కొన్నారు. ఇదంతా పాత కథ, విభజిత మిగతా11లో

# వీడిన జంట మృతదేహాల మిస్టరీ...!!

**అప్పుల బాధతోనే స్నేహితుల ఆత్మహత్య...! -పోలీసుల ప్రాథమిక విచారణలో నిర్ధారణ...?**



విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖ సాగరతీరాన కలకలం రేపిన జంట మృతదేహాల మిస్టరీని పోలీసులు ప్రాథమిక విచారణలో ఛేదించారు. ఈనెల 11న రుషికొండ తీరానికి ఓ యువకుడి మృతదేహం కొట్టుకువచ్చిన సంఘటన మరువకముందే శుక్రవారం తెల్లవారు జామున తిమ్మాపురం తీరానికి ఓ యువతి మృతదేహం కొట్టుకువచ్చింది. యువతీ యువకుల మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకు రావడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా వేర్వేరు సాగరతీరాల్లో కొట్టుకువచ్చిన యువతీ, యువకులు స్నేహితులుగా పోలీసులు గుర్తించినట్టు తెలుస్తోందివ. అప్పుల బాధతోనే స్నేహితులిద్దరు ఆత్మహత్య చేసుకున్నట్టు విచారణలో బయటపడినట్టు తెలుస్తుంది. అయితే వీరిద్దరి మధ్య స్నేహం ఎలా కుదిరింది..? వీళ్ల అప్పులకు గల కారణాలు ఏంటి? నిజంగానే అప్పులబాధతోనే ఆత్మహత్య చేసుకున్నారా..? లేదా ఇతర కారణాలు ఉన్నాయా? అది కాకపోతే ఏవైనా వీరిద్దరిని హత్య చేసి ఉంటారా....? అనే ప్రశ్నలు తెలెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే నంద్యాల ప్రాంతానికి చెందిన వెంకట్ రెడ్డి అనే 30 ఏళ్ల యువకుడు చదువు నిమిత్తం 4 సం.ల క్రితం విశాఖ వచ్చాడు. అనంతర కాలంలో అతడికి వారి కుటుంబానికి ఎలాంటి సంబంధాలు లేవని తెలుస్తుంది. ఉన్నత విద య అభ్యసించడంలో భాగంగా నగరానికి వచ్చిన అతడు శుక్రవారం ఉదయం ఋషికొండ వద్ద సముద్ర తీరాన శవమై తేలాడు. ఇతడు మృతికి గల కారణాలు ఏమిటన్న విషయమై పోలీసులు ఆరా తీస్తున్నారా. ఇదిలా ఉండగా విజయనగరం జిల్లా అల్లూరి ప్రాంతానికి చెందిన దివ్య (23) అనే యువతి ఋషికొండ వద్ద గల ఓ హాస్టల్లో ఉంటూ సివిల్ సర్వీసెస్‌కి ప్రిపేర్ అవుతోంది. అయితే ఆ యువతి మృతదేహం కూడా ఒడ్డుకు కొట్టుకు వచ్చి ఆ తర్వాత లోనికి కొట్టుకుపోయింది. అలా కొట్టుకుపోయిన మృతదేహం మళ్లీ తిమ్మాపురం తీరానికి చేరింది. ఒ

ఏసారి రెండు మృతదేహాలు ఒడ్డుకు కొట్టుకు రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ యువతి యువకుని మధ్య ఏమైనా సంబంధాలు ఉన్నాయా? వీరిద్దరి మరణానికి కారణం ఏమై ఉంటుంది అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టగా వీళ్లిద్దరూ స్నేహితులుగా ప్రాథమికంగా నిర్ధారించినట్టు తెలుస్తోంది. అంతే కాకుండా అప్పుల బాధతోనే స్నేహితులిద్దరు ఆత్మహత్య చేసుకొన్నట్టు పోలీసులు దర్యాప్తులో తేల్చినట్టు తెలుస్తుంది. దీంతో జంట మృతదేహాల మిస్టరీ వీడినప్పటికీ పూర్తి స్థాయిలో దర్యాప్తు జరగాల్సి ఉంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

# 'నార సంచులకు' రాఖీలు కట్టిన మహిళా ఉద్యోగులు

**జీవీఎంసీలో వినూత్న కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ**







విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

జీవీఎంసీలో 'నార సంచులకు' మహిళా ఉద్యోగులు రాఖీలు కట్టి పర్యావరణహితపరంగా వినూత్న ప్రచారాన్ని చేయడం అభినందనీయమని కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ మహిళా అధికారులు, ఉద్యోగులు ఏర్పాటు చేసిన 'జూట్ బ్యాగ్ బంధన్' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ వినూత్న కార్యక్రమంలో కమిషనర్ లక్ష్మీశ మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నుంచి విశాఖ నగరానికి విముక్తి కలిగించేందుకు పర్యావరణ మార్పు దిశగా పయనిస్తున్న నగర ప్రజలను జీవీఎంసీ అభినందిస్తున్నదని మిగతా11లో

# డ్రంక్ అండ్ డ్రైవర్లపై కొరడా...!




**మందు కొట్టి బళ్లు నడిపిన 11 మందికి జైలు**

**ఆనందపురం, భీమిలీ పీఎస్‌ల పరిధిలో స్పెషల్ డ్రైవ్**

**రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయమంటున్న ట్రాఫిక్ పోలీసులు**

## ఆజాద్‌కి అమృత్ మహోత్సవల హార్ ఘర్ పే

# తిరంగా ర్యాలీలో పాల్గొన్న ముత్తంశెట్టి

భీమిలీ, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఆజాద్‌కి అమృత్ మహోత్సవాల హార్ గర్ పే తిరంగా కార్యక్రమం శుక్రవారం విశాఖ జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులైన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ తగరపువలస లో భారీ జాతీయ జెండా చేతబూని బంతాట మైదానం నుంచి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు నవ భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం కి పూలమాలలు వేసి భారత్ మాతా కీ జై జై హింద్ నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశం కి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఎంతో మంది అమరవీరుల త్యాగానికి మిగతా11లో



# సబ్బవరంలో కెమెరాకు చిక్కిన పులి

**భయాందోళనలో స్థానిక ప్రాంతీయులు**



విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

ప్రజలను భయాందోళనకు గురిచేస్తూ ఫారెస్ట్ సిబ్బందిని ముప్పుతిప్పలు పెడుతున్న బెంగాల్ టైగర్ బోనులోకి చిక్కకపోయినా, కెమెరాకు చిక్కింది. సబ్బవరం మండలం సాయిరాంనగర్ కాలనీ గురువారం రాత్రి గేదె కళేబరం వద్దకు వచ్చి అటు ఇటు చూసి దానిని దూరంగా పులి లాక్కెళ్లిన దృశ్యం ఫారెస్ట్ సిబ్బంది ఏర్పాటు చేసిన కెమేరాలో రికార్డు మిగతా11లో



# నేటి నుంచి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ మేళా

**ఆర్కేబీచ్‌లో 15వ తేదీ వరకు నిర్వహణ -ప్లాస్టిక్ రహిత నగరంగా మహా విశాఖను తీర్చిదిద్దడమే లక్ష్యం : మేయర్ గొలగాని, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ వెల్లడి**

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

ప్లాస్టిక్ రహిత నగరంగా మహా విశాఖను తీర్చిదిద్దుకుందామని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ జి.లక్ష్మీశ నగర ప్రజలకు మిగతా11లో

# ఫ్రూట్ దోపిడి ...

**నింగిలోకి ధరలు ... డజను అరటి పండ్లు రూ.100, ఏప్రిల్, దానిమ్మ మరింత ప్రియం .. రోజూ కోట్లలో వ్యాపారాలు ... చోద్యం చూస్తున్న జిల్లా అధికార గణం ..**



జ్ఞానాపురం, ఆగస్టు 11, ప్రభాతవార్త

ఫ్రూట్స్ దోపిడితో భక్తులు విలవిలలాడుతున్నారు. ఫ్రూట్ మార్కెట్ దోపిడికి అడ్డుకట్ట పడటం లేదు. ఫ్రూట్ మార్కెట్‌లపై ఎలాంటి నియం త్రణ లేకపోవడంతో పండ్ల వ్యాపారాలు రోజుకో దర చెబుతూమిగతా11లో

# రంగు మారిన తీరం



**రాత్రికి రాత్రే నల్లరంగుకు మారిన ఇసుక -ఆందోళనలో సందర్శకులు**

విశాఖపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త

విశాఖ పేరు చెబితే వెంటనే గుర్తుకు వచ్చేది ఆర్కేబీచ్. పర్యాటకులను మొట్టమొదట ఆకర్షించేది విశాఖ బీచ్. ఇక్కడ ఎప్పుడూ బంగారంలా మెరిసిపోయే ఆర్కేబీచ్‌లోని ఇసుక ఒక్కసారిగా నల్లగా మారి పోయింది. బంగారంలా నిగనిగలాడే ఇసుక ఒక్కసారిగా నల్లగా కనిపించడంతో సందర్శకులు ఆందోళనకు గురయ్యారు. విశాఖ బీచ్ అభిమానులకు ఇది షాకే. ఆర్కే బీచ్‌లో ఇసుక ఇలా నల్లగా మారడాన్ని ఎప్పుడూ చూడని స్థానికులు ఆ ఇసుకపై కాలు పెట్టేందుకు కూడా భయపడుతున్నారు. ఇసుక ఇలా నల్లగా మారడాన్ని తాము ఇప్పటి వరకు చూడలేదని స్థానికులు పేర్కొన్నారు. ఈ మార్పును చూసి సందర్శకులు కూడా ఆందోళన చెందారు. ఇసుక అలా ఎందుకు మారిందోనని భయంతో అటు వైపు ఎవరూ అడుగు కూడా పెట్టలేదు. ఇలా ఎన్నడూ జరగలేదని స్థానికులు మిగతా11లో

## ఘనంగా జాతీయగ్రంథాలయ దినోత్సవం



నక్కపల్లి, ఆగష్టు 12 ప్రభాతవార్త

గ్రంధాలయ పితామహుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్ఆర్ రంగ నాథన్ జయంతి వేడు కలున క్కపల్లి మండల ంలో ఘనంగా జరిగాయి. లైబ్రేరి యన్ ఇంచార్జి జి గోవిందేశ్వ రరావుఅధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముం దుగాన క్కపల్లి పంచాయితీ ఉపాధ్య క్షులువీసం అచ్చిరా జు రంగనాథన్ చిత్రపటానికి పూల మాలవేసి జ్యోతిప్రజ్వలన చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంధాలయ పితామహుడు రంగనాథన్ జయంతిరోజుప్రతిఏటా ఆగష్టు12న గ్రంధాలయదినోత్స వంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన పుస్తక భాం డాగారం గ్రంధాలయం అన్నారు. ఈకార్యక్రమంలో బిఎస్హాకీ కార్యదర్శి కొల్నాటితాతాజీ, కనకరాజు, రంజిత్విద్యార్థులు పాల్గొన్నారు.

## గోదాదేవి అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేకపూజలు



నక్కపల్లి, ఆగష్టు 12 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మం డలం ఉపమాకగ్రామంలో గరు డాద్రి పర్వతంపై వేంచేసి ఉన్నశ్రీకల్కి వేంకటే శ్వరస్వా మివారి ఆలయంలో శ్రావణ మాసం మూడవ శుక్రవారం జంద్యాలపౌర్ణమి రాఖీపౌర్ణిమ ఉత్స వం సంధర్భంగా ఉదయం గోదాదేవి అమ్మవారిమూల విరా ట్‌కు ఉత్స వమూర్తులకు ఆలయ అర్చకులు నూతనవస్త్ర అలంకరణలుచేసారు. సాయంత్రం గోదాదేవి అమ్మవారి ఉత్స వమూర్తులను రాజాధిరాజ వాహనంలోవేంచేపుచేసి గ్రామతిరువీదిసేవ నిర్వహించడం జరుగుతుంది. అనంతరం అండాళ్అమ్మవారి మూలవిరాట్ సన్నిదిలో శ్రీలక్ష్మీసహస్ర అష్టోత్తర శతనామార్చనకుంకుమార్చన ప్రత్యేకప్రసాదవితరణ తీర్ధగోష్టి ప్రసాద వినియోగం జరుగుతుంది.

## అడ్డురోడ్డు తిమ్మాపురంలో 17న మెగా జాబ్ మేళా



నక్కపల్లి, ఆగష్టు 12 ప్రభాతవార్త

ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఆదేశాల మేరకు పాయ కరావుపేట నియో జకవర్గం అడ్డురోడ్డు తిమ్మాపురం గ్రామంలో ఈనెల 17న ఎస్వీఎస్ డిగ్రీకళాశాల నం దు మెగాజాబ్‌మేళా నిర్వ హిస్తున్నారు. ఈజా బ్‌మే ళాకు సంభందించిన బ్రౌచ ర్‌ను స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆవిష్కరిం చారు. ఈజాబ్‌మేళాకు హాజ రు కానున్న అభ్యర్థులు 10వతరగతి. ఇంట ర్మీడి యట్, డిప్లొమా, డిగ్రీ, పీజి, ఉత్తీర్ణత సాధించిన18ఏళ్ళు నిండి 40ఏళ్ళలోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. ఈజాబ్‌మేళాకు బహుళజాతి కంపెనీలైన కియామోటార్స్ అరబిందో ఫార్మా అపోలో ఫార్మసి, మెడ్‌ప్లస్ ఫార్మసి ఫ్లిప్‌కార్టు ఎస్‌బిఐ జియో టెక్నాలజీస్ సినర్జిస్‌కాస్టింగ్ వంటి 16కంపెనీలు హాజరై అర్హత కలిగిన అభ్యర్ధులను ఎంపిక చేస్తారని వివరించారు. ఎంపికైన అభ్యర్ధులు 10వేలనుండి 30వేలవరకూ జీతం పొందవచ్చునన్నారు. ఈజాబ్‌మే ళాకు హాజరుకానున్న అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు ఆధార్, పాస్ సర్టిఫికేట్లు జెరాక్సు కాపీలతో ఉదయం 10గంటలకు హాజరుకా వాలన్నారు. మరిన్ని వివరాలకు 9492429425, 6300793328 నెంబర్లను సంప్రదించాలన్నారు

## మహాత్మునికి ఘన నివాళి

### - వేంపాడులో ర్యాలీ



నక్కపల్లి, ఆగస్టు11, ప్రభాతవార్త:

ఆజాద్ కా అమృత్ మహోత్స వంలో భాగంగా మండలంలోని వేంపాడులో హర్‌ఘర్ తరంగా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో సర్పంచ్ ఏడిద నూకరత్నం, సిఐటియు అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, హెచ్ఎం కోడి శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం.శ్రీనివాసరావుల సారధ్యంలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ముందుగా మహాత్ముని విగ్రహానికి జిల్లా పంచాయితీ అధికారి శిరీషారాణి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. పలువురు గ్రామపెద్దలు, సచివాలయ సిబ్బంది నవ్య తదితరులు ఉన్నారు.

## మంత్రి గుడివాడను కలసిన మత్స్యకార నాయకులు



ఎస్.రాయవరం, ఆగస్టు11, ప్రభాతవార్త:

మండలానికి వచ్చిన రాష్ట్ర పరిశ్రమల శాఖామాత్యులు గుడివాడ అమర్‌నాథ్‌ను ఏప మత్స్యకార నాయకులు కంబాల అమ్మోరయ్య, గురువారం కలసి సత్కరిం చారు. మండలంలోని పెట్టుగోళ్ళపల్లి వచ్చి న ఆయన్ను మత్స్యకార నాయకులు కలసి వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళా ్ళరు. వీరితోపాటు మంత్రిని కలసిన వారిలో పార్టీ జిల్లా నాయకులు బొలిశెట్టి గోవిందు, కొణతాల శ్రీనుతోపాటు చోడిపల్లి గోవిందు, మైలపల్లి అప్పలరాజు, రమణ, రాజేష్‌లు ఉన్నారు.

## ఆకట్టుకుట్టు విద్యార్థుల ర్యాలీ



నక్కపల్లి, ఆగస్టు11, ప్రభాతవార్త:

ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బాలికల ఉన్నత పాఠశాల, వేంపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్వ తంత్ర్యం వచ్చి 75 సంవత్స రాలు పూర్తవుతున్న సందర్భంగా హెచ్ఎం కోట్ని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలోని విద్యార్థులు 75 సంఖ్య నమునాగా వల యంగా ఏర్పడిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఇదిలా ఉండగా ఎండిఓ డివిడి ప్రసాద్ ఆధ్వ ర్యంలో విద్యార్థినీలు హెచ్.ఎం బి.పుష్యరాగం సారధ్యంలో హర్‌ఘర్ తరంగా ర్యాలీలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యోగ పోటీల్లో చోడవరానికి పతకాల పంట



చోడవరం, ఆగస్టు 12, ప్రభాతవార్త

జాతీయ స్థాయి యోగ ఆన్‌లైన్ పోటీల్లో చోడవరం విద్యార్థులు పతకాలు పంట పండించారు. జూలై 29, 30, 31తేదీల్లో కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు శివజ్యోతి యోగ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి యోగ ఆన్‌లైన్ పోటీల్లో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం గురువు పుల్లేటి సతీష్ వద్ద యోగ విద్యను అభ్యసిస్తున్న వివిధ వయసు విభాగంలో 15 మంది విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి సర్టిఫికెట్స్ మెమెంటోస్ కొరియర్ ద్వారా పొందారని యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. అలాగే 50 నుంచి 60సంవత్స రాల వయసులో వారిలో పోటీల్లో పాల్గొని యోగ కేంద్ర యోగ టీచర్ బోగవిల్లి గణేష్ ప్రథమ స్థానం చిన్న పిల్లల డాక్టర్ రేపాక వెంకట బంగారు కృష్ణ ద్వితీయ స్థానం సాధించి చోడవరానికి జాతీయస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని సతీష్ తెలిపారు. ఈ విజేతలను యోగ కేంద్రం గౌరవ అధ్యక్షులు పప్పల రమణమూర్తి యోగ కేంద్రం చైర్మన్ పసుమర్తి అశోక్ వాసవిక్లబ్ చైర్మన్ పూసర్ల సతీష్ ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ చోడవరం ప్రముఖులు ప్రజలు అభినందించారు.

## భూముల పరిహారానికై చర్చ

### - సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతా -ఆర్డీఓ భవానీ శంకర్





నక్కపల్లి, ఆగస్టు11, ప్రభాతవార్త:

పిసిపిఐఆర్ భూ సేకరణలో భాగంగా మండలంలో ఏపిఐఐసి ద్వారా సేకరించిన భూ సేకరణకు సంబంధించి ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ విషయమై నర్సీపట్నం ఆర్డీఓ భవానీ శంకర్ గురువారం రైతులతో సమావేశమయ్యారు. రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, వేంపాడు, డి.ఎల్.పురం గ్రామానికి చెందిన రైతులు అమలాపురం శివారు మూలపర్ర వద్ద జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో భూములు ఇచ్చిన రైతులకు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ ద్వారా ఎంత పరిహారం చెల్లిస్తున్నామనేది తహశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్డీఓ భవానీ శంకర్ రైతులకు వివరించారు. ఆ సమయంలో రైతులు, రైతు సంఘం నాయకులు ఎం. అప్పలరాజు, గింజాల వెంకటరమణ, సర్పంచ్ పి.శంకరరావు, ఉపసర్పంచ్ గంటా నర్సి ంగరావు, సూరకాసుల అప్పారావు, గోవిందు తదితరులు ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. భూ సేకరణ సందర ్భంగా జిరాయితీ భూములకు 18 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించారు. కానీ ఆనాటి అధికారులు 2013 భూ సేకరణ చట్టం అమలుచేసి నిర్వాసితులకు, పేదలకు రైతులను ఆదుకుంటామని, ప్యాకేజీ చెల్లిస్తామని హామీ ఇచ్చారని, అవార్డు కూడా విడుదల చేశారని, నేటికి 6 సంవత్స రాలు అవుతున్నా పూర్తిస్థాయిలో ఆదుకోలేదని, భూ సేకరణ చట్టం ప్రకారం 18 సంవత్స రాలు నిండిన ప్రతీ ఒక్కరికి 25లక్షలు ప్యాకేజీల ఇవ్వాలని, చెట్లకు , డిఫారం స్థలాల్లో ఇళ్లుకట్టుకునే వారికి పరిహారం ఇవ్వాలని ఇలా ఇళ్లు కోల్పోయిన వారందరికీ 10 సెంట్లు భూమి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పరిశీలించిన ఆయన న్యాయం చేస్తామని, జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెలతామని చెప్పారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సీతామహాలక్ష్మి, ఆర్.ఐ శ్రీపాద ప్రసాద్, విఆర్వో తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాజుకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్



చోడవరం, ఆగస్టు 12, ప్రభాతవార్త

చోడవరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ ఎస్‌రాజుకు బ్రహ్మకుమారీస్ రక్షాబంధన్ సందర్భంగా రాఖీ కట్టారు. ఈ సంద ర్భంగా రాజు కు కట్టిన బ్రహ్మకు మారీ స్ ధ్యాన మందిరాన్ని గుర్తు చేసుకు న్నారు. భగవంతుడు మీకు ఆయురా రోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని బ్రహ ్మకుమారీస్ భగవంతున్ని ప్రార్థించారు.

## ఆర్‌బీకేలో రైతులకు అవగాహన



చోడవరం, ఆగస్టు 12, ప్రభాతవార్త

చోడవరం రెండో రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ ఉద్యాన సహా యకులకు సూక్ష్మ సేద్యం పరికరాలు మరియు రాయితీ అనే అంశాలపై అవగాహన మరియు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. కార ్యక్రమంలో జిల్లా సూక్ష్మ నీటి పారుదల ప్రాజెక్టు డైరెక్టర్ జీవీలక్ష్మీ మాట్లాడుతూ ఈ సీజన్ నుంచి అర్హత మరియు ఆసక్తి కలిగిన ప్రతి రైతుకు సూ క్ష ్మ సేద్యం పరికరాలు అందేలా చూడాలని ఈ విషయాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు చేరవేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఎస్వీగణేష్ వ్యవసాయ విస్తరణాధికారి కిరణ్, మైక్రో ఇరిగేషన్ ఇంజినీర్ విద్యాసాగర్, మైక్రో ఇరిగేషన్ వ్యవసాయాధికారి సతీష్, చోడవరం డివిజన్ సహాయ సంచాలకులు వీ.రవీంద్రనాద్, మరియు గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేతోనే భూసంరక్షణ

### ప్రభుత్వ సలహాదారు అజయ్‌కలాం



కశింకోట, ఆగష్టు 12, ప్రభాతవార్త

సమగ్ర భూసర్వేతోనే రైతులకు హూసంరోణ అని ప్రభుత్వ సలహాదారు అజ య్ కలాం అన్నారు. శుక్ర వారం కశింకోట మండలం లోని తేగాడ గ్రామంలో పర్యటించారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా అజయకలాం రైతులతో మాట్లాడుతూ రైతులకు భూహక్కు పత్రం సక్రమంగా ఉన్నదాల లేదా ఒక వేళ హూమి ఉండి కూడా రికార్డులలో నమోదు కాలేదా వంటి సమస్యలు ఉంటే రైతులు రెవెన్యూ అధికారులకు తెలియపరచాలన్నారు. ఈ సంధర్భంగా రైతులు తమ సమస్యలను వ్యక్త పరిచారు. అందెకు రెవెన్యూ అధికారులు సమాదానం ఇస్తూ గ్రామలలో భూసమస్యలు ఉన్నాయని వాటిని డ్రోన్ కెమెరాల ద్వారా సర్వే చేయించి సమస్యలు పరిస్కారానికి కృషి చేస్తున్నమని తెలిపారు. ఇప్పటికే ప్రక్క గ్రామామైన పేరాంటాలపాలెంలో 40 ఎకరాలు భూమిని సర్వే చేయించి రైతులకు అప్పగించామని రెవెన్యూ అధికారులు తెలిపారు. భూసర్వేపై ప్రభుత ్వ సలహాదారుని విలేఖరులు ప్రశ్నించగా సమగ్ర భూసర్వేలో ఉత్తరాంధ్ర ముందంజలో ఉందని తెలిపారు. కర్నూలు, గుంటూరు బాగా వెనకబడి ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం చేయిస్తున్న సమగ్ర భూసర్వే వలన రైతులకు ఎంతో మేలని చెప్పారు. ఈ సర్వేల వలన ఎక్కడా భూకబ్జాలకు తావు లేకుండా భూమి యొక్క యజమాని పేరే ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టరు కల్పనాకుమారి, అనకాపల్లి ఆర్డీఓ ఎ.చిన్నికృష్ణ, తహశీల్దారు బి.సుధాకర్, స్థానిక సర్పంచ్ నీటిపల్లి లక్ష్మి, ఎంపీటిసీలు పాల్గొన్నారు.

## నేడు త్రివర్ణ పతాకాలతో భారీ బైకు ర్యాలీ

గాజువాక, ఆగస్టు12, ప్రభాతవార్త.

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆజాద్ అమృత మహోత్స వంలో భా గంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ నగర వైసీపీ ప్రధానకార్యదర్శి శరగ ౦డం పత్నీరావు ఆధ్వర్యంలో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్స రాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రతీ ఇంటి పై జాతీయ జెండాను ఎగరువేయాలని దీనిలో భాగంగానే జీవీఎంసీ 60వ వార్డు అశోక్‌నగర్ నుండి 13వ తేదీ శనివారం మధ్యాహ్నం 3గంటలకు దేశ భక్తిని చాటి త్రివర్ణ పతాకాలతో బైకు ర్యాలీ ఏడు వార్డుల్లో నిర్వహించబడుతుందని పత్నీరావు తెలిపారు. కావున వార్డుల్లో కార్పొరేటర్లతో పాటూ వార్డు అధ్యక్షులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అందరూ కలిసి అశోక్‌నగర్ వేపచెట్టు కూడలి వద ్దకు చేరుకొని ఈ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సందడిగా రాఖీ పూర్ణిమ




గాజువాక, ఆగస్టు12, ప్రభాతవార్త.

రాఖీ పౌర్ణమి సంబరాలు శుక్ర వారం పారిశ్రామిక ప్రాంతంలో ఎంతో సందడి వాతవారణంలో జరిగాయి. కొత్త బట్టలు ధరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ తమ సోదరుడులకు రాఖీలను కట్టేందుకు ఆడపడు



చులు చలాకీగా సన్నద్దమ య్యారు. గాజువాక బీజెపి కార్యాలయంలో గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావుకు పార్టీ మహిళలు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో భువనేశ్వరి, పుష్పలత, పద్మ గీతాసింగ్, నాగేశ్వరరావు, సావిత్రి, భారతి తదితరులు పాల్గొన్నారు.

అలాగే 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డికి స్థానిక మహిళలు వచ్చి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. బ్రహ్మకుమారీస్ శశి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి యొక్క సత్యమైన అర్థం ఆ పరమాత్మునితో మన బుద్దిని జోడించి ఉండడమే ఆయనకు రక్షణకుపాత్రులు అవడము అని వివరించారు.

## భారత డైనమిక్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆజాద్‌కా అమృత మహోత్సవం

### ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి





గాజువాక, ఆగస్టు12, ప్రభాతవార్త.

జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి కణితి గాంధీ బొమ్మ సెంటర్‌లో స్వాతంత్రం వచ్చి 75వసంతాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఆజాద్‌క అమృత మహోత్స వం కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచనల మేరకు భారత డైనమిక్స్ లిమిటడ్ సంస్థల ప్రతినిధుల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, భారత్ డైనమిక్స్ జనరల్ మేనేజర్ ఎస్‌వీ కామేశ్వర్‌ల చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 13,14,15తేదీలలో ప్రతి ఇంటి మీదు జాతీయ జెండా ఎగరువేయాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్ టీం, 87వ వార్డు వైసీపీ ఇంచార్జి కోమటి శ్రీనివాసరావు, నాయకులు ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవింద్, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, ఎన్నెటి రమణ, ప్రగడ శ్రీనివాస్, మడిస రాజు, మార్పుశేషు, శిరపు పాపారావు, జె.ఈశ్వరరావు, గోనప సన్యాసినాయుడు, ప్రగడ శంకర్‌రావు, బొడ్డ సన్యాసిరావు, బొడ్డ వెంకటసూరి తదితరులు పాల్గొన్నారు.

## లంకా గ్రౌండ్‌లో శ్రీలక్ష్మి కుబేర యాగం ఏర్పాట్లను పరిశీలించిన కెఎన్ఆర్



గాజువాక, ఆగస్టు12, ప్రభాతవార్త.

గాజువాక లంకా మైదానంలో ఈనెల 13నుండి 15వ తేదీ వరుకు మూడు రోజుల పాటూ ఏపీ సాధు పరిషత్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి కుబేర యాగం పూజలు జరగనున్నాయి. ఆ యొక్క ఏర్పాట్లను నిర్వాహకులు భగవాన్ శ్రీనివాసరావు సారధ్యంలో బీజెపి గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సి ంగరావు పరిశీలించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ 108హోమ గుండాలతో వేద పండితులచే శ్రీలక్ష్మి కుభేర యాగం శ్రీశివ పార్వతుల కళ్యాణం మూడు రోజుల పాటూ నిర్వహించి ప్రతీ రోజు మధ్యాహ్నం అన్నసమారాధన చేస్తున్న నిరా ్వహకులను అభినందిస్తూ భక్తులందరూ పూజల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకర్‌రావు, నాగేశ్వరరావు, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఇభోనంగి రేషన్ డీలర్‌పై 6ఏ కేసు నమోదు



పరవాడ, ఆగష్టు12, ప్రభాతవార్త

రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కేసులు నమెదు చేస్తామని డిఎస్‌ఓ శివప్రసాద్ అన్నారు. ఉక్రవారం మండలంలో గల ఇభోనంగి రేషన్ డిపోను అకస్మికంగా తనిఖి చేసారు. ఈతనిఖీల్లో రేషన డిపోలో బియ్యం, పంచదార నిల్వలు సరుఖులు అమ్మినవాటికి ఉన్నవాటికి వ్యత్యాసం ఉండడంతో డీలర్ పై 6ఏ కేసు నమెదు చేసారు. తనిఖీల్లో డిఎస్‌ఓ వెంట ఆర్ఐ శ్రీలేఖ, విఆర్ఓ గౌరి తదితరులు ఉన్నారు.

## జానకయ్యపేటలో స్వచ్ఛ సంకల్ప ర్యాలీ



నక్కపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త:

మండలంలోని జానకయ ్యపేట, సి.హెచ్.ఎల్.పురం సచివాలయ పరిధిలో జగనన్న స్వచ్ఛ సంకల్ప ర్యాలీని శుక్రవారం పెద్దఎత్తున నిర్వహించారు. గ్రామంలోని వీధు ల్లో ఉన్న చెత్తను తొలగించే విధంగా తడి, పొడి చెత్తను వేరుచేసేటట్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కడా చెత్తలేకుండా ప్రతీ ఒక్కరూ పంచాయితీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈర్యాలీలో భాగంగా జానకయ్యపేట సచివాలయ పరిధిలో నిర్మాణమవుతున్న గృహ నిర్మాణాలు, లేఅవుట్లను పరిశీలించారు. లబ్దిదారులకు సకాలంలో గృహాలు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించారు. అనంతరం సి.హెచ్.ఎల్.పురంలో సర్పంచ్ భర్త కర్రి రాజుబాబు ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్ మహోత్స వంలో భాగంగా హర్‌ఘర్ తరంగా ర్యాలీని నిర్వహించారు. ముందుగా సి.హెచ్.ఎల్.పురంలో వ్యాక్సి నేషన్ సెంటర్‌ను పరిశీలించారు. ప్రతీ ఒక్కరూ స్వతంత్ర దినోత్సవ ఫలాలను పొందాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సీతారామరాజు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ డి.ఈ, ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ, సర్పంచ్‌లు, ఎంపిటిసి పెంకే రమణమ్మ, పంచాయితీ కార్యదర్శి, హౌసింగ్ ఏ.ఈ తదితరులు ఉన్నారు.

## జెండా పండుగకు సిద్ధమవుతున్న అధికారులు



నక్కపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త

మండలంలోని ఎండిఓ దెందు కూరి సీతారామరాజు, తహ శీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రిల ఆధ్వర్యంలో మండలంలోని ఘనంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్ర మంలో భాగంగా ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరించాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు పంచాయితీల వారీగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ జెండాలను ఎండిఓ, తహశీల్దార్‌ల చేతులమీదుగా పంచాయితీ కార్యదర్శికి అందజేశారు. శుక్రవారం మొదటి విడతగా 4వేల జెండాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ దెందుకూరి సీతారామరాజు మాట్లాడుతూ, నిబంధనలకు కట్టుబడి గ్రామాల్లో ప్రతీ ఒక్కరూ జాతీయ జెండాను ప్రతీ ఇంటిమీద ఎగురవేసే విధంగా సహకరించాలని కోరారు. పంచాయితీ కార్యదర్శులు భాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ, పంచాయితీ కార్యదర్శులు ఎం.శ్రీను, అప్పలరాజు, నర్సి ంగరావు తదితరులు ఉన్నారు.

## రైతులకు న్యాయం చేయాలి - లేకుంటే ఉద్యమం తప్పదు

### - మూలపర్రలో అఖిలపక్ష సమావేశం



నక్కపల్లి, ఆగస్టు12, ప్రభాతవార్త

మండలంలోని విశాఖ - చెన్నై కారిడార్ కోసం ఏపీఐఐసి ద్వారా ప్రభుత్వం సేకరించిన భూములకు సంబంధించిన నిర్వాసిత రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని, లేకపోతే వారిపక్షాన అఖిలపక్ష నాయకులు ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. నిర్వాసిత రైతులకోసం శుక్రవారం మండలంలోని అమలాపురం శివారు మూలపర్ర గ్రామంలో అఖిలపక్ష నాయకులు సమావేశం అయ్యారు. జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట నగేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, మండల శాఖ టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ వేంపాడు, పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. అప్పలరాజు, సర్పంచ్ పెదపూడి శంకరరావు, ఎంపిటిసి గంటా తిరుపతిరావు, గంటా నర్సి ంగరావు, తల్లా భార్గవ్, వేంపాడు ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, రోకళ్ళ శ్రీనివాసరావుతోపాటు పలువురు రైతు సంఘాల నాయకులు నిర్వాసితులకోసం చర్చించారు. తోటనగేష్ మాట్లాడుతూ, కారిడార్ నిర్వాసితుల రైతులు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం జిరాయితీ, సాగు, డి.ఫారం భూములకు సంబంధించి ఒకే విధంగా పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. కారిడార్‌లో ఇళ్లుకోలో ్ఫయిన వారికి ఒకచోటనే పునరావాసం కల్పించాలని, 18ఏళ్ళ వయసు ్స నిండిన వారందరికీ ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిహారం రైతులకు పూర్తిస్థాయిలో చెల్లించేంత వరకు అధికారులు ఎటువంటి నిర్మాణాలు గాని, పనులు గాని చేపట్టకూడదని, అలా చేస్తే ఆందోళన తప్పదని, రైతుల పక్షాన నిలబడతామని చెప్పారు. కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ, రైతుల్లో గందరగోళం సృష్టి ్ంచవద్దని, చట్టపరిధిలో పరిహారం అందజేయాలని కోరారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మాట్లాడుతూ, పరిశ్రమలకు వ్యతిరకం కాదని, కానీ రైతులకు న్యాయం చేయాలని, భూములపై ఆధారపడి బ్రతికివారని, ఈవిషయాన్ని గమనించాలని కోరారు. రైతులకు రైతుల పక్షాన ప్రభుత్వం దృష్టికి తీసుకు వెలతామని, ఈ పరిహారం విషయమై మండల పరిషత్ సమావేశంలో చర్చిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సర్పంచ్ తల్లా రోహిణి, రైతు నాయకులు రోకళ్ల గోవిందరావు, జి.గోవిందరావు, సూరకాసుల నూకరాజు, మత్స్యకార నాయకులు ఎరిపల్లి అప్పలరాజు, పారా తాతారావులు ఉన్నారు.

# ఘనంగా లక్ష్మీహోమం

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త



కోరినవరాల తీర్చేదిద్దే కొంగుబం గారంగా విరాజిల్లుతున్న బురుజు పేట, శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం జరిగిన 'శ్రావణ లక్ష్మీ పూజా కార్యక్రమం' ఘనంగా జరిగాయి. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలంతో పాటు ఈఓ శిరీషా, ట్రస్ట్ బోర్డు సభ్యులు అనురాధ, సతీష్ తదితరులు కూడా పాల్గొన్నారు. అనంతరం జరిగిన 'శ్రీచక్రానవవర్ణార్చన లక్ష్మీహోమం' కూడా దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలంతో పాటు ఈఓ శిరీషా, ట్రస్ట్ బోర్డు సభ్యులు అనురాధ, సతీష్ తదితరులు పాల్గొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వీరితో పాటు పలువురు భక్తులు కూడా పాల్గొన్నారు.

# కృష్ణా ప్రభుత్వ కళాశాలలో మహిళా ఆరోగ్యంపై అవగాహన సదస్సు



అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

డా.వివిఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మహిళా ఆరోగ్యము పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వరల్డ్ ఆఫ్ ఉమెన్ (డబ్ల్యుఓడబ్ల్యు) వారితో కలిసి సంయుక్తంగా మహిళా సాధికారత సెల్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐ.విజయబాబు మాట్లాడుతూ వరల్డ్ ఆఫ్ ఉమెన్ డబ్ల్యుడబ్ల్యు విషయాలు ఉంటాయని ఏపిపి ని ఇన్‌స్టాల్ చేసుకొని లబ్ధి పొందందని చెప్పారు. అదే విధంగా రెసోర్స్ పెరసన్ గా సుష్మ కోలమ్ ఫౌండర్ ఆఫ్ రూరల్ హెల్త్ లింక్ డబ్ల్యుడబ్ల్యు ఏపీపీ గురించి క్షుణంగా వివరించారు. ఇది ఫ్రీ యాప్ అని దాని లాభాలను వివరించారు. సెల్ కనవెర్ట్ మాట్లాడుతూ డబ్ల్యుఓడబ్ల్యు ఏపిపి ప్రముఖ్యతను కొనియాడారు. ఈకార్యక్రమంలో మహిళా అధ్యాపకులు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజయలక్ష్మి, నివేదిత, రూపవాణి, ధనలక్ష్మి, రేఖ, కుసుమ, వైస్ ప్రిన్సిపాల్ డా.శాస్త్రి, ప్రవీణ, అనురాధ, సూర్యవతి, ప్రసన్న, సుధాశ, నికిత, త్రివేణి, తేజిస్వి తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డులో మొక్కలు నాటే కార్యక్రమం

ఆరిలోవ, ఆగస్టు 12, ప్రభాతవార్త



జీవీయంసీ 10వ వార్డు పరిధిలోగల వివేకానంద పార్కు, యు.పి హెచ్.సి ప్రాంగణంలో వార్డు కార్పొరేటర్ మద్దిల రామ లక్ష్మి ఆదేశాలు మేరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ వార్డు ఇంచార్జు మద్దిల రాజశేఖర్ హాజరై ఆయన చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, కాళ్ళ అప్పారావు, కేతా సత్యనారాయణ, మద్దిల రాజేష్, బుజ్జి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

## వివాహిత మృతి

ఆరిలోవ, ఆగస్టు 12, ప్రభాతవార్త

లారీ ఢీకొని వివాహిత మృతిచెందిన ఘటన ఆరిలోవ స్టేషన్ పరిధిలోచోటుచేసుకుంది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఎస్.ఎస్.ఎన్ నగర్‌కు చెందిన బండారు పుష్పలత(28) అనే వివాహిత బుషికొండ వద్ద ఉన్న తన అన్నయ్యకు రాఖీ కట్టేందుకు స్కూటీపై వెళ్తుండగా డైయిరీ ఫారం వద్ద స్కూటీను లారీ వెనుక నుండి డీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. వెంటనే వాహనాదారులు సహాయంతో దగ్గరలో ఉన్న విమ్స్ ఆసుపత్రికి తరలించగా ఆమె మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ కేసు సీ.ఐ. ఇమ్మాన్యుయేల్‌రాజుఆధ్వర్యంలో శాంతిభద్రతల ఎస్.ఐ. సి.హెచ్. సూర్యనారాయణ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# సుబ్బలక్ష్మీనగర్లో త్రివర్ణ పతాకాల పంపిణీ

అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త



ఆజాదిక అమృత మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సూచనలుకు అనుగుణంగా స్థానిక 41వ వార్డు సుబ్బలక్ష్మి నగర్ 2వ సచివాలయం (234) సచివాలయం అడ్మిన్ కే శ్రీనివాస్, సిబ్బంది సొంత భవన యాజమానులకు అపార్ట్మెంట్ వాసులకు మన జాతీయజెండా త్రివర్ణ పతాకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ అధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, శ్రీకన్య మల్లిక్ స్థానికులు వీరితోపాటు సచివాలయం సిబ్బంది, డి సూర్య, నాయుడు, హేమంత్ ,మహిళసిబ్బంది, గోవిందమ్మ, సౌజన్య, శ్రీదేవి పాల్గొన్నారు. త్రివర్ణ పతాకానలు పంపిణీ చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, సచివాలయం సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అడ్మిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ 13, 14, 15 మూడురోజులు ప్రతి ఇంటిపైన ఆజాదిక అమృత్యోత్సవం, హర్ ఘర్ తిరంగా వైభవాన్ని చాటి చెప్పాలని కోరారు.

# హనుమంతవాకలో 31 కేజీల గంజాయి పట్టివేత

ఆరిలోవ, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఆరిలోవ స్టేషన్ పరిధిలోగల హనుమంతవాక క్రాంతినగర్‌లో 31 కెజీల గంజాయి ప్యాకెట్లును సీటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని ఆరిలోవ పోలీసులకుఅప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు పాడి దారబాబు అలియాస్ (దార 34),కొర్ర కుమారి (22) అనే ఇద్దరు గుట్టుచప్పుడు కాకుండా గంజాయి రవాణా చేస్తున్నారని సమాచారంఅందడంతో సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆరిలోవ పోలీసులతో కలిసి నిఘా పెట్టి పక్క సమాచారంతో దారబాబు ఇంట్లో సోదాలు చేశారు. ఈ సోదాల్లో 31 కెజీల గంజాయి ప్యాకెట్లు దొరకడంతో ఇద్దరిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుండి గంజాయి ప్యాకెట్లును స్వాధీనం చేసుకొనిదారబాబు, కుమారిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు.


# పర్యావరణ హితం..విత్తనాల రక్షాబంధన్

అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త



రక్షా బంధన్ అనేది ఎంతో అందమైన పండుగగా అందరూ భా విస్తారు. అన్నదమ్ములు, అక్కా చెల్లెళ్ళు కలిసి చాలా సంతోషకరమైన భావంతో ఈపండుగను జరుపుకుంటారు అయితే ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఈ రక్షాబంధన్ ను జరుపుకుంటారు. దీనినే రాఖీ పౌర్ణమి అని కూడా అంటారు. కానీ చాలా మంది ఈ ప్రతే ్యకమైన అనుబంధం గురించి ఆలోచించరు. కేవలం రాఖీ పౌర్ణమి రోజు రాఖీ అనేది కేవలం ఒక దారం మాత్రమే కాదు సోదరీసోదరుల మధ్య ఉండేటు వంటి ఎంతో గొప్ప బంధాన్ని ఈ రాఖి సూచిస్తుంది,ఇది వరకు రోజులు వేరేగా ఉండేవి రాఖీ అనేది కేవలం కొన్ని రకాల మత్రమే ఉండేది అది కూడా కేవలం దారంతో తయారు చేసిన మాత్రమే అందుబాటులో ఉండేవి కానీ ప్రస్తుతం ట్రెండ్ మొత్తం మారింది రాఖీ తయారీలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. అయితే అందులోనే ఎన్నో రకాల పాటర్న్లు డిజైన్స్, ఫ్యాబ్రిక్స్ కూడా వచ్చేశాయి. పర్యావరణ ప్రేమికులు మాత్రం కొంచం వినూత్నంగా ఆలోచి స్తున్నారు. విశాఖపట్నం మధురవాడ ప్రాంతానికి చెందిన బంగారు ఝాన్సి శుక్రవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆమె తోటలో పండిన కూరగాయల నుంచి సేకరించిన విత్తనాలతో రాఖీలను తయారు చేశారు. అతి తక్కువ స్థలంలో సేంద్రీయ విధానంలో అనేక జాతుల పండ్లు కూరగాయలు, పూలు ఔషధ మొక్కలను పండిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న బంగారు ఝాన్సి రక్షాబంధన్ వేడుకల సందర్భంగా పర్యావరణ హితమైన విత్తనాల రాఖీలను తయారు చేసి పలువురికి ఆదర్శంగా నిలస్తున్నారు.

# గండి బాబ్జికి రాఖీ కట్టిన గనగళ్ల సత్యవతి



అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

రక్షాబంధన్ సందర భ్ంగా దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జికి విశాఖ పార్లమెంట్ తెలుగు మహిళా జనరల్ సెక్రటరీ గనగళ్ల సత్యవతి శుక్రవారం రాఖీ కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈసందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ఆడపడుచులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.మీకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు అధ్యక్షులు వాసుపల్లి రాంకుమార్, సీనియర్ నాయకులు పుక్కలా అప్పన్న, సీనియర్ నాయకులు దాసన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.పీ.యూతో విద్యార్థులకు మెరుగైన అవకాశాలు

## -అడ్మిషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన మేయర్

అల్లిపురం, ఆగస్టు 12 , ప్రభాతవార్త



విద్యార్థులకు హైయిర్ ఎడ్యుకేషన్ అందించేందుకు ముందుకు వచ్చిన లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ యాజమాన్యానికి విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అభినందనలు తెలియజేశారు. నగ రంలో ఆశీలుమెట్ట జోన్-3 కార్యాల యం ఎదురుగా శుక్రవారం యూని వర్సిటీ అడ్మిషన్ కార్యాలయాన్ని ఆమెతోపాటు యూనివర్సిటీ సౌత్ హెడ్ సంజయ్ కుమార్ ముఖ్య అతిధిలుగా హాజరై ప్రారంభించారుజ ఈసందర్భంగా మేయర్ హరివెంకటకుమారి మాట్లాడుతూ సంజాబ్ లో ప్రముఖ పేరుగాంచిన లవ్లీ ప్రొఫెషనల్ విశ్వవిద్యాలయంలో చేరాలన్న ఔత్సాహిక విద్యార్థులకు జీవితంలో స్థిరపడే కోర్సులతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఇక్కడే విశాఖలో అడ్మిషన్ కార్యాలయం ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. యూనివర్సిటీ సౌత్ హెడ్ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ ఇంటర్ లో మంచి మార్కులు సాధించిన వారికి యూనివర్సిటీలో 350కోర్సులకు అడ్మిషన్లు లభిస్తాయన్నారు. ఇప్పటికే స్వదేశీతోపాటు విదేశీ విద్యార్థులు కూడా విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. 500కు పైగా ఎం ఎన్ సి కంపెనీలతో తమ సంస్థ భాగస్వాములయిందని తెలిపారు. డిప్లమా నుంచి పీహెచ్‌డి వరకు వివిధ కోర్సులు బీబీఏ, అగ్రికల్చర్, ఇండస్ట్రీ కోర్సులకు విద్యార్థుల కౌన్సిలింగ్ తో పాటు పంజాబ్ లో యూనివర్సిటీ చదువుకునేందుకు ఇక్కడే అడ్మిషన్ లభించే విధంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైజాగ్ కార్యాలయం ఇన్‌చార్జి శరత్, తేజా తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి రాఖీ కట్టిన వాసిరెడ్డి పద్మ



అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం మూడు జిల్లాల సమన్వయకర్త, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి కి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, మహిళా కమిషన్ మెంబర్ బూసి వినీత లు రాఖీ కట్టి తమ అన్నా చెల్లిల అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ పవిత్ర బంధం ఎంత కాలమైన ఇలానే వుండాలని ఆకాంక్షించారు.

# గడప గడపుకు సంక్షేమ స్వాగతం..

## 47వ వార్డు కొండవాలు ప్రాంతంలో గడపగడపకు మన ప్రభుత్వం -ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు

అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు సంజీవయ్య కోలని సచివాలయం అప్పర్ జయప్రకాష్‌నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 47వ వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరితో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భం గా కె కె రాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం అన్ని వర్గాలు ప్రజలకు తగిన భరోసా కల్పించిందని అన్నారు.




ఇంతకుముందు టీడీపీ ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు అందరూ భయంభయంతో గడిపేవారని అదే ఇప్పుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ప్రజల ముందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వెళుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, కె పి రత్నాకర్, డైరెక్టర్లు రాయుడు, శ్రీను, నూకరాజు, 47వ వార్డు నాయకులు వసంతల అప్పారావు, సుకుమార్, కె విజయ్, గార కృపారావు, రాఘవులు, కనకరాజు, రమేష్, చందు రెడ్డి, గురువోజి నరసింగ్ రాణి సీనియర్ నాయకులు షేఖ్ బాబ్జి, బి గోవింద్, హరిపట్నాయక్ కె చిన్నా, సునీల్, మల్లిక్, కోడూరి సుశీల, భాను, సన్నీ, రాజు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

పియంపాలెం, ఆగస్టు , ప్రభాతవార్త

జోన్3 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాలమేరకు 33/11కెవి పెందుర్తి సబ్‌స్టేషన్ మరమత్తుల నిమిత్తం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రకాష్ నగర్, శారదానగర్, రెల్లి కోలనీ, గాందీనగర్, పెందుర్తి జంక్షన్, పాత గవర్నెమెంట్ ప్రాంతం, నేతాజీనగర్, దగ్గువానిపాలెం పాత గ్రామం, సాయినిరంజన్ కాలనీ, అన్నపూర్ణశేఖర్ లేఅవుట్, పాత జన చైతన్య లేఅవుట్, హేపీహోమ్స్, ప్రసాద్ నగర్, రైల్వే స్టేషన్ సమీప ప్రాంతం, వెలంపేట, అనకాపల్లి రోడ్డు, కొత్తవలస రోడ్డు, రాతిచెరువు, ఆదిత్యనగర్, లక్ష్మీనగర్, ప్రగతినగర్, డిఆర్‌సీ మాల్ ప్ర ంతం, వివిఎన్ సందర్ నగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుననని వినియోగదారులు సహకరించవలసిందిగా పెందుర్తి ఏపిఈపీడిసీయల్ ఆపరేషన్ ఏఇఇ ఎస్.శ్యాంసందర్ కోరారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన కెకె రాజు



అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరి ఆరోగ్యం భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నారు. వైద్యం కోసం వెయ్యి రూపాయల పైబడిన ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ ద్వార వైద ్యం అందించేందుకు ఈ ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆ వ్యాధి ఒక వేళ ఆరోగ్యశ్రీ పరిధిలో లేకపోతే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. శుక్రవారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 21మంది లబ్ధిదారులకు సుమారు 7,64,000 రూపాయలు విలువగల చెక్కులను అందజేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, కార్పొరేటర్లు, అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, కెవిఎన్ శశికళ, నీలిరవి, ఆళ్ళ శ్రీనివాస్, పైడి రమణ, రత్నాకర్, ఆళ్ళ శ్రీనివాస్, పైడి రమణ, రత్నాకర్ బొడ్డేటి కిరణ్, కె సుశీల తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ పోలీస్ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పోలీస్ బాస్ డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డిని మంగళగిరిలోని డిజీపీ కార్యాలయంలో విశాఖ శాసనమండలి సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసారు. అనంతరం ఆయనను పూల మొక్కను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలు వారి దృష్టికి తీసుకువెళ్ళి వాటిపై చర్చించడం జరిగింది.

## ఆజాదికా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ అంబేద్కర్ గురు పాఠశాలల విశాఖపట్నం సమన్వయకర్త ఎస్.రూపావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

-(పిఎంపాలెం, ప్రభాతవార్త)





జోన్3 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆనందపురం, పద్మనాభం, మండలాల అధికారులు, ఓ అండ్ ఎమ్ సిబ్బందితో వ్యవసాయ సేవల వినియోగదారుల బ్యాంక్ ఖాతా వివరాలను సేకరించడం, లైన్ పనులకు హాజరైన సమయంలో సిబ్బంది యొక్క భద్రత, చెల్లించని సేవలను డిస్‌కనెక్షన్ చేయడంపై ఆనందపురం, పద్మనాభం మండలాల అధికారులు,ఓ అండ్ ఎమ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

(పియంపాలెం, ప్రభాతవార్త)

# ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు



అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం 80ఫీట్ రోడ్ శ్రీనివాస్ నగర్ ఆర్చ్ దగ్గర నుంచి మహారాణి పార్లర్ జంక్షన్ వరకు జీవీఎంసీ జోన్-5 యూసీడి టిఎల్ఎఫ్-1 ఆధ్వర్యంలో నిర్వహించిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా 75సంవత్సరాల స్వాతంత్ర సంబరాల్లో భాగంగా జాతీయ జెండాతో మువ్వన్నెల జెండాలతో డ్వాక్రా సంఘాల మహిళలుతో నిర్వహించిన భారీ ర్యాలీలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాతీయ జెండాలు పట్టుకొని ర్యాలీలో పాల్గొని దేశభక్తిని చాటారని ప్రతి ఒక్కరు దేశభక్తి జాతీయ భావం, అలవర్చుకోవాలని సమాజ సేవ చేస్తే దేశానికి సేవ చేసినట్లేనని, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మువ్వన్నెల పతాక రెపరెపలతో జాతీయ పండుగను ఘనంగా జరుపుకోవాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, యుసిడి పిడి పాపునాయుడు, జోనల్ కమిషనర్ ఆర్ జి వి కృష్ణ, కార్పొరేటర్లు పి ఉషశ్రీ, ఆళ్ల లీలావతి శ్రీనివాస్, శశికళ, 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, ఏపిడి పద్మావతి, సిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# గీతం స్మార్ట్ ఐడియాథాన్ -2022 విజేత ఫీట్ వింగ్స్




రుషికొండ, ఆగస్టు 12, ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో నూతన ఆలో చనలను ప్రోత్సహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) స్మార్ట్ అప్ ఇండియా ఇన్వెస్ట్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న స్మార్ట్ ఐడియాథాన్-2022 పాటోల ఫైనల్స్ లో బీహార్ కు చెందిన నేతాజీ సుభాష్ యూనివర్సిటీ ఫీట్ వింగ్స్ జట్టు విజేతగా నిలిచి రెండు లక్షల రూపాయల నగదు బహుమతిని అందుకుంది. మధుమేహ వ్యాధి గ్రస్తులలో కాలి అల్సర్ లు నివారించడానికి ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) ద్వారా పరిష్కారం చూపుతూ ఫీట్ వింగ్స్ స్టార్టప్ ను నెలకొల్పిన అనిమేష్‌కుమార్, హీతిక్ జైస్వాల్‌లకు నిర్వహకులు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో బహుమతి మొత్తాన్ని అందజేశారు. బదిరుల కోసం మద్రాస్ క్రిస్టియన్ కళాశాల విద్యార్థులు కార్తిక్ జ్యోతి మోతీష్ రూపొందించిన అలిట్రిజ్ అనే పరికర తయారీ సంస్థ ద్వితీయ స్థానంలో నిలిచి లక్ష రూపాయలు నగదు బహుమతిని అందుకుంది. తమిళనాడులోని శరణాథన్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినిలు, అమృత లక్ష్మి, కరోలిన్ మేరీ రూపొందించిన వీల్‌చైర్ ఆలోచనలకు ప్రవీణ్‌కుమార్, నబీల్ రూపొందించిన డెక్స్ట్రోవేర్ అనే ఆరోగ్య పరికరానికి స్వర్గీయ లెబెన్ జాన్సన్ పీపుల్స్ ఛాయిస్ అవార్డు లభించింది. ఐఐటి గౌహతి విద్యార్థులు కె ఫృద్వీ, హరిహంత్ సింఘి దృష్టి లోపం ఉన్నవారి కోసం రూపొందించిన బ్రెయిలీ ప్రింటర్ కు ఉత్తమ బిజినెస్ ఐడియా అవార్డు అందజేశారు.ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అమెరికాకు చెందిన నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ అంతర్జాతీయ డైరెక్టర్ ప్రొఫెసర్ గ్రెగ్ కొలియర్, సెంటర్ ఫర్ ఎమర్జింగ్ మార్కెట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రవి రామమూర్తి స్టార్టప్ ఇండియా మేనేజర్ డాక్టర్ సురభీ గుప్తా, స్టోన్ సోప్ సహ వ్యవస్థాపకురాలు మాలినీ పరమార్,స్టార్టప్ ఇకో సిస్టమ్ ఉపాధ్యక్షురాలు పోటీలలో విజేతలకు నగదుబహుమతితో పాటు అమెరికాలోని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ సెంటర్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఎడ్యుకేషన్ మరియు సెంటర్ ఫర్ ఎమర్జింగ్ మార్కెట్ నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీలో జరిగే ప్రత్యేక శిక్షణకు పంపడం జరుగుతుందని గీతం వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా పి పప్పు తెలిపారు.విజేతలను గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ అభినందించారు.


SBI భారతీయ స్టేట్ బ్యాంక్

ఎ.యు క్యాంపస్ బ్రాంచి (00772), ఆంధ్ర యూనివర్శిటీ, సౌత్ క్యాంపస్ వాల్తేర్, విశాఖపట్నం-530003. ఫోన్:0891-2578282

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా బ్యాంకు నందు బంగారు ఆభరణములు తాకట్టుపెట్టి తీసుకున్న ఋణముల గడువుమీరిన తరువాత కూడా పలు నోటీసులు పంపిన తరువాత కూడా అప్పు చెల్లించియుండలేదు. బ్యాంకు నిబంధనల అనుసరించి తేది. 20.08.2022 శనివారం సాయంత్రం 4.00 గం||లకు పైన తెలిపిన బ్యాంకు ఆవరణలో బహిరంగముగా వేలం ద్వారా సదరు ఆభరణములు విక్రయించి అప్పు జమ చేయబడును. వేలం నియమ నిబంధనలు : 1) ఇది వరకు నోటీసులు చేరని యెడల ఇదే ఆఖరి నోటీసుగా భావించవలెను. 2) ఈ ప్రకటన ఖర్చు అప్పుదారు భరించవలెను. 3) వేలంలో పాల్గొన్నవారు బిడ్ సొమ్ములో 10% ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెను. 4) పోటీదారుల డబ్బు మొత్తం వెంటనే చెల్లించి ఆభరణములు తీసుకొనవలెను. 5) పాటలో పాల్గొనేవారు ఆధార్ కార్డు, పాన్ కార్డ్ లేదా ఏదైనా గుర్తింపు కార్డు ప్రూఫ్ జిరాక్స్ తీసుకుని రావలెను. 6) సరి అయిన విలువ రానిచో లేదా ఏ కారణం లేకుండా అయిన వేలం రద్దు చేయుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీ జాడ రాజ వెంకటేశ్వర రావు (లేటు), డోర్ నెం.19-289/1, శ్రీకృష్ణా పురం, సెంట్రల్ జైల్ దగ్గర, చినగదిలి, విశాఖపట్నం-530040.

| వ.సెం | ఖాతా నెంబ. | తాకట్టు పెట్టిన బంగారు ఆభరణముల వివరములు | స్థూల బరువు గ్రా.లలో | రిజర్వు ధర రూ.లలో |
|---|---|---|---|---|
| 1) | 39910530402 | 1) హారం-1 (బ్రోకెన్, విత్ అవుట్ బ్యాక్ చైన్) | 53.30 | రూ.2,48,000/- |
| | | 2) కడియాలు-2 | 31.40 | రూ.1,43,000/- |
| | | 3) స్టెప్ చైన్-1 | 34.70 | రూ.1,28,000/- |
| | | 4) నెక్లెస్-1 | 22.10 | రూ.82,000/- |
| 2) | 40005009975 | 1) ఇయర్ టాప్స్ - 2 | 6.80 | రూ.32,400/- |
| | | 2) బేంగిల్స్-2 | 21.70 | రూ.1,00,000/- |
| | | 3) రింగ్-1 | 4.10 | రూ.19,500/- |
| | | 4) నెక్లెస్-2 (1 బ్రోకెన్) | 66.80 | రూ.3,00,000/- |
| | | 5) చైన్స్ - 6 (2 చైన్స్ విత్ లాకెట్) | 69.80 | రూ.3,25,000/- |

తేది : 12.08.2022 సం/- ఛీఫ్ మేనేజర్, ఎ యు క్యాంపస్ బ్రాంచి

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

| S.No | Tender Notice No. | No of Works | Value of Works | Tender Downloading | Closing Date | Contact No |
|---|---|---|---|---|---|---|
| 1 | SH.T.N.No.27/2022-23/EE-VIII/DB, Dt:12-08-2022 | 3 Nos | Rs.26.80 Lakhs | 12-08-2022 | 17-08-2022 | 9912349454 |
| 2 | SH.T.N.No.29/2022-23/EE-II(Works)/DB, Dt:12-08-2022 | 19 Works | Rs.2,80,88,694/- | 12-08-2022 | 20-08-2022 | 9948525297 |
| 3 | SH.T.N.No.22/2022-23/E.E-VI/DB, Dt:12-08-2022 | 67 Works | Rs.879.69 Lakhs | 13-08-2022 | 22-08-2022 | 8106532001 |

Note: Further details at http://www.tender.apeprocurement.gov.in For Commissioner

## జీకే వీధిలో వ్యవసాయ సలహా మండలి సమావేశం

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 12 ప్రభాతవార్త**



మండలంలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి కార్యాలయం నందు మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మధుసూదన రావు మాట్లాడుతూ వ్యవసాయశాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు గురించి వివరించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, వైసీపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు వ్యవసాయశాఖ, అనుబంధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా అందరు ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని చెప్పి ఎంపీపీ జెడ్పీటీసీ, వైసీపీ మండల అధ్యక్షులతో కలసి కొత్తూరు గ్రామం ఫీల్డ్ విజిట్ చేసి మండలంలో నేటి నుండి ఈ క్రాప్ బుకింగ్ మొదలు పెట్టడం జరిగిందని తెలియజేశారు. మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాలకు కంప్యూటర్స్ వచ్చినందు వల్ల నేడు ఎంపీపీ, జెడ్పీటీసీ వారి ద్వారా రైతు భరోసా కేంద్రం వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు పంపిణీ చెయ్యటం జరిగిందని తెలియజేశారు. రైతులు నేటి నుండి తప్పని సరిగా ఈ క్రాప్ బుకింగ్ చేయించు కోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివ రత్నం, వైసీపీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ ఎంపీటీసీ నాగమణి జీకే వీధి విహెచ్ ఏ.పరమేశ్వరరావు విఏఏబి బలరాం ఏఏబి కమిటీ రైతులు పాల్గొన్నారు.

## మాస్టర్ ఈకెకు ఘన నివాళి



**మాధవధార, ఆగస్టు 12 ప్రభాతవార్త**
మాస్టర్ కులపతి ఎక్కిరాల జయంతి వేడుకలు బాలభాను విద్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.వి. శుభశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ టి.రమణి పిఈటీ సిహెచ్.రమణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మాస్టర్ ఈకెకు ఘనంగా నివాళి అర్పించారు.

## 49వ వార్డులో జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పర్యటన

**మాధవధార, ఆగస్టు 12 ప్రభాతవార్త**



49వ వార్డు అభివృద్ధిలో భాగంగా నూతనంగా ప్రారంభించిన రోడ్లు, కాలువలు నిర్మాణ పనులను జి.వి.ఎమ్.సి.డిప్యూటీ ఫ్లోర్ లీడర్, వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు, ఎ.ఇ.కిరణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారాజులతో పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అల్లు శంకర్ రావు మాట్లాడుతూ వార్డు ప్రారంభ ప్రధాన రహదారి అయిన సూర్యనగర్-1 రోడ్డు, జంక్షన్ వెడల్పు, పి.ఆర్.గార్డెన్స్ అంజనేయ స్వామి గుడి ప్రాంగణం దరి, ఎన్.జి.జి.ఒ.ఎస్ కాలనీ 48 బస్సు రోడ్ జంక్షన్, ప్రధాన జంక్షన్ వద్ద అవకాశం మేరకు విశాలవంతమైన నాణ్యత ప్రమాణాలు కలిగిన రోడ్లు వేసి, స్కూల్ జోన్ల్ ఎక్కువగా ఉన్నందున వాహనాల వేగం తగ్గించే విధంగా స్పీడ్ బ్రేకర్లు నిర్మాణం చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ అయినింటి రవికుమార్, బి.శివరామ ప్రసాద్, బొట్ట శంకర్, కె.మున్న, రమేష్, కె.కిషోర్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవ వేడుక


**మాధవధార, ఆగస్టు 12 ప్రభాతవార్త**




ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ శీర్షికతో జరపబడుతున్న 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం శుక్రవారం సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల సెంట్రల్ లైబ్రరీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మహారాజా అటనమస్ కళాశాల రిటైర్డ్ లైబ్రేరియన్, రీడర్ డా.పి.రేణుక మాట్లాడుతూ ఇటువంటి ఒక సందర్భాన్ని జరుపుకోవటానికి గల ముఖ్య కారణం అయిన పద్మశ్రీ డా.ఎస్.ఆర్. రంగనాధన్ జన్మదిన వేడుకను స్మరించుకుంటూ గ్రంథాలయాల యొక్క విశిష్టతను వివరించారు. తరచూ గ్రంథాలయాలను వినియోగించు కోవటం వలన జ్ఞానం, వ్యక్తిగత ఆలోచన విధానం, ప్రశాంతత పెంపొందుతాయని, తెలియని మరెన్నో విషయాలను ఒక మంచి పుస్తకాన్ని చదవటం వలన తెలుసుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీతమ్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు మాట్లాడుతూ ప్రస్తుత తరం విద్యార్థులు వినియోగించుకునేందుకు ఇష్టపడే విధంగా సీతమ్ కళాశాల యొక్క లైబ్రరీని తీర్చిదిద్దుతూ డిజిటల్ లైబ్రరీ, ఈ-జర్నల్స్, అకడమిక్ బుక్స్, జి.కె.కరెంటు అఫైర్స్, పరిశోధన గ్రంథాలను సీతమ్ యాజమాన్యం ఏర్పరుస్తోందని తెలియచేస్తూ విద్యార్థులకు అవసరమైన మరిన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచటానికి తాము ఎల్లప్పుడు కృషి చేస్తామనని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగానే ఇంటర్నేషనల్ యూత్ డే కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు క్విజ్, బుక్ ఫైన్డింగ్ పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిధి, కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ డా.డి.వి. రామ్మూర్తి, లైబ్రరియన్ డా.ఎల్.సత్యవతి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయుటం జరిగింది. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విధ్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇటువంటి అద్భుతమైన కార్యక్రమాలను జరిపిస్తున్నందుకుగాను సీతమ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. బొత్స ఝాన్సీలక్ష్మి, సత్య కళాశాలల చైర్మన్ బొత్స సత్యనారాయణ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**భీమునిపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**



75వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమం ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఈనెల 13 నుంచి 15 వరకు కట్టాలి అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా నిర్వహణ హర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. అందులో భాగంగా శుక్రవారం భీమిలి జీవీఎంసీ 3వ వార్డు అప్పికొండ వీధి సచివాలయం పరిధిలో కాళ్ళ వీధిలో ఇంటింటికి జాతీయ జెండాలు పంపిణీ చేయడం జరిగింది. వార్డు నాయకులు, కాళ్ళ వీధి పెద్దలు, సంకురుభుక్త, రమేష్, రాంభుక్త, ప్రభాకర్ నాయుడు, బోని సంజీవ రావు, సంకురుభుక్త, శంకర రావు, సంకురుభుక్త, జోగరావు, తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ ఉద్యోగుల బైక్ ర్యాలీ

**భీమునిపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**



75 సం.లు స్వాతంత్ర్యాన్ని గ్రామ గ్రామాన అమృత్ మహోత్సవాలుగా జరుపుకోవాలని ఇచ్చిన పిలుపుకు అనుగుణంగా చిప్పాడు లోని దివీస్ లేబొరేటరీస్ కార్మాగారం లోపల, సమీప గ్రామాల్లో ప్రతీ రోజు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అజాద్‌కా అమృత్ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దివీస్ ఉద్యో గులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. వైఎస్ కోటేశ్వరరావు, జనరల్ మేనేజర్, గుడివాడ, పంచాయితీ వద్ద జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించగా 400 మంది ఉద్యోగులు తమ బైక్‌లతో భారత దేశపు జెండాలను ప్రదర్శిస్తూ దివీస్ కర్మాగారపు ప్రదాన గేటువరకు ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వైఎస్‌కోటేశ్వరరావు మాట్లాడుతూ మర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతీ దివీస్ ఉద్యోగి తప్పని సరిగా పాల్గొంటారని, దేశ సమగ్రతను, దేశ సార్వభౌన్నత్వాన్ని కాపాడాలంటే ప్రతీ ఒక్కరూ బాధ్యత కల వ్యక్తిగా మసలు కోవాలని, స్వాతంత్ర్య యోధుల జీవితాల నుంచి పాఠాలను మనం తెలుసుకుని ఆచరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ భద్రతా విభాగపు ఎ.జి.ఎం. చంద్రశేఖర్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.విజయభాస్కర్, సెక్యూరిటీ అధికారి ఆర్.గోవిందరావు పాల్గొనగా దివీస్ ఉద్యోగుల బైక్ ర్యాలీ సందర్భంగా దేశ సమగ్రతపై చేసిన నినాదాలతో మూడు పంచాయితీలు మార్మోగాయి.

## ఘనంగా రక్షా బంధనం

**భీమునిపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**




పురపాలక ఉన్నత పాఠశాల మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 18వ వార్డు పాఠశాలలో శుక్రవారం విశాఖపట్నం బీజేపీ పార్లమెంటరీ నియోజకవర్గం ధార్మిక శాఖ అధ్యక్షులు సత్తరవు వాయునందనరావు మాట్లాడుతో రక్షాబంధనం యొక్క విశిష్టతను వైశిష్ట్యాన్ని విద్యార్థులు తెలియజేస్తూ విద్యార్థులకు రక్షాబంధనం చేసి అందుకు గల కారణాలను తెలియజేసి వారు అన్నదమ్ములవలె అక్క చెల్లెలు కలిసిమెలిసి ఉండాలని వారికి ఆ దేవదేవుని ఆశీస్సులు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ధార్మిక విభాగం కో-కన్వీనర్ పళ్ళ భరత్ కుమార్, కె.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు సింహాచలం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సుజాత కుమారి, అల్లాడ శ్రీనివాసరావు, రామకృష్ణ, రవికుమార్, లక్ష్మి, అశోక్ పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా బాలికల వసతి గృహాలు..!

### -అధికారుల తీరుపై మండిపడ్డ కార్పొరేటర్ గంటా అప్పలకొండ

**భీమునిపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**



ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి గృహలమీద నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టల్లో చేర్పిస్తే అధికారుల నిర్లక్ష్యం కారణంగా బాలికలు నరకం చూస్తున్నారని ఇదేనా భావిభారత పౌరులకు మీరిచ్చే గౌరవమని జీవిఎంసీ భీమిలి జోన్ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ అధికారుల తీరుపై మండిపడ్డారు. భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న సమీకృత సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజుతో కలసి ఆమె శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి విస్తుపోయారు. 10వ తరగతి వరకు చదువుకొనే అమ్మాయిలు 150 మంది ఉన్న వసతి గృహం ఇలా ఉంటుందా..? అని కుమిలి పోయారు. నిరుపేద ఇంట్లో కూడా అమ్మాయిలు ఉంటే కనీస సౌకర్యాలు అనేవి ఉంటాయని అలాంటిది ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా కూడా ఇంత అద్వాన్నంగా మౌళిక సౌకర్యాలు ఉన్నాయంటే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్ధమవుతుందని కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు. అమ్మాయిలు స్నానం చేసే బాత్‌రూంలుగాని, మరుగుదొడ్లు గాని, చుట్టూ ఉండే పరిసరాలు గాని ఇంత అద్వాన్నంగా ఉంటే హాస్టల్ వార్డెన్ గాని, అధికారులు గాని ఎందుకింత నిర్లక్ష్యంగా ఉన్నారని నిలదీశారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా విద్యకు సంబంధించి వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందని కానీ నేడు ఈ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన తరువాత ప్రభుత్వం తప్పుడు సమాచారం ఇస్తుందా..? లేక అధికారుల నిర్లక్ష్యం ఎక్కువగా ఉందా..? అనే అనుమానం వస్తుందని అన్నారు. ఇక్కడ ఉన్న బాలికల బాధలు చూస్తుంటే మహిళా కార్పొరేటర్‌గా నాకే సిగ్గేస్తుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరవాలని, రెండువారాల్లోగా సమీకృత సంక్షేమ బాలికల వసతి గృహాల మౌళిక వసతుల్లో మార్పులు రావాలని అలాకాని యెడల ఎక్కడ రిపోర్ట్ చేయాలో అక్కడ చేస్తానని కార్పొరేటర్ గంటా అప్పలకొండ హెచ్చరించారు.

## మహిళపై హత్యాయత్నం

**భీమునిపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**



ఈ నెల 10న బుధవారం సాయంత్రం 5:30 గం.లకు కాళ్ళ చిన్న తల్లి భూమిని దౌర్జన్యంగా ఆ గ్రామానికి చెందిన బుగత శ్రీను అనే వ్యక్తి ట్రాక్టర్‌తో అక్రమంగా కాళ్ళ చిన్న తల్లి భూమిని దున్నుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కాళ్ళ చిన్నతల్లి నా భూమిని ఎందుకు దున్నుతున్నావు అని అడుగుతున్న క్రమంలో మహిళ అని కనీస విజ్ఞత లేకుండా కాళ్ళ చిన్నతల్లిపై ట్రాక్టర్‌తో హత్యాయత్నం చేయ గా తప్పుకున్న చిన్న తల్లి కాళ్లపై తొక్కించాడు. ప్రస్తుతం భీమిలి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉంది.

## దివీస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**భీమునిపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**



75 సం.ల స్వాతంత్ర్యాన్ని గ్రామ గ్రామన అద్భుత మహోత్సవాలుగా జరుపుకోవాలని ఇచ్చిన పిలుపుకు అనుగుణంగా చిప్పాడలోని దివీస్ కర్మాగారం లోపల సమీప గ్రామాలలో ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అజాద్‌కా అమృత్ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం దివీస్ ఉద్యోగులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. దీనిని దివీస్ జనరల్ మేనేజర్ వైఎస్ కోటేశ్వరరావు జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఇందులో 400 మంది ఉద్యోగులు తమ బైకులతో భారతదేశ జెండాలను ప్రదర్శిస్తూ దివిస్ ప్రధాన గేటు వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి దివీస్ ఉద్యోగి తప్పని సరిగా పాల్గొంటారని, దేశ సమగ్రతను దేశ సార్వభౌన్నత్యాన్ని కాపాడాలంటే ప్రతీ ఒక్కరూ బాధ్యత గల వ్యక్తిగా మసలు కోవాలని స్వాతంత్ర్య యోధుల జీవితాల నుండి పాఠాలను తెలుసుకొని ఆచరించాలని అన్నారు. దివిస్ ఉద్యోగులు సామాజిక అంశాలపై స్పందించడం ప్రతీ సారి జరుగుతుందన్నారు. యాజమాన్యం సైతం అజాద్ కా అమృత్ కార్యా క్రమాన్ని పరిసర గ్రామాల్లో నిర్వహించటానికి ప్రోత్సాహం అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ భద్రతా విభాగపు ఎజి ఎం.చంద్ర శేఖర్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.విజయ భాస్కర్, సెక్యూరిటీ అధికారి ఆర్.గోవిందరావు దివీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాద్ కా అమృత్ మహోత్సవం



**విశాఖపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**
సుజాతనగర్‌లో ఉన్న శ్రీ షిర్డీసాయి ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో శుక్రవారం ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా స్కూల్ వద్ద నుంచి సుజాత నగర్ నాలుగు రోడ్డుల కూడలి వరకు పిల్లలు ఉపాధ్యాయులు అందరూ ర్యాలీగా వచ్చి అక్కడ మానవ హారంగా ఏర్పడి భారత మాతాకి జై అనే నినాదాలతో స్వాతంత్ర సమర యోధులను స్మరించుకొంటూ ఒక వేడుకలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో చిన్నపిల్లలు పెద్దపిల్లలు వివిధ స్వాతంత్ర్య సమరయోధులు వేషధారణలలో వచ్చారు.



కొందరు విద్యార్థులు దేశ ఔన్నత్యం గురించి, మనదేశ స్వాతంత్ర్యం కొరకు అసువులు బాసిన వీరుల గురించి, వారి త్యాగాల గురించి వివరించారు. అందరూ విద్యార్థులు ఆ అమరవీరుల త్యాగ ఫలం వృధా పోనీయమని ప్రతిజ్ఞ పూనారు. స్కూల్ ప్రిన్సిపల్ వాకా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి ఈ కార్యక్రమాలు, వేడుకలు, పాఠశాలలో నిర్వహించుట వలన, విద్యార్థులలో దేశభక్తి, స్నేహాభావం, పెంపొం దటమే కాక, అమర వీరుల త్యాగఫలం వృధా కానీయమని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు

**భీమునిపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**

కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 14 ఉదయం 9.30గం. నుంచి మధ్యాహ్నం 1.30ని.లకు 53వ ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు భీమునిపట్నం, చిన్నబజారు వద్ద నిర్వహించడం జరుగుతుందని కె.శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మెడికల్ క్యాంపులో అన్ని రకాల వయసుల వారికి, అన్ని వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా హెూమియో మందులు, అనుభవజ్ఞులైన వైద్యులచే ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## వాడవాడలా రక్షా బంధన్ వేడుకలు

**నక్కపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త**



రాఖీ పూర్ణిమ సందర్భంగా నక్కపల్లి మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. సోదరులకు తమ సోదరిలు రక్షగా రాఖీలు కట్టగా, అన్నలు తమ సోదరిలను ఆశీర్వదించారు. ఉదయం నుంచి అనేక గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. పిల్లల నుంచి పెద్దల వరకూ ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. అన్ని గ్రామాల్లోనూ పండుగ వాతావరణం ఏర్పడింది. మండల కేంద్రమైన నక్కపల్లిలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణకు, వైస్ ఎంపీపీ నానాజీకి, జెడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ రాఖీ కట్టి నూరేళ్ల చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఆల్ ఇండియా భవానీ దీక్షా ఛారిటబుల్ ట్రస్ట్ ఏపీ సెక్రటరీ, గురుభవానీ దవరసింగి రాంబాబు రాఖీ కట్టిన సోదరిలను ఆశీర్వదించారు.

## నక్కపల్లిలో రక్షాబంధం





**నక్కపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త**
రాఖీ పూర్ణిమ పండుగ సందర్భంగా మండలంలో పలు చోట్ల రక్షా బంధం కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సోదరులకు తమ సోదరిలు రక్షా రాఖీలు కట్టగా అన్న తమ సోదరీలను ఆశీర్వదించారు. ఉదయం నుంచే అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలు కుటుంబసభ్యులు మధ్య జరుపుకున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారు సైతం వారి అన్నదమ్ముల దగ్గరకు వచ్చి ఈ వేడుకలు నిర్వహించి స్వీట్లు తినిపించి పండుగ చేసుకున్నారు. చిన్నపిల్లలు మొదలుకొని పెద్దలు వరకు ఉల్లాసంగా గడిపారు. ఇదిలా ఉండగా మండల కేంద్రమైన నక్కపల్లి వైకాపా కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్, ఉపాధ్యక్షులు వీసం నానాజీలకు రాఖీలు కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. వెదుళ్లపాలెం సర్పంచ్ వెదుళ్ల వరలక్ష్మి కూడా రాఖీ కట్టి దీవించారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ మనబాల తాతారావు, మాజీ ఉపసర్పంచ్ దేశెట్టి గంగానాగేశ్వరరావు, దేవవరపు వెంకట సత్యియ్యలు ఉన్నారు.

## టీడీపీ కార్యాలయంలో కొప్పిశెట్టికి రాఖీ కట్టిన అనిత

**నక్కపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త**



టీడీపీ కార్యాలయంలో రాఖీ పండుగను శుక్రవారం నిర్వహించారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు, టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, నియోజకవర్గపు ఇన్‌చార్జి వంగలపూడి అనిత టీడీపీ మండల శాఖ, అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌కు రక్షాబంధం కట్టి శుభాకాంక్షలు తెలిపారు. నూరేళ్లు చల్లగా ఉండాలి ఆశీర్వదించారు. వీరితోపాటు జిల్లా యువనాయకుడు దార్ల కష్ణకు రాఖీ కట్టి శుభాకాంక్షలు అందజేశారు.

## అట్టహాసంగా విద్యార్థులు ప్రదర్శనలు ... ర్యాలీ






**నక్కపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త**
ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పీవో ఆదేశాల మేరకు కేజీబీవి విద్యార్థినులు స్వాతంత్ర్యం వచ్చి 75 సం.లు సందర్భంగా పలు ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ త్రివేణి ఆధ్వర్యంలో జాతీయ నాయకులు చిత్రాలను పట్టుకొని ప్రదర్శనగా పట్టణంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి, విద్యార్థినులనుద్దేశించి మహాత్ముల త్యాగాలను వివరించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగలక్ష్మి, లక్ష్మితో పాటు ఇంటర్ అధ్యాపకులు వీఆర్వో రాజుబాబులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్లో రాఖీ సంబరాలు



**ఎస్.రాయవరం,ఆగస్టు 12 ప్రభాతవార్త**
స్థానిక పోలీస్ స్టేషన్లో రక్షా బంధం కార్యక్రమాలు శుక్రవారం మహిళా పోలీసులు నిర్వహించారు. ఎస్ఐ ప్రసాదుకు రాఖీ కట్టి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచి పెట్టి శుభాక్షాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణమాసం మూడవ శుక్రవారం పూజలు

**నక్కపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం మూడవ శుక్రవారం, జంధ్యాల పౌర్ణమి, రాఖీ పౌర్ణమి ఉత్సవము సందర్భంగా ఉదయం గోదాదేవి అమ్మవారి మూల విరాట్‌కు, ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు నూతన వస్త్ర అలంకరణలు చేశారు. సాయంత్రం ఆలయ అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, నండూరి రాజగోపాలాచార్యులు గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను రాజాధిరాజ వాహనంలో వేంచేపుచేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం ఆండాళ్ అమ్మవారి మూలవిరాట్ సన్నిధిలో శ్రీ లక్ష్మీ సహస్రనామ, అష్టోత్తర శతనామ కుంకుమార్చన, ప్రత్యేక ప్రసాద నివేదన, తీర్థగోష్ఠి, ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇన్‌స్పెక్టర్ గిరీష్, సిబ్బంది నవీన్, కొర్లాపు మహేష్, గ్రామానికి చెందిన దవరశింగి తాతబ్బాయి, సిద్దాబత్తుల కృష్ణ, కొప్పిశెట్టి వెంకట రమణ శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా నూతన జె.సి.గా శివ శ్రీనివాసు

**పాడేరు, ఆగస్టు 11 ప్రభాతవార్త**



జిల్లా నూతన సంయుక్త కలెక్టర్‌గా 2021 బ్యాచ్‌గా చెందిన జె.శివ శ్రీనివాసు గురువారం పదవీ భాద్యతలు స్వీకరించారు. శ్రీనివాసు 2018 నుండి ఇంతవరకు భూపరిపాలన ముఖ్య కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక ఉప కలెక్టర్ కేడర్‌లో సహాయ కార్యదర్శిగా పని చేసారు. 1999లో ఉప తహశీల్దార్‌గా ఎంపికైన శివ శ్రీనివాసు అంచెలంచెలుగా ఎదిగి ఐఎఎస్ స్థాయికి ఎదిగారు. వివిధ జిల్లాలలో ఉప తహశీల్దార్‌గా, రెవెన్యు డివిజినల్ అధికారిగా విధులు నిర్వర్తించారు. 2003లో డిప్యూటి కలెక్టర్ గా ఎంపికయ్యారు. 2018 నుండి 2020 వరకు ఖమ్మం జిల్లాలో జిల్లా రెవిన్యూ అధికారిగా పని చేసారు. 2020లో ఐఎఎస్ కేడర్ లభించినప్పటికీ, ఇప్పటి వరకు భూపరిపాలన ముఖ్య కమిషనర్ కార్యాలయంలోనే సహాయ కార్యదర్శిగా పని చేశారు. ప్రస్తుతం సంయుక్త కలెక్టర్‌గా ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాకు కేటాయించినందున గురువారం జేసి చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. జేసిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శివ శ్రీనివాసు ను జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి, తహశీల్దార్లు వెంకటరావు, చిన్ని కృష్ణ, డిపిఆర్ఒ గోవింద రాజులు శుభాకాంక్షలు తెలిపారు.

# గురుకుల పాఠశాలల్లో నాడు-నేడు అస్తవ్యస్తం

## అసంతృప్తి వ్యక్తం చేసిన జెడ్పీటీసీ గిరిబాబు

గొలుగొండ ఆగస్టు 12, ప్రభాతవార్త



స్థానిక గురుకుల పాఠశాలలో నాడు-నేడులో చేపట్టిన అభివృద్ధి పనులు అస్తవ్యస్తంగా ఉంటూ అసంతృప్తి వ్యక్తం చేసిన జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు. గురుకుల కళాశాలను ఆయన దర్శించి పనులను పరిశీలించారు. ముఖ్యమంత్రి ఆశయాలకు కాంట్రాక్టర్ తూట్లు పొడిచారని ఆగ్రహించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు గొలుగొండ గురుకుల పాఠశాలలో ఇంత నిర్లక్ష్యంగా వదిలేయడం ఏమిటన్నారు. కాంట్రాక్టర్ తీసుపై జిల్లా పరిషత్ సమావేశంలో ప్రశ్నిస్తానని తెలిపారు. అలాగే ఇక్కడ పిల్లల అవసరం అభివృద్ధి,వంద మీటర్ల సిమ్మెంటు రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసామని వెల్లడించారు. అలాగే పాఠశాల,కళాశాలను అభివృద్ధికి సహకారం అందిస్తామని ప్రిన్సిపాల్ రామకృష్ణకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# 75 వసంతాల జాతీయ పతాక ప్రాముఖ్యత



గొలుగొండ ఆగస్టు 12, ప్రభాతవార్త

స్వాతంత్ర్యం సిద్ధించి 75వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో పతాక ఆవిష్కరణ నాగాపురంలో నిర్వహించారు. గ్రామంలో జాతీయ పతాకంతో తిరుగుతూ నాటు పోరాటాల ఫలితమే నేడు స్వేచ్ఛా స్వాతంత్ర్యమని అన్నారు. సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు అధ్యక్షతలో సచివాలయం సిబ్బంది,గ్రామ పెద్దలు,అంగనవాడీ సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలతో గ్రామం మొత్తం జాతీయ పతాకాన్ని ఎగురవేస్తే వందేమాతరం అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు,స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రం ఇలా ఉంటే ఆరోగ్యాలు ఎలా?

గొలుగొండ ఆగస్టు 13,ప్రభాతవార్త



పాతమల్లంపేట పంచాయితీ హుక్కుంపేటలో అపరిశుభ్రం విలయతాండం చేస్తుందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అపరిశుభ్రం ఇలా ఉంటే ఆరోగ్యం ఎలా? అంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత కాలంలో నిత్యం వర్షాలు పడుతుండటంతో గ్రామంలో ఎక్కడ మురుగు అక్కడే చేరి దుర్వాసనలు వెదజల్లుతున్నాయని అన్నారు. అలాగే రోడ్డుకు అనుకొని పశువులను కట్టడం,క్వార్టర్లో పూడికలు తొలగించక పోవడంతో మురుగుతో సావాసం చేయాల్సిన పరిస్థితి నెలకొందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. నిత్యం ఇదే తుంతూ ఉండటంతో రోగాలు బారిన పడుతున్నారని ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని,అధికారులైనా తమ గ్రామాన్ని సందర్శించి తమ గ్రామ సమస్యలను పరిష్కారం చేయాలని రోగాల బారిన పడకుండా పారిశుధ్యం పనులు చేపట్టాలని కోరుతున్నారు.

# గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు



గొలుగొండ ఆగస్టు 12, ప్రభాతవార్త

ఎల్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సోమవారం గర్భిణీలకు నిర్వహించే ఆరోగ్య పరీక్షల్లో సత్య సాయి ట్రస్టు సభ్యులు వారికి మజ్జిగ, మంచినీరు అందిస్తు వస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం సాయి ప్రసాదాన్ని గర్భిణీలకు డాక్టర్ ప్రణీత చేతుల మీదగా ట్రస్టు సభ్యులు పంపిణీ చేసారు. సుమారు 70మంది రోగులు,గర్భిణీలకు ప్రసాదాన్ని అందించారు. ప్రతీ వారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సభ్యులు రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రసాద్,వాసు,కొంగొంగి సత్యనారాయణ,మహిళా సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# రావణాపల్లిలో జగనన్న కాలనీ శాబ్ నిర్మాణాలు

గొలుగొండ ఆగస్టు 12, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి శాశ్వత గృహ కల్పనలో భాగంగా మంజూరు చేసిన జగనన్న కాలనీలో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని పిఏసీఎస్ అధ్యక్షులు కెంపరెడ్డి పెద్దిరాజు అన్నారు. పంచాయితీలో నిర్మాణం జరుగుతున్న ఇల్లను హౌసింగ్ ఎఇ మందులో కలసి శుక్రవారం శ్లాబ్ నిర్మాణం చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో ఇంటి నిర్మాణాలు జరిగేలా పనులను సమకూర్చిందని అన్నారు. లబ్ధిదారులు తమ సొంత ఇంటి కలను నెరవేర్చే విధంగా ఎప్పటికి అప్పుడు పేమెంట్లు కూడా అందిస్తున్నారన్నారు. ఇంతటి అవకాశాన్ని గృహ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎఇ మదు మట్లాడుతూ మండలంలో సుమారు 300వందల ఇల్లు నిర్మాణాలు జరుగుతున్నారని తెలియజేసారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఈఅవకాశాన్ని నియోగించుకొని సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె సత్యనారాయణ,స్కూలు చైర్మెన్ మురికుట్టి చిరంజీవి,చుక్కల దేవా,డీలర్ అల్ల రాజుబాబు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అల్లూరి పార్కులో హర్ ఘర్ తిరంగాపై పరిశీలన



గొలుగొండ ఆగస్టు 12, ప్రభాతవార్త

ఆజాతీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా అల్లూరి పార్కులో హర్ గర్ తిరంగ్ కార్యక్రమం నిర్వహణను ఏర్పాట్లును పరిశీలించిన డీఎల్పీఓ మూర్తి రాజు. అల్లూరి నివాళుల అర్పించే కార్యక్రమంకు పార్కులో చేస్తున్న ఏర్పాట్లును పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న హర్ గర్ తిరంగ్ కార్యక్రమంలో అల్లూరికి ఘన నివాళి కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అనతరం ఎల్ పురం పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి అనూరాధ,సీనియర్ అసిస్టెంట్ సూకరాజు,స్థానిక ప్రజా ప్రతినిధులు,కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పాడి అభివృద్ధికి విశాఖ డైరీ రుణాలు

గొలుగొండ ఆగస్టు 12, ప్రభాతవార్త



విశాఖ డైరీ ఆధ్వర్యంలో పాలు సరఫరా చేస్తున్న పాడి రైతులకు పాడి అభివృద్ధికి రుణాలు మంజూరు చేస్తున్నట్లు డైరీ మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. పాకలపాడు విశాఖ డైరీ-2 పాలసేకరణ కేంద్రంలో పాడిరైతులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పాల ఉత్పత్తి 221 లీటర్లు పెరిగిందని అన్నారు. అలాగే డైరీకి పాలు అందించే రైతులను ప్రోత్సహించేందుకు పాడి మేలు జాతి పశువులు కొనుగోలుకు రుణాలు అందిస్తున్నారు. అలాగే పాలు ధర మరో 2 రూపాయలు పెంచినట్లు తెలిపారు. ఆకార్యక్రమంలో సూపర్వైజర్ జగదీష్,సంఘం అధ్యక్షులు సత్యనారాయణ,వేతన కార్యదర్శి అప్పలనాయుడు,రైతులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక విప్లవానికి నాంది

7వపేజీ తరువాయి

చెప్పారు. సుమారు 1500కోట్ల రూపాయల వ్యయంతో 100ఎకరాల్లో ఈ కంపెనీని ఏర్పాటు చేస్తున్నారని, ఇందులో 2వేల మంది స్థానికులకు ఉద్యోగాలు రానున్నాయి అని ఆయన పేర్కొన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినతరువాత భూమిని కేటాయించి, కార్యాగారాన్ని నిర్మించి, ప్రారంభోత్సవానికి సిద్ధమైన తొలి పరిశ్రమ ఇది అని మంత్రి వివరించారు. విశాఖ పారిశ్రామిక అభివృద్ధికి రాష్ట్ర పరిశ్రామిక ప్రగతికి ఈ కర్మాగారం నాంది పలుకుతోంది అని అమర్‌నాథ్ అన్నారు. ఈ పరిశ్రమను త్వరలోనే మరో వేయి కోట్ల రూపాయలతో విస్తరిస్తారని అన్నారు. అప్పుడు మరో 800నుంచి వెయ్యి మందికి ఉద్యోగాలు లభించే అవకాశం వుందని మంత్రి అమర్‌నాథ్ చెప్పారు. ఇదిలావుండగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈసందర్భంగా ఎనిమిది క్తొత కంపెనీలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారని ఆయన తెలిపారు. అలాగే స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే కన్నబాబురాజు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వివరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుభాష్‌శెట్టి, కంపెనీలో సీ.ఈ.ఓ ప్రహ్లాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ లక్ష్మీ పూజలు

7వపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ పూజలు 4గురు ఉభయదాతలు పాల్గొన్నారు. 2మంది పేరున పరోక్షపూజలు నిర్వహించారు. వార్కి ప్రసాదములు పంపుట జరిగింది.

## ధర్మప్రచారంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమం

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం దత్తత దేవాలయం అగు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అంబికాబాగ్‌మహారాణి పేట విశాఖ నందు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి 7గంటలకు ధర్మపదం సాం స్కృతిక సంస్థ మనోరంజని వ్యవస్థా పకురాలు జి శారద బృందం అన్నమాచార్య శ్రీరామదాసు కీర్తనలు గానం ఏర్పాటు చేయడమైనది

# తెలుగుదేశంలో ఆగస్టు అలజడి!

7వపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌ను ఏదో ఒడ్డున పడేస్తాడని తెలుగు ప్రజలు 2014లో చంద్రబాబుకు చివరిసారిగా అధికారం అప్పగించారన్నారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా మార్చారు చంద్రబాబు, ఆయన సలహా బృందం సభ్యులు అని పేర్కొన్నారు. అధికారం పోయాక మూడో ఆగస్టు వచ్చిందని వివరించారు. మళ్లీ పాత దిగులు, ఆలోచన, అధికారం లేనప్పుడు ఆగస్టు నెలే చంద్రబాబు బృందానికి అక్రమ చర్యలకు అనుకూల సమయంలా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ చంద్రబాబు వెన్నుపోట్లకు, కుట్రలకు అనువైన ప్రాంతంగా లేదున్నారు. ఇదే టీడీపీ నేతలకు కొత్త పూనకం తెప్పిస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపైనా, రాష్ట్ర ప్రభుత్వంపైనా మతి తప్పి నోటికొచ్చినట్టు అభాండాలు వేస్తున్నారన్నారు. ప్రజలేమో అసలు ప్రతిపక్షం పిలుపులకు స్పందించడం లేదన్నారు. సంక్షేమాంధ్ర ప్రదేశ్‌లో పచ్చ చొక్కాల ఆటలు సాగడం లేదని, దీంతో వారు పాలకపక్షంపై కులం పేరుతో, అవినీతి పేరుతో నిందలు మోపుతున్నారన్నారు. ఆ ఆగస్టు నెల పూర్తయ్యే వరకు తెలుగుదేశం నేతలకు నిప్పులు మీద కూర్చున్నటి ఉంటోందని పేర్కొన్నారు. అధికారం లేదనే ఆక్రోశంతో వారు చేసే విన్యాసాలు, చెప్పే మాటలు రాజకీయ ఉన్మాదానికి చిహ్నాలు మాత్రమేనని వివరించారు. చంద్రబాబు తొలిసారి గద్దెనెక్కిన రోజు సెప్టెంబర్ ఒకటి వచ్చే వరకు తెలుగుదేశం పిచ్చి చేష్టలకు అంతు ఉండదేమోనని పేర్కొన్నారు. ఇప్పుడు కుట్రలకు, వెన్ను పోట్లకు అవకాశం లేని ఆ ం ధ్రప్రదేశ్ రూపుదిద్దుకోవం చంద్రబాబు ముఠాకు పిచ్చెక్కిస్తోందని విజయసాయిరెడి వివరించారు.

# 'నార సంచులకు' రాఖీలు కట్టిన మహిళా ఉద్యోగులు

7వపేజీ తరువాయి

వివరించారు. జీవీఎంసీ మహిళా అధికారులు, ఉద్యోగులు చేపట్టిన ఈ వినూత్నమైన కార్యక్రమం ఇప్పటివరకు ఎప్పుడూ జరిగి వుండదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ రక్షాబంధనం నాడు దేశంలో ఉన్న అక్కా చెల్లెలు, అన్న తమ్ముళ్ళు ఎంతో సంతోషంగా, అప్యాయంగా, ప్రేమను పంచుకుంటా రాఖీ పండుగను జరుపుకుంటారన్నారు. ఈ రాఖీ పండుగ నాడు మాత్రం కేవలం సోదరులకు రాఖి కట్టడమే కాదని, మనకు నిత్యం వినియోగంలో ఉన ్న పర్యావరణహితపరమైన వస్తువులను, ప్రకృతిని మనం ఎప్పుడూ ప్రేమించాలంటూ.. ఈ రోజు నార సంచులకు రాఖీలను కట్టి 'జూట్ బ్యాగ్ బంధన్' అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించిన మహిళా అధికారులు, ఉద్యోగులను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. పర్యావరణ పరిరక్షణ దిశగా ఈ కార్యక్రమం అందరికీ స్ఫూర్తిదాయమని కమిషనర్ పేర్కొన్నారు. ఈ వినూత్న కార్యక్రమంలో జీవీఎంసీ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ కా అమృత్ మహోత్సవ్‌లో హర్ ఘర్ పర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న ముత్తంశెట్టి

7వపేజీ తరువాయి

ప్రతీకగా ఈరోజు మనం స్వాతంత్ర్య జరుపుకుంటున్నాం భారతదేశం ఈ 75ఏళ్ళలో ఎంతో పురోగతిని సాధించాం ప్రపంచ దేశాలు సైతం భారత్ వైపు చూస్తున్నాయి ప్రతీ భారతీయుడు కూడా దేశభక్తితో ముందుకు సాగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కూడా ఆజాద్ కి అమృత్ మహోత్సవాల భాగంగా హర్ గర్ పే తిరంగా కార్యక్రమం కి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ప్రత్యేకంగా ప్రతీ ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్‌లు వార్డు ఇంచార్జ్‌లు మూడు మండలాలు యంపిపిలు, వైస్ యంపిపి లు జెడ్పిటిషి లు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బవరంలో కెమెరాకు చిక్కిన పులి

7వపేజీ తరువాయి

అయింది. అయితే... కమెరాలో చిక్కిన మాటేలా వున్నా.. ఆ ప్రాంతీయుల్లో ఆందోళన మాత్రం మరింత అధికమైంది. పరిసర ప్రాంతంలోనే పులి ఉన్నట్టు స్పష్టమవడంతో.. స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# నేటి నుంచి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ మేళా

7వపేజీ తరువాయి

పిలుపునిచ్చారు. ప్లాస్టిక్‌కు బదులు వస్త్ర, నార సంచులతో పాటు అనేక ప్రత్యామ్నాయ సామాగ్రిని నగర ప్రజలు వాడుకునేలా శనివారం నుంచి మూడు రోజుల పాటు విశాఖ ఆర్కే బీచ్‌లో ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ మేళా నిర్వహించనున్నట్టు వారు వెల్లడించారు. ఈ నెల 15వ తేదీ వరకు ఎగ్జిబిషన్ కమ్ సేల్ పేరిట నిర్వహించనున్న ఈ మేళాలో 40 వరకు స్టాల్స్ వుంటాయనా న్నరు. కామర్స్ అండ్ ఇండస్ట్రీ మహిళా విభాగంతో పాటు మెప్మా తదితర మెప్మా వంటి మహిళా సంఘాలు సహకరిస్తున్నాయన్నారు. ఏజెన్సీ నుంచి అడ్డాకులు, విస్తరాకులతో వస్తున్న గిరిజనానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. నిత్యం సాయంత్రం వేళ కళా బృందాల ప్రదర్శన ఉంటోందని, భాగస్వామ్యలందరికీ సర్టిఫికెట్లతో పాటు ఉత్తమంగా ఉన్న మూడు స్టాళ్లకు ప్రత్యేక బహుమతులు అందించనున్నామన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రతి జోన్‌కు ఓ మిషన్ అందించినట్టు కమిషనర్ లక్ష్మీశ వివరించారు. దాని ద్వారా ప్లాస్టిక్ గేజ్‌ను తెలుసుకుని, 75 మైక్రాన్ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్‌ను వాడితే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# అందుబాటులోకి నూతన శ్రేణి యోగా లెజియన్ ల్యాప్‌టాప్‌లు

అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

లెనొవో తమ భావితరపు జ్యువెల్ క్రాఫ్టెడ్ యోగా సిరీస్‌ను విడుదల చేసింది. లెజియన్ ఐడియా ప్యాడ్ గేమింగ్ ల్యాప్‌టాప్‌లను భారతదేశంలో విడుదల చేసింది. ఇవి తమదైన శైలిలో వినియోగదారులు మరింతగా చేసేందుకు తగిన సాధికారితనను అందిస్తాయి. ఈశ్రేణి ల్యాప్‌టాప్‌లో లెజియన్ స్లిమ్5ఐ, లెజియన్ 5ఐ ప్రో, లెజియన్ స్లిమ్ 7ఐ, ఐడియా ప్యాడ్ గేమింగ్ 3ఐతో పాటుగా యోగా 9ఐ యోగా స్లిమ్ 7ఐ ప్రో యోగా 7ఐ ఉన్నాయి. ఈ ల్యాప్‌టాప్‌లు అన్నీ కూడా 12వ తరపు ఇంటెల్ కోర్ ప్రాసెసర్లు, వేగవంతమైన గ్రాఫిక్స్ మెరుగైబ్యాటరీ పనితీరు సస్టెయినబల్ డిజైన్ కలిగి వినియోగదారుల కోసం లెనొవో స్మార్ట్టర్ ఆవిష్కరణలకు తొడ్పడతాయి. ఈ నూతన సస్టెయినబల్ జ్యువెల్ టోన్డ్ పనితనం మరియు స్మార్ట్ ఏఐ శక్తివంతమైన యోగా ల్యాప్‌టాప్‌లను వినియోగదారుల పనితీరు అంచనా వేయడానికి స్మార్టర్, హై పెర్‌ఫార్మెన్స్ గేమింగ్ టంటెంట్ సృష్టి పరిమితిలను పెంచడానికి రూపొందించబడ్డాయి.

# ఫ్యాషన్ ఫియస్టాలు లక్ష్యంగా టెక్నో

అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

అంతర్జాతీయంగా సుప్రసిద్ధమైన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ టెక్నో మొబైల్ ప్రపంచంలో ఎక్కువ మంది అభిమానించే ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ మ్యాగజైన్ కాస్మోపాలిటన్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుని అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న కామన్ 19ప్రో 5జీ స్మార్ట్‌ఫోన్ విడుదల చేసింది అత్యంత విలాసవంతమైన ఫ్యాషన్ కార్యక్రమం స్టైలిష్ ఎఫైర్‌లో ఈ మొబైల్ హ్యాండ్‌సెట్ విడుదల చేశారు. ఢిల్లీలో అత్యంత ఆకర్షణీయమైన ఫ్యాషన్ ఇన్‌ఫ్లూయెన్సర్లు, డిజైనర్లు, పరిశ్రమ నిపుణులు ఈ ఫ్యాషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ తాజా ఆవిష్కరణ కామన్ సిరీస్‌లో భాగంగా కామన 19ప్రో 5జీ ఇటీవల విడుదల చేసిన కామన్ అత్యాధునిక వెర్షన్, గత వెర్షన్‌లో పరిశ్రమలో మొట్టమొదటిసారిగా 64మెగా పిక్సెల్ కెమెరాను ఆర్‌జీబీడబ్ల్యు సెన్సార్‌తో విడుదల చేస్తే ప్రో 5జీ వెర్షన్ లో ఆర్‌జీబీడబ్లు తో పాటుగా ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ మరియు హైబ్రిడ్ ఇమేజ్ స్టెబిలైజేషన్ ఉంటాయి.

# కెవీబీ ద్వారా జెఎస్‌టీ చెల్లింపులు

అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త

కరూర్ వైశ్యా బ్యాంక్ వినియోగదారులు ఇప్పుడు తమ జీఎస్‌టీ చెల్లింపులను బ్యాంక్ ద్వారా చేయవచ్చు,జీఎస్‌టీ రెమిటెన్స్‌లను ఆమోదించగల బ్యాంక్‌లలో ఒకటిగా కేవీబీ అధికారం పొందింది. జీఎస్‌టీ చెల్లింపులను కెవీబీ ఇటర్నెట్ బ్యాంకింగ్ సౌకర్యం మరియు కౌంటర్ ల ద్వారా చేయవచ్చు కెవీబీ ఇప్పటికే పన్నుల సేకరణ కోసం అధీకృత బ్యాంక్‌గా గుర్తింపు పొందింది. ఈ బ్యాంక్ ఇప్పటికే గుర్తింపు పొందింది. ఈ బ్యాంక్ ఇప్పటికే కస్టమ్స్ డ్యూటీ చెల్లింపులను ఆన్‌లైన్ లో ఐస్‌గేట్ ద్వారా స్వీకరించేందుకు అధికారం కలిగి ఉంది. బ్యాంక్ ఎండీ రమేష్‌బాబు మాట్లాడుతూ కెవిబీ ద్వారా జీఎస్‌టీ చెల్లింపులను సాధ్యం చేయడనున్నది తమ వినియోగదారుల సుదీర్ఘకాల అవసరాన్ని తీరుస్తుందని అన్నారు.

# ఫ్రూట్ దోపిడి ...

7వపేజీ తరువాయి

రెండు చేతులా సంపాదిస్తున్నారు. పండ్ల వ్యాపారాలపై దళారి వ్యవస్థ బారీ దోపిడికి తెరలేపుతోంది. సీజనల్‌గా లబించే అనేక పండ్లు నగరవాసులకు తక్కువ దరలకు లబించకుండా పోతున్నాయి. ఎన్నో ఏళ్ళుగా పండ్ల వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా వ్యాపారాలు సాగిస్తున్నా పట్టించుకుంటున్న అదికారులు లేరని చెప్పాలి. కోట్ల రూపాయలలో వ్యాపారాలు సాగుతున్నప్పటికీ విజిలెన్స్ , ఇతర పర్యవేక్షణాదికారులు పండ్ల వ్యాపారాలపై దృష్టి సారించడం లేదు. శ్రావణమాసంలో మహిళల భక్తిని అడ్డం పెట్టుకుని అందినంత దోచేసుకుంటున్నారు. పూర్ణామార్కెట్‌లో జరిగే అరటిగెళ వ్యాపారాల నుంచి పాత బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఫ్రూట్ మార్కెట్‌లో కూడా ఈ బారీ దోపిడి జరుగుతునే ఉంది. గత 15 రోజులుగా మహిళల అవసరాలను అడ్డుపట్టుకుని పండ్ల ధరలను అమాంతంగా పెంచుకుపోతున్నారు. ఈవారం బుధ, గురువారాల్లో డజను సాదారణ అరటిపండ్లు రూ. 100, కాస్తా పెద్ద అరటిపండ్లు రూ. 120కు అమ్ముడయ్యాయి. భక్తులు అరటిపళ్ళు కొనలేక నానా అవస్థలు పడుతున్నారు. గత పదిహేను రోజులుగా ఇదే పరిస్థితి నెలకొనగా దరల స్థిరీకరణకు ఎలాంటి చర్యలు జిల్లా యంత్రాంగం పట్టించుకోవడం లేదు. పూర్ణామార్కెట్‌లో రూ. 200 ఉండే సాదారణ అరటి గెల రూ. 800 దాటి అమ్ముడయింది. ఈ ధరలతో చిల్లర వ్యాపారులు, బండ్ల వ్యాపారులు కొనుగోలు చేస్తూ వాటిపై మరో రూ. 200 వేసుకుంటూ అరటి పండ్లు అమ్ముకుంటున్నారు. వాస్తవానికి ఈ పెరిగిన దరలేవీ రైతులకు చేరడం లేదని రైతులు అంటున్నారు. ఒక్కో గెల రూ. 70 నుంచి 80కే కొనుగోలు చేస్తూ పంటను మద్యవర్తులు తరలిస్తున్నట్టు మార్కెట్‌లో వ్యాపారాలు చేస్తున్న రైతులు చెబుతున్నారు. మద్యవర్తులు, ఆపై మార్కెట్‌కు చేరిన పండ్లపై ఇక్కడి వ్యాపారులు అరవైశాతం మేరకు లాభం వేసుకుంటూ పండ్లను విక్రయిస్తున్నట్టు తెలుస్తుంది. అరటిలాగే ఇతర అన్ని పండ్లు మార్కెట్ మాయాజాలంలో ఇరుక్కుంటున్నాయి. ఏపిల్స్ అతి చిన్నవి ఐదు పండ్లు వంద రూపాయలకు ఇస్తున్నారు. , కొద్దిగ పెద్దవి వందరూపాయలకు మూడు, నాలుగు ఇస్తున్నారు. మేలిమైన అపిల్స్ ఒక్కోటి రూ. 60 వరకు అమ్ముడవుతున్నాయి. చిన్న బత్తాయి కూడా వంద రూపాయాలకు పది పండ్లు కూడా ఇవ్వడం లేదు. నేరేడు పండ్లు మరింత ప్రియంగా ఉన్నాయి. ఈ సీజన్‌లో లభ్యమయ్యే నేరేడు ఇబ్బడిముబ్బడిగా రావాల్సి ఉంది. కాని పండుగల నేపద్యంలో మార్కెట్‌కు పెద్ద సంఖ్యలో రావడం లేదని తెలుస్తుంది. లబిస్తున్న నేరేడు కూడా చాలా దారుణమైన దరలతోనే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. ఇక దానిమ్మ రూ. 100కు నాలుగు అవి కూడా చిన్నవి, పెద్ద దానిమ్మ అయిదే వందకు మూడు కూడా ఇవ్వడం లేదు. ఇక ఎక్కడబడితే అక్కడ లబ్యమయ్యే జామ కూడా అందని ద్రాక్షలా మారింది. నాణ్యమైన జామకాయలు మార్కెట్‌లో లబించడం లేదు. ప్రమాదకరమైన విషయమేంటంటే జామకాయలో తెల్లని పురుగులు ఉంటున్నాయి. జాగ్రత్తగా చూడకుండా తినేస్తే పురుగులు పొట్టలోక పోతుంటాయి. జామ చిన్నపాటి మెత్తగా ఉంటే అనుమానించి పురుగులను పర్యవేక్షించాలి. లేదంటే జామ రంగులో ఉండే తెల్లని పురుగులు తెలియకుండానే పొట్టలోకి పోతుంటాయి. దీంతో చిన్నపిల్లలకు విరేచనాలు , జ్వరాలు వచ్చే అవకాశాలు లేకపోలేదు. మార్కెట్‌లో అనేక వస్తువులు ఎంఆర్‌పి అంటూ విక్రయాలు జరుగుతుంటాయి. ఎంఆర్‌పి కంటే ఎక్కువగా విక్రయాలు జరిగితే పిర్యాదు చేయడానికి కొంత అవకాశాలున్నాయి. పండ్ల వ్యాపారాలు వచ్చేసరికి ఎవరికి పిర్యాదు చేయాలో అంతుచిక్కని ప్రశ్నగా మారింది. వ్యాపారస్తులు కూడా పచ్చివి అదే రోజు విక్రయాలు సాగించాలని, మిగిలిపోతే నష్టపోతామన్న సాకును చూపించి తప్పించుకుంటున్నారు. అలాగని తక్కువ దరలకు విక్రయించే పరిస్థితి లేదు. పండుగలు, ఇతర మంచి రోజుల్లో అన్ని పండ్లు దరలు ఒకేసారి బారీగా పెంచుకుపోతున్నారు. పండ్ల వ్యాపారాలపై విజిలెన్స్ తనికీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. పూర్ణామార్కెట్ అరటిపండ్ల వ్యాపారులు మరింతగా దోచుకునేందుకు దరలు పెంచడంతో నగర వ్యాప్తంగా అరటి దరలు అమాంతం పెరిగిపోతున్నాయి. ఇటు రైతులకు లబ్ది చేకూరడం లేదు. అలాగని కొనగోలుదారులు నష్టపోతున్నారు. మద్య ధళారులు అందినంత దోచుకుంటున్నారు. పండ్ల వ్యాపారాల్లో దళారి వ్యవస్థ అత్యంత పట్టిష్టంగా ఉందన్నది తెలిసిందే. సీజన్‌లో లబ్యమయ్యే ద్రాక్ష కూడా కిలో వంద రూపాయలు దాటి విక్రయాలు సాగిస్తున్నారు. నల్ల ద్రాక్ష రుచిగా , మంచివిగా చెబుతారు వాటి ధర రూ. 150పైగానే ఇలా ఎవరికి నచ్చిన ధరలు వారు చెబుతూ భక్తులను , పండ్లు తినే వారికి బాదుడే ... బాదుడులా పరిస్థితి మారింది. ఇక వరలక్ష్మీ వ్రతాలకు పూలు మరింత ప్రియమయ్యాయి. నగరంలోకి వచ్చే అన్ని రకాల పూలు కొనలేని స్థితిలో ఉన్నాయి. బంతి రూ. 20లోపు ఇవ్వడం లేదు. ఒక్కో బంతి సుమారు రూ. 5 పడుతుంది. సన్నజాజి, మల్లిపూలు మూర రూ. 100 , ఇష్టముంటే కొనమంటున్నారు. పూలు లేకుండా వ్రతాలు చేయలేరు కాబట్టి వ్యాపారులు చెప్పినంత దరలకే కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది. పూలు, పండ్లు విక్రయాలపై జిల్లా యంత్రాంగం ధృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పూలు, పండ్లుపై అదికారగణం నిర్లక్ష్యం వహించకుండా కోట్ల రూపాయలతో జరిగే వ్యాపారాలైన వీటిపై విజిలెన్స్ దర్యాప్తు నిర్వహిస్తే దళారి వ్యవస్థకు చెక్ పడుతుంది. నగరవాసులు సీజనల్ పండ్లు తిని ఆరోగ్యాన్ని పరిరక్షించే అవకాశాలు ఏర్పడతాయి. దీనిపై జిల్లా అదికారులు, పోలీస్‌శాఖ స్పందించి భారీగా పెరుగుతున్న పండ్లు, పూలు దరల స్థిరీకరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# రంగు మారిన తీరం

7వపేజీ తరువాయి

వివరించారు. ఇసుక ఆకస్మాత్తుగా నల్లగా ఎందుకు మారిందన్న దానిపై ఆంధ్రా యూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర నిపుణుకు ప్రొ.ధనుంజయరావు మాట్లాడుతూ సముద్రంలోని మురుగు అప్పుడప్పుడు ఒడ్డుకు కొట్టుకొచ్చినపుడు ఇలా మారుతుందన్నారు. సముద్రంలోని ఇనుప రజను ఎక్కువశాతం ఒడ్డుకు కొట్టుకొచ్చినప్పుడు కూడా ఇలానే మారుతుందన్న ఆయన ఇసుకను పరిశోధిస్తే అసలు విషయం తెలుస్తుందని అన్నారు. ఇప్పటికే సముద్ర తీర ప్రాంతంలో పలు ఫార్మా సంస్థలు ఏర్పాటయ్యాయి. కొంత కాలుష్య భయం స్థానికంగా వెటాడుతోంది. సముద్ర ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇస్తే అంతంత మాత్రంగా ఉన్న పరిస్థితి పూర్తిగా అదుపుతప్పే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

## అసలెందుకిలా నల్లబోయింది?

ఉన్నట్టుండి విశాఖ తీరంలోని తెల్లని ఇసుక తిన్నెలు నల్లగా మారిపోయాయి. సముద్రంలో నుంచి బొగ్గు పొడి గుట్టలుగా కొట్టుకొచ్చిందా అన్నట్లు ఆర్కే బీచ్‌లోని ఇసుక నల్లటి కాటుకులా మారిపోయింది. దీంతో జనం హడలిపోతున్నారు. ఈ రోజు పౌర్ణమి. అందునా రక్షా బంధన్ పండుగ. ఉదయం విశాఖ ఆర్కే బీచ్‌కువచ్చిన వాకర్స్ రంగు మారిన ఇసుకను చూసి ఆశ్చర్యపోయారు. నిన్నటివరకు మామూలుగా ఉన్న ఇసుక తెల్లారేసరికి రంగు మారటంపై ప్రజల్లో అందోళన నెలకొంది. భయంతో ప్రజలు అటువైపు వెళ్లడమే మానేసిన పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడూ తీరంలో సందడిచేసే జనం ఇప్పుడు అటు తొంగి చూడ్డానికే భయపడుతున్నారు. అసలేం జరిగిందో, ఏదైనా ప్రమాదం పొంచిఉందేమోనని హడలెత్తిపోతున్నారు శాస్త్రవేత్తలు సాధారణంగా క్రియాశీల అగ్నిపర్వతం సమీపంలో ఉన్న బీచ్‌లలో ఈ తరహా నల్లటి ఇసుక కనిపిస్తుందంటున్నారు. లావా, బసాల్ట్‌రాక్స్, ఇతర నల్లరంగు రాళ్లు, ఖనిజాలతో కూడిన రాళ్ల కోతకు గురై ఇసుక నల్లగా మారుతుందంటున్నారు. భారత్‌లో సైతం నల్ల ఇసుక బీచ్‌లున్నాయి. త్రివేండ్రంలోని కేవలం బీచ్, గుజరాత్‌లోని దుమన్ బీచ్ లోని ఇలా ఇసుక నల్లగా ఉంటుంది. అయితే మన విశాఖ తీరం నల్లబడిందెందుకో ఇంకా పరిశోధకులు ధృవీకరించాల్సి ఉంది.

# డ్రంక్ అండ్ డ్రైవర్లపై కొరడా..!

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

మద్యం తాగి వాహనాలను నడిపే వాళ్లలో మార్పు రాకపోవడంతో దండించినా మార్పు తీసుకురావడానికి విశాఖ ట్రాఫిక్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎడిసిపి షేక్ అరిపుల్లా పర్యవేక్షణలో డ్రంక్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భీమిలి పిఎస్ పరిధిలో 4 గురు, ఆనందపురం పిఎస్ పరిధిలో 7 గురిని మద్యం సేవించి వాహనాలు నడుపుతునట్టు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పట్టుబడిన వారిని గురువారం భీమిలి 14వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వద్ద హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో సెక్షన్ 185 ఎంవి యాక్ట్ ప్రకారం ఒక్కొక్కరికి ఐదు రోజుల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారు. జరిమానా చెల్లించని ఎడల, మరో మూడు రోజుల అదనముగా జైలు శిక్ష అనుభవించవలసిందిగా తీర్పు వెల్లడించారు. నిందితులను, శిక్ష అమలు నిమిత్తము సెంట్రల్ జైల్‌కి తరలించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పాల్గొన్న అధికారులు, సిబ్బందిని సీపీ శ్రీకాంత్ అభినందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏడిసిపి అరిఫ్ ఉల్లా మాట్లాడుతూ వాహనదారులు, వాహనముల నడుపునప్పుడు మద్యం మత్తుకి దూరంగా ఉంటూ, అప్రమత్తంగా ఉండాలని తద్వారా వాహనదారులు తమను కాపాడుకొంటూనే, పాదచారుల భద్రత కాపాడాలని సూచించారు .మద్యం సేవించి వాహనాలు నడుపుతూ కోర్ట్ శిక్షల ద్వారా తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

## జైలు శిక్ష పడిన మందుబాబులు వీరే...

మద్యం సేవించి వాహనాలు నడిపి పోలీసులకు చిక్కి జైలు పాలైన ఎల్.వి పాలెంకు చెందిన ఆరిపాక వెంకటేష్, ఒడిస్సాకు చెందిన కార్తీక్ రౌత్రాయ్, దుక్కవానిపాలెంకు చెందిన ఇలీపిల్లి సురేష్, జయంతి వర్మ అగ్రహారంకు చెందిన చుక్కారాముడు, ఆనందపురంకు చెందిన లోడగల బంగారయ్య, రొంగలి గురువు నాయుడు, బంటుపల్లి కల్లాలకు చెందిన పొట్నూరి సన్యాసినాయుడు,భోగాపురంకు చెందిన కర్రోతు నారాయణరావు, భీమిలికి చెందిన చైతన్య, పి.సంజీవరెడ్డి, చుక్కా రాజేష్‌లను శిక్ష అమలు నిమిత్తము సెంట్రల్ జైల్‌కి తరలించారు.

# రెండు దుకాణాల లీజుకై బహిరంగ వేలం

## -17న విశాఖ సిటీ పోలీస్ నిర్వహణ

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగర పరిధి, కేజీహెచ్ డౌన్, రక్ష ప్లాజా షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న 12, 25 నెంబర్లు కలిగిన దుకాణాలను లీజు నిమిత్తం బహిరంగ వేలం వేయనునట్టు సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. లీజు నిమిత్తం నిర్వహించబోయే బహిరంగ వేలం ప్రక్రియ నియమ నిబంధనలకు లోబడి జరుగునని పేర్కొన్నారు. దుకాణాలకు అడ్వాన్సు చెల్లించి, ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో 10 శాతం అద్దె పెంచబడునని పేర్కొన్నారు. ఆసక్తి గల సభ్యులు ఈ నెల 17వ తేదీ, ఉదయం 11 గం.లకు సిటీ పోలీస్ ఆర్మడ్ రీజర్వ్ బ్యారెక్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్‌లో ఓపెన్ ఆక్షన్ లో పాల్గొనవల్సిందిగా పేర్కొన్నారు.

## విధులకు ఉపాధ్యాయులు గైర్హాజర్.. మూతబడిన పాఠశాల

**డుంబ్రిగూడ, ఆగస్టు 12 ప్రభాతవార్త**



మండలంలోని కితలంగి పంచాయితీ కొంతుగుడ గ్రామంలోని ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు గురువారం విధులకు గైర్హాజర్ కావడంతో ఆ పాఠశాల మూతపడింది. గురు వారం పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు సమయానికి ఉపాధ్యాయులు హాజరు కాకపోవడంతో సుమారు పదకొండున్నర గంటల వరకు అక్కడే వేచి ఉన్న విద్యార్థులు ఆ తర్వాత ఇంటి ముఖం పట్టారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నా రని,ఇద్దరు కూడా సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థులకు సక్రమంగా విద్యాబోధన జరగ డంలేదని గ్రామస్తులు అంటున్నారు. తరచుగా ఇదే పరిస్థితి నెలకొంటుందని ఆ గ్రామస్తులు ఆరోపి స్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఉపాధ్యాయులు విధులకు సమయపాలన పాటించడం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. తక్షణమే సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## గిరిజన ప్రాంత సమస్యలు ప్రభుత్వానికి పట్టవా: మాజీ మంత్రి కిడారి

**ముంచంగిపుట్టు, ఆగస్టు 12 ప్రభాతవార్త**




అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయితీ బొండపుట్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన బాదుడే బాదుడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం గిరిజన ప్రాంతాన్ని గాలికి వదిలేశారని గిరిజన ప్రాంతాల్లో సమస్యలు వైసిపి ప్రభుత్వానికి పట్టవా అని బోండపుట్ గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించాలని, మంచినీరు సమస్య తీవ్రత అధికంగా ఉందని కనీసం పిల్లలు చదువుకోవటానికి స్కూల్ బిల్డింగ్ లేక చదువుకునే పిల్లలు స్కూల్‌కి దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందని గిరిజన పక్షపాతి అని చెప్పుకునే వైసిపి ప్రభుత్వం ప్రజలను గాలికి వదిలేశారని నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానికి అంటే విధంగా ఉన్నాయని పెట్రోల్ డీజిల్ ధరలు పెరగటం వల్ల సామాన్య ప్రజల గుండెలో గుదిబండగా మారాయని పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్రంలో అరచకపాలన సాగిస్తోందని ఎద్దేవా చేశారు బొందపుట్ గ్రామంలో స్కూల్ బిల్డింగ్, మంచి నీటి సమస్య రోడ్డు సమస్యలు వెంటనే పరిష్కరించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వనభాసింగి సర్పంచ్ లక్ష్మణ్, దారెల సర్పంచ్ పాండు రంగ స్వామి, మండల టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మజ్జి చిన్ని బాబు, టీడీపి నాయకులు అర్జున్, బుద్దు, ప్రసాద్, కామేష్, ఐటీడీపి కో-కన్వీనర్ శివ సాగర్ టీడీపీ సోషల్ మీడియా ప్రతినిధి మురళి తదితరులు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కిముడు దేవన్న కుటుంబానికి కిడారి పరామర్శ

**ముంచంగిపుట్టు, ఆగస్టు 12 ప్రభాతవార్త**



అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయితీ కొండపడ గ్రామానికి చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ కిముడు దేవన్న గత కొద్ది రోజుల క్రితం స్వర్గస్తులైన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ కొండపడ గ్రామానికి చేరుకుని మాజీ సర్పంచ్ దేవన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ దేవన్న కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని ధైర్యంగా ఉండాలన్నారు. అనంతరం కించాయిపుట్ పంచాయితీ పెదపుట్టు గ్రామంలో సోరుకొండ గోపాల్ భార్య సోరుకొండి నాగమ్మ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట వనభాసింగి సర్పంచ్ లక్ష్మణ్, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, మండల టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మజ్జి చిన్ని బాబు, మాజీ సర్పంచ్ త్రినాథ్ టీడీపి నాయకులు అర్జున్, బుద్దు, ప్రసాద్, కామేష్, ఐటీడీపి కో-కన్వీనర్ శివ సాగర్ టీడీపీ సోషల్ మీడియా ప్రతినిధి మురళి తదితరులు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్కా చెల్లెమ్మలకు అండగా ఉంటా: సర్పంచ్

**ముంచంగిపుట్టు, ఆగస్టు 12 ప్రభాతవార్త**



రాఖీ పౌర్ణమి రోజున అన్నా చెల్లెళ్ళు రాఖీ కట్టి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాండు రంగ స్వామి మాట్లాడుతూ అక్కా చెల్లెమ్మలు, మహిళలకు సమస్య వచ్చినప్పుడు అండగా ఉంటానని మహిళలను ఎప్పుడూ గౌరవించాలని ఆయన అన్నారు.

## పంచాయితీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతి

**ముంచంగిపుట్టు, ఆగస్టు 12 ప్రభాతవార్త**



జర్జుల పంచాయితీలో నెలకొన్న సమస్యలపై అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందించడం జరిగిందని సంతోషి, శిర్గం పుట్టు, అమలాగూడ, బొడిలిగూడ గ్రామాలకు మంచి నీరు సమస్యలు, మట్టి రోడ్లు, గ్రావెల్ రోడ్లు, బురదగుంట, అంబపడా, టంకాపుట్టు, బర్లడ కులాలకు, సిర్లంపుట్టులకు తారు రోడ్లు, పెండింగ్ ఇల్లుల బిల్లులు, ఎలిజిబుల్‌లో ఉన్న లబ్ధిదారులకు కొత్తగా ఇల్లులు మంజూరు చేయాలని పలుమార్లు వినతిపత్రం అందించినా ప్రయోజనం లేదని చెప్పగా జేసి సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అలాగే ఈ సమస్య పట్ల ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈకి పిలిచి వెంటనే జల జీవన్ మిషన్ క్రింద బోర్ సహాయంతో 5గ్రామాలకు గ్రావిటి మంజూరు చేయాలని కోరారు. ఈ వినతిపత్రం అందించడానికి వైసీపీ యువజన విభాగం పాంగి సద్మారెడ్డి, కోళా రాంబాబు, పాంగి చందర్‌రావులు వినతిపత్రం అందించారు.

## రైతులకు పథకాలపై శిక్షణ

**యలమంచిలి, ఆగస్టు 12 ప్రభాతవార్త**



యలమంచిలి వ్యవసాయ కార్యాలయంలో మండలంలో రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులకు యలమంచిలి వ్యవసాయ అధికారి స్వప్న ప్రస్తుతం సీజన్లో రైతులకు కోసం చేపడుతున్న వివిధ రకాల పథకాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పీఎం కిసాన్ క్రింద కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకానికి అర్హత కలిగిన ప్రతీ రైతు 15వ తేదీలోగా రైతులు గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రానికి వెళ్లి ఈకెవైసి బయోమెట్రిక్ చేయించుకున్నట్లయితే పీఎం కిసాన్ డబ్బులు అకౌంట్లో పడటం జరుగుతోందని, మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో అర్హులైన రైతు జాబితా ప్రదర్శించడం జరిగిందని ముఖ్యంగా ఈ క్రాప్ యాప్‌లో రైతు పండించే ప్రతీ పంటను నమోదు చేయాలని సూచించారు. దీనికి ప్రతీ రైతు భూమి పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్లు పుస్తకం, ఫోను నెంబరు వంటి సమాచారం ఈ పంట నమోదు సమయంలో అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ క్రాప్ యాప్‌లో పంటను నమోదు చేసుకోవడం వలన వ్యవసాయ రుణాలు బ్యాంకు నుండి పొందవచ్చని పంట బీమా పథకానికి వర్తింపజేయుటకు, గిట్టుబాటు ధరకు అమ్ముకోవడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వివిఎఎ బ్లేసి, రీనా, సుగంధి, లలిత, స్వాతి, దివ్య, అరుణ, అనురాధ, పులపర్తి గ్రామ రైతు సలహా మండలి సభ్యులు కంటే శ్రీనివాసరావు, ఏఈఓ దేవుడు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోటీలు



**యలమంచిలి, ఆగస్టు 12 ప్రభాతవార్త**

75 సం.లు స్వాతంత్ర దినోత్సవం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆజాది కా అమృత్ కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల మైదానంలో 8,9 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను గురువారం యలమంచిలి మున్సిపాలిటీ చైర్ పర్సన్ రామాకుమారి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుకుమార్ వర్మ మాట్లాడుతూ పిల్లలకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని క్రీడల్లో రాణించాలని కోరారు. పిల్లలకు క్రీడలు ఎంతో ఉపయోగమని చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించాలని తెలి పారు. అనంతరం చైర్‌పర్సన్ రమాకుమారి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో కబాడ్డీ కోకో వాలీ బాల్ పోటీల్లో పట్టణంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. వాలీబాల్ బాలికలు విభాగంలో గర్ల్స్ స్కూల్ ప్రథమ స్థానంలోనూ కొత్తపేట స్కూలు ద్వితీయ స్థానంలో నిలి చారు. బాలుర విభాగంలో సామలింగపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం కొత్తపేట బాలురు ద్వితీయస్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు తహశీల్దార్ రాణి అమ్మాజీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ టౌన్ ఎస్ఐ అమన్‌రావు కమిషనర్ కృష్ణవేణి, యలమంచిలి వైసిపి పట్టణ అధ్యక్షుడు దొర వివిధ ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు గర్ల్స్ హైస్కూల్ నుండి ఇందు సూర్యప్రభ చందు శ్రీనివాస్ శివ చిరంజీవి, పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు సంక్షేమ పథకాలు

**యలమంచిలి, ఆగస్టు 12 ప్రభాతవార్త**



యలమంచిలి మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం లో జరిగింది. శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి చైర్మన్ పి.సుబ్బరాజు వర్మ ఎంపీపీ గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవిందు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ పంట నమోదు కార్యక్రమం గ్రామంలో ఉన్న రైతులు అందరికి తెలిసేలా దండోరా వేసి ఈ పంట నమోదు వలన కలిగే ప్రయోజనాలు వివరించి రైతు అందరినీ చైతన్య పరచి ఈ పంట నమోదు చెయ్యాలని ఎంపీపీ గోవింద్ కోరారు. మైక్రో ఇరిగేషన్ పథకంలో రైతులకు అవగాహన కల్పించి బిందుసేద్యం, స్పింకర్ల పైపులు కోసం అర్హులైన రైతులకు రిజిస్ట్రేషన్ చేసి సకాలంలో అందేలా చూడాలని, రైతు భరోసా కేంద్రం ద్వారా ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు సరఫరా చెయ్యడం జరుగుతోందని రైతు సోదరులు వినియోగించుకోవాలని కోరారు. వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలకు వ్యక్తి గతంగా రాయితీ ఇవ్వాలని రైతులు కోరారు. సుబ్బరాజు వర్మ, పశువైద్యాధికారి డాక్టర్ దేవరాజు, వ్యవసాయ అధికారి స్వప్న, వివిఎ అనురాధ, బ్లేసి, రీనా, దివ్య, అరుణ, లలిత స్వాతి, సుగంధి ఏఈఓ దేవుడు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వరం.. విద్యా దీవెన పథకం



**యలమంచిలి, ఆగస్టు 12 ప్రభాతవార్త**

యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ గోవింద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రమా కుమారి మాట్లాడుతూ జగనన్న చదువుకునే నిరుపేద విద్యార్థులకు చదువును మధ్యలో ఆపకుండా కొనసాగించేందుకు జగనన్న విద్యాదీవెన పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత చదువులకు ఈ విద్య దీవెన పథకం ఒక వరమని అన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ బెజ వాడ నాగేశ్వరరావు పట్టణ వైసిపి అధ్యక్షుడు ఎర్రయ్యదొర కౌన్సిలర్ మరినేశ్వరరావు, అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో మూడవ శుక్రవారం పూజలు

**పి.ఎం.పాలెం, ఆగస్టు 12 ప్రభాతవార్త**



మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు మీద కొలువైవున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మ వారి ఆలయంలో శుభకృత్ నామ సంవత్సరం వర్ష ఋతువు శ్రావణ మాసం శుక్ల పక్షం పౌర్ణమి తిథి తాత్కాల బహుల పాడ్యమి (జంధ్యాల పౌర్ణమి, రాఖీ పౌర్ణమి) శుక్రవారంను పురస్కరించు కొని అమ్మవారికి నిత్యార్చనతో పూజలు ప్రారంభించి, ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన, మొదలగు పూజ కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ పూజలను ఆలయ ప్రధాన అర్చకులు, పట్నాల హరిప్రసాద్ శర్మ, హరి చరణ్, హరి స్వామి, శంకర్ స్వామి తదితరులు జరిపించడం జరిగింది. సాయంత్రం అమ్మవారికి పం చామృత సుగంధ జలాభిషేకం జరిపించి, ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. గురువారం సాయం త్రం రాత్రి వేళలో పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పౌర్ణమి పూజా కార్యక్రమాలో భాగంగా పంచా మృత అభిషేకం, ప్రత్యేక అలంకరణ, ఖడ్గ మాలా హోమం, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్ర మాలు జరిపించడం జరిగింది. ఈ సందర్భంగా విశాఖపట్నం వాస్తవ్యులు పి.రామరాజు, దుర్గా వెంకట లక్ష్మి దంపతులు, పి.కళ్యాణ్ వర్మ, శ్రీమతి పూజా వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో ఉద యం చక్కెర పొంగలి, సాయంత్రం తీపి బూంది ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ప్రసాదం ను భక్తు లకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేయడం జరిగింది. అమ్మవారి ఆలయానికి అధిక సంఖ్య లో భక్తులు వచ్చి ప్రత్యేక పూజలలో పాల్గొని అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ధర్మకర్త పిల్లా కృష్ణంనాయుడు, శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరి బాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీని వాసరావు, సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పొట్నూరి హరికృష్ణ, పిల్లా మోహన్ శివ కృష్ణ, కేశనకుర్తి అప్పారావు, పిల్లా సన్యాసిరావు, దుక్క వరం, నాగోతి అప్పలరాజు, గ్రామ పెద్దలు పీస రామా రావు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు ముఖ్య సభ్యులు పిల్లా అప్పన్న, పిల్లా వెంకటరమణ, ఎం.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎన్‌టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి : సీఐటీయు



**అరకులోయ, ఆగస్టు 12 ప్రభాతవార్త**

పాడేరు ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న హెచ్ఎన్‌టీసీ కార్మికుల సమస్య పరిష్కారం చేయాలని శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పాడేరు ప్రాజెక్ట్ అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలదేవ్ మాట్లాడుతూ పద్మాపురం, కొత్తవలస, చింతపల్లి లో 70 మంది కార్మికులు పని చేస్తున్నారని వీరికి 2021 సంవత్సరం 3 నెలల జీతాలు బకాయి ఉం దని చెల్లించకుండా అనేక సాకులు చెబుతున్నారని, 2010-11 ఈపిఎఫ్ డబ్బులు కార్మికుల నుండి వసూలు చేసి జమ చేయలేదని అధికారులకు అనేకమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా కనీసం చర్యలు తీసుకోవడం లేదని, 2021-2022 కలెక్టర్ గెజిట్ ప్రకారం పెరిగిన జీతాలు చెల్లించాలని, కార్మి కులకు రిస్క్ అలెవెన్స్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో పద్మాపురం, కొత్తవలస, చింతపల్లి హెచ్ఎన్‌టిసి కార్మికులు పండు, అప్పలరాజు, కొండబాబు, నల్లబాబు, నగూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ లైబ్రేరియన్స్ డే

**అరకులోయ, ఆగస్టు 12 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలిలో లైబ్రెరీ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ లైబ్రేరియన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సముపార్జన చేసుకోవాలన్నారు. అదే విధంగా కళాశాల లైబ్రేరియన్ వి.కామేశ్వరరావు మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.సుందరి రాణి, బి.గుర్రయ్య, ఎం.అనితకుమారి, ఎన్.నాగేశ్వరరావు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.రాజు, కె.గోపాలకృష్ణ, జి.సంధ్య, పి.శోభన్, ఎస్.అన్నపూర్ణ, ఎస్.అప్పా రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గాడలో గడపగడపకు..

**నర్సీపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**



నర్సీపట్నం మండలం దుర్గాడ గ్రామంలో గడపగడపకు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పేటలో ఉమాశంకర్ గణేష్ నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ బిల్లులు అందటం లేదని కొంతమంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. బిల్లులు వెంటనే చెల్లించాలని హౌసింగ్ ఏఈ నాయుడును ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామంలో మౌళిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంగన్వాడి కేంద్రం పాఠ శాలను సందర్శించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీపీ స్వర్ణ రాజేశ్వరి మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ సర్పంచ్ నిద్ర లలిత శ్రీనివాసు, అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా పంపిణీ

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 12 ప్రభాతవార్త**



పెదవలసలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం మండలంలో శుక్రవారం పెదవలస, లక్కవరపుపేట గ్రామ సచివాలయాలలో స్వతంత్ర వచ్చి 75 సం.లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగాలో భాగంగా ప్రతీ ఇంటికి జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ జెండాలను సర్పంచ్, ఎంపిటీసీల ఆధ్వర్యంలో వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగిందని ఇంటి పైన రెపరెపలాడే విధంగా చూడాలని కోరుతున్నామన్నారు.

## గ్రంథాలయ పితామహులు రంగనాథ్ ఆదర్శనీయుడు



**నర్సీపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**

విలువలకు, నిబద్ధతకు మారుపేరైన గ్రంథాలయాల పితామహుడు ఎస్.ఆర్. రంగనాథన్ ఆదర్శనీయులని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె.త్రిమూర్తులు కొనియాడారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన ఎస్.ఆర్.రంగనాథన్ జయంతి, లైబ్రేరియన్స్‌డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనం తరం విశ్రాంత గ్రంథపాలకులు జి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఎస్.ఆర్.రంగనాథన్ గొప్ప తనాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సీనియర్ రిటైర్డ్ లైబ్రేరియన్ కన్నబాబు మాట్లాడుతూ అందరిలోను చదివే అలవాటును పెంచాలన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ అసిస్టెంటు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్స్ వరాహమణి అప్పలనాయుడు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. లైబ్రేరియన్ ఎన్.రాజుబాబు వందన సమర్పణ చేశారు. లైబ్రేరియన్ డే సందర్భంగా విశ్రాంత గ్రంథపాలకులు కళ్యాణి, త్రిమూర్తులను సన్మానించారు.

## దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నర్సీపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**



నర్సీపట్నం శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా మూడో శుక్రవారం దుర్గాదేవిని ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. శ్రావణమాసానికి ప్రత్యేకమైన విశిష్టత ఉండబట్టి శుక్రవారం భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.

## 17న మండల ప్రజా పరిషత్ సమావేశం

**నర్సీపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**

నర్సీపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం బుధవారం 17 ఆగస్టు మధ్యాహ్నం 2.30గం.కు నర్సీపట్నం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించబడునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

## టీచ్ టూల్‌పై శిక్షణా కార్యక్రమం



**నర్సీపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**

సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (సాల్ట్) శిక్షణ కార్యక్రమం సమగ్ర శిక్ష, ఎస్‌సిఇఆర్‌టి, ఎల్ఎఫ్ఈల ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ సూచనల మేరకు తరగతి గది పరిశీలనపై టీచ్ టూల్ అనే మదింపు సాధన, విషయసేకరణలపై తొమ్మిది రోజుల శిక్షణా కార్యక్రమం నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెయిన్ నందు ఆగస్టు 4 నుండి 13 వరకు జరుగుచున్నది. ఈ శిక్షణలో 8 మండలాల ప్రధానోపాధ్యాయులు సిఆర్‌పిలు పాల్గొని ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తరగతి గది పరిశీలన అంశాలపై తర్ఫీదు పొందుతున్నారు. ఈ పరిశీలన అంశాలను టెక్ ఏపీ యాప్ ద్వారా అప్లోడ్ చేయుట ఇతర అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్‌గా ఎంఈఓ సాయి శైలజ వ్యవహరిస్తూ ఉండగా మాస్టర్ ట్రైనీలుగా డైట్ లెక్చరర్ సిపి సోమయాలు, చిరంజీవిలు శిక్షణను అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయుని డి.రత్నం, ఇతర ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించబడుతోందని తెలిపారు.

## అద్భుతంగా ఆజాది కా అమృత్ మహోత్సవ్

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 12ప్రభాతవార్త**



మండలంలో పెదవలసలో ఆజాది కా అమృత మహోత్సవంలో భాగంగా త్రివర్ణ పతాకాన్ని చేతపట్టుకుని అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు మమేకమై ర్యాలీలతో భరత మాతకు జేజేలు పలుకుతూ అద్భుతంగా జాతీయ జెండాను రెపరెపలాడించి భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సం.లు పూర్తి అయిన సందర్భంగా భారత దేశ ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు మేరకు ఆజాది కా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, చింతపల్లి అడిషనల్ ఎస్పీ తుషార్ ధూడి ఐపీఎస్ సూచన మేరకు స్థానిక జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.అశోక్ కుమార్, 234 బెటాలియన్ బి.కంపెనీ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.పాత్రో ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ బి.కంపెనీ, బలగాలతో పెదవలస జంక్షన్ నుండి సంతబయలు వరకు మువ్వన్నెల భారత జెండాలతో ర్యాలీ నిర్వహించి ఆగస్టు 15 వరకు ప్రతీ ఇంటిపైన భారతీయ మువ్వన్నెల జెండా ఎగుర వేయాలని, ఆజాద్‌కా అమృత మహోత్సవాన్ని ఘనంగా జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి పోలీస్ కానిస్టేబుల్ నానాజీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు, సీఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీమహలక్ష్మి అమ్మవారికి సహస్రనామ అర్చన

**నర్సీపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త**



నర్సీపట్నంలో శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో 3వ శుక్రవారం పురస్కరించుకొని శ్రీ మహలక్ష్మి అమ్మవారిని పళ్ళ రకాలతో అలకరించి సహస్రనామ అర్చన నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా విభిన్న పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారని తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25
శనివారం 13 ఆగస్టు 2022

## అమ్మవారి సన్నిధిలో దాసన్నకు రాఖీ కట్టిన రెడ్డిశాంతి



**పాతపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త :** రక్షాభంధన్ పర్వదినం పురస్కరించుకుని ఎంఎల్ఎ ధర్మాన క్రిష్ణదాస్‌కు పాతపట్నం ఎంఎల్ఎ రెడ్డి శాంతి రాఖీ కట్టి రక్షాభంధన్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం పాతపట్నంలోని శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన మాజీ ఉపముఖ్యమంత్రి, నరసన్నపేట ఎంఎల్ఎ ధర్మాన క్రిష్ణదాస్‌కు సాదరస్వాగతం పలికారు. వేద మంత్రాలతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో ఎంఎల్ఎ రెడ్డిశాంతి రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. పాతపట్నం మండలంలో రక్షాభంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాతపట్నం పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్ల హాఫీజా, చిన్నమ్మడులు సిఐ ఎం.వినోద్ బాబు, ఎస్ఐ ఎన్.కామేశ్వరరావు, స్టేషన్ సిబ్బందికి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి రక్షాబంధన్‌ను జరుపుకున్నారు. అలాగే ఎంపిటిసి పోలాకి రేణుక కూడా రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు.

## ప్రభుత్వజూనియర్ కళాశాల విద్యార్థుల భారీ ర్యాలీ




**పాలకొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త :** అజాద్‌కి అమృత్ మహోత్సవ్‌లో 75 సంవత్సరాల స్వతంత్ర్య వేడుకల్లో భాగంగా పాలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలురు) విద్యార్థినీ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీను ప్రిన్సిపాల్ ఎం. కుమారస్వామి జాతీయజెండా చేతపట్టి ప్రారంభించగా విద్యార్థులు ఆర్టీసి డిపో నుండ ఏలాం కూడలి వరకు దేశక్తి చాటే విధంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. పాలకొండ ఆర్‌డిఓ కె.హేమలత ర్యాలీలో పాల్గొని విద్యార్థులను ఉత్సాహ పరిచారు. ర్యాలీతో పాటు అంశాలల్లో పోటీలు నిర్వహించారు. దేశభక్తి పాటల పోటీలు, వక్తృత్వ పోటీలు, క్విజ్, ఖోఖో, రింగ్‌టెన్నిస్, మ్యూజికల్ చైర్, కబడ్డీ తదితర పోటీలను నిర్వహించారు. విజేతలకు పంద్రాగస్టు దినోత్సవ వేడుకల్లో అందిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ ప్రోగ్రాం అధికారి వెలమల మన్మధరావు, అధ్యాపకులు నారాయణరావు, వెంకటరమణ, చంద్రరావు, రవికుమార్, పాపారావు, విఆర్ఓ బలివాడ సాయి పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీకళాశాలలో..**

పాలకొండ ప్రభుత్వం డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ జి.జనార్ధననాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డిగ్రీకళాశాల నుండి కాంప్లెక్స్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ అంశాలపై పోటీలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.ప్రభాకరరావు, బి.రాజు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడు జగదీష్‌కు బాసటగా రాజేష్



**కవిటి, ఆగష్టు12 ప్రభాతవార్త :** కిడ్నీ బాధితుడు జగదీష్‌కు బాసటగా కళ్యాణి సంస్థల అదినేత,ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన నాయకుడు లోళ్ళ రాజేష్ బాసటగా నిలిచి ఆర్థిక సహకారం అందించారు. మండలం కుసుంపురం పంచాయితీ కళింగపట్నం గ్రామానికి చెందిన కర్రి జగదీష్‌కు కిడ్నీ మార్పిడి అవసరం. పరిస్థితులను కళింగపట్నం కుసుంపురం జనసైనికులు రాజేష్‌కు తెలపడంతో శుక్రవారంనాడు కళింగపట్నం గ్రామానికి చేరి జగదీష్‌కు 3116ఆర్థిక సహకారం అందించారు.ఈ కార్యక్రమములో పలువురు జనసేన సైనికులు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన దేశభక్తి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా దేశభక్తి ఉప్పొంగింది. స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు చిల్డ్రన్స్ కేడెట్ పోలీస్ సంయుక్తంగా ర్యాలీ నిర్వహించారు. ఎంఇఓ కె.అప్పారావు ఈ ర్యాలీ ప్రారంభించారు. సిఐ డి.వి. సతీష్‌కుమార్, టౌన్ ఎస్సై గోవిందరావు, తహశీల్దార్ లావణ్య, మేనేజర్ బెహరా, ఇన్‌చార్జ్ కమిషనర్ హరిమోహన్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రవీంద్ర, ఎస్‌బిఐ మేనేజర్ సునీల్‌కుమార్ తదితరులను కలుస్తూ జాతీయ జెండా అందిస్తూర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, ప్రిన్సిపాల్ ఐబి పండా పాల్గొన్నారు. కొళిగాం హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవం ఆకారంలో విద్యార్థులు వినూత్నరీతిలో వేడుకలు నిర్వహించారు. రవీంద్రభారతి పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. జాతీయ నాయకుల వేషధారణల పోటీలు జరిగాయి. హెచ్ఎం జి.కె.నాయుడు, డీన్ నాగరాజు, తదితరుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. భిర్లంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వాసంతి పట్నాయక్ ఆధ్వర్యంలో గ్రామ వీధుల్లో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. వి.కె.పేట స్టేట్‌బ్యాంక్ బ్రాంచ్ సిబ్బంది జాతీయ జెండాతో బైక్‌ర్యాలీ నిర్వహించారు. లోకల్ సెక్రటరీ సమదర్శి ఆధ్వర్యంలో గౌరీశంకర్, కె.రాజేష్, ప్రసాద్, సింధు, జగన్, పాపారావు, సాల్మన్ తదితరులు పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రజనీకుమారి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పద్మనాభ చౌదరి, బాపూజీ, కరుణాకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**23వ వార్డులో ముగ్గుల పోటీ :**

ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 23 వార్డు బెల్లుపడ కాలనీలో ముగ్గుల పోటీ నిర్వహించారు. జాతీయ జెండా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆకట్టుకునేలా రంగోలీ పోటీ నిర్వహించారు. కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ ముగ్గుల పోటీ పరిశీలించారు. స్వయంశక్తి సంఘ మహిళలు, ఆర్‌పిలు 30 మంది పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.10లక్షలతో మరమ్మతులు



**రేగిడి, ఆగస్టు 12 ప్రభాతవార్త** స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సుమారు పది లక్షల రూపాయలతో మండల పరిషత్ నిధులతో మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపిలు టంకాల అచ్చెంనాయుడు, వావిలపల్లి జగన్మోహనరావు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ సుమారు పది లక్షల రూపాయలతో మండల పరిషత్ నిధులతో ఎంపిడిఓ కార్యాలయం మరమ్మతు పనులు స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ సూచనల మేరకు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కిటికీలు, గచ్చులు, స్లాబ్ రిపేర్ వర్క్స్, ఎలక్ట్రికల్ పనులు చేపట్టడం జరుగుతుందని మరో రెండు నెలల్లో పూర్తిస్థాయిలో పనులు పూర్తవుతాయని తెలిపారు. అయితే ఎంపిడిఓ కార్యాలయ ప్రతిపాదనలు పంపిన ఆర్థికపరమైన ఆమోదం రాకపోవడంతో కార్యాలయ పరిస్థితులు బట్టి అత్యవసర పరిస్థితుల్లో ఈ రిపేర్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొన్నేళ్లుగా ఈ రిపేరు పనులు చేపట్టపోవడంతో సిబ్బంది తదితరులు చాలా ఇబ్బందులు పడిన పరిస్థితి ఉందని ఈ ప్రభుత్వ హయాంలో పనులు చేపట్టడంతో కార్యాలయ రూపురేఖలు మారుతుండడంతో కార్యాలయ సిబ్బంది తదితరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వీరితో పాటు సీనియర్ అసిస్టెంట్ వెంకటరావు, రాజశేఖర్, ఎంఇఓ వరప్రసాదరావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి కోసం కొత్తమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**సంతబొమ్మాళి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఇటీవల అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సతీమణి, టెక్కలి జెడ్పీటిసి దువ్వాడ వాణి త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ శుక్రవారం వైకాపా నాయకులు శ్రీకొత్తమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. సంతబొమ్మాళి ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు ఆధ్వర్యంలో కొత్తమ్మతల్లిని దర్శించుకుని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా వాణి ఆరోగ్యం త్వరగా బాగుపడాలని అమ్మతల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండల వైస్ ఎంపిపి నక్క భీమారావు, కోటబొమ్మాళి వైస్ ఎంపిపి బోయిన నాగేశ్వరరావు, కొత్తమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ బోయిన కృష్ణారావు, బోరుభద్ర ఎంపిటిసి ప్రతినిధి చింతాడ చిన్నారావు, కాపు గోదావలస సర్పంచ్ అంగ లక్ష్మి జనార్ధన్, వైస్సార్‌సీపీ నాయకులు పంగ అప్పన్న, వీవర్స్ సొసైటీ చైర్మన్ కొన్న శ్రీరాములు, సంతబొమ్మాళి సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవ్, రెయ్యి ఆనంద్, కర్రి సింహాచలం, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తాన్ని దానం చేద్దాం.. మరో ప్రాణాన్ని కాపాడుదాం




**కొత్తూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :** రక్తాన్ని దానం చేద్దాం ఆపదలో ఉన్న మరొకరి ప్రాణాలను కాపాడుదామంటూ సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారిణి బి.నవ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గోగుల కాంప్లెక్స్‌లో భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్టు ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేపట్టి ఎంతోమందికి అండగా నిలిచి ఆదుకున్న ట్రస్టు సభ్యుల సేవలను ఆమె కొనియాడారు. కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సూర్యచంద్రమౌళి, కొత్తూరు ఫైర్ ఆఫీసర్‌లు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఉన్న ఎంతో మంది నిస్సహాయులను ఆదుకుంటూ ఎన్నో సేవలను అందిస్తున్న ట్రస్టు సభ్యులను వారు అభినందించారు. అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో రాగోలుకు చెందిన జెమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు పాల్గొని సుమారు 90 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్యకేంద్రం సూపరింటెండెంట్ కిషోర్‌కుమార్, గైనకాలజిస్ట్ జాడ షన్ముఖ, సిఐ సూర్యచంద్రమౌళి, ఎస్సై గోవింద, ఫైర్ ఆఫీసర్ రమణమూర్తి, ట్రస్టు సభ్యులతో పాటు జెమ్స్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివారు ప్రాంతాలకు కూడా సాగునీరు అందించాలి



**కోటబొమ్మాళి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** లస్కర్లను నియమించి శివారు ప్రాంతాలకు కూడా సాగునీరు అందించేటట్లు చూడాలని నీటి పారుదల శాఖ ఇంజనీర్లకు ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు సూచించారు. శుక్రవారం కొత్తపేట2 ఆర్‌బికెలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రపుడెక్కను కాలువల నుంచి తొలగించడం, కాలువలపై షట్టర్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ప్రధాన కాలువపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పంపులను బాగు చేయించి రైతులకు సాగునీరు అందించాలన్నారు. ఈ సమావేశంలో టెక్కలి ఎడిఇ తిరుమలరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, వ్యవసాయాధికారి గోవిందరావు, ఎఇఇ శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వంశధార కాలువలో పూడిక తొలగించిన రైతులు



**సంతబొమ్మాళి, ఆగస్టు 12 ప్రభాతవార్త** ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా సాగునీటి కోసం రైతులంతా సంఘటితంగా ముందుకొచ్చి వంశధార కాలువలో పూడిక తొలగించారు. రైతుల శ్రమ ఫలితంగా సుమారు 2500 ఎకరాలకు సాగునీరు అందింది. మండలంలోని 18ఆర్ కాలువ పరిధిలోని 1ఎల్ పిల్లకాలువలో గత కొన్ని సంవత్సరాల నుంచి పూడిక తీయక గుర్రపుడెక్క, పిచ్చి మొక్కలతో నిండిపోయి సాగునీరు పారేందుకు అడ్డంకిగా మారింది. ఈ మేరకు స్థానిక పిఏసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్) ఆధ్వర్యంలో రైతులంతా నడుం బిగించి పలుగు, పార పట్టుకుని శుక్రవారం బాగు చేశారు. దీంతో డీకేపేట, ఉమిలాడ, ఎస్.బి.కొత్తూరు గ్రామాల రైతులతో పాటు పోలాకి మండలంలోని పలు గ్రామాలకు సాగునీటి సమస్య తొలగింది. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండలం వ్యవసాయ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఎన్ని మన్మధరావు, పాల తలగాం ఎంపిటిసి ప్రతినిధి అట్టాడ అప్పలనాయుడు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**సంతకవిటి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని మందరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్వహించారు. పిల్లలందరూ జాతీయ జెండాలతో, జాతీయ నాయకుల ఫోటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం దాసరి కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాన్ని స్మరించుకుని వారిని స్ఫూర్తిగా పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గడే అప్పలనాయుడు, పల్లి గౌరినాయుడు, బుడితి కృష్ణారావు, రాకోటి శ్రీనివాసరావు, యాల లక్ష్మి, బొడ్డేపల్లి నాగభూషణరావు, అదపాక దామోదరరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని గీతాన్ని గౌరవించాలి



**కవిటి, ఆగష్టు12 ప్రభాతవార్త :** జాతీయ పతాకాన్ని గీతాన్ని ప్రతి ఒక్కరు గౌరవించి దేశ ఔన్నిత్యాన్ని కాపాడాలంటూ కవిటి ఎంపిపి కడియాల పద్మప్రకాష్ అన్నారు. ఈమేరకు శుక్రవారం అజాద్‌కా అమృత్ మహోత్సవంలో బాగంగా శిలగాం గ్రామంలో విధ్యార్ధులు,సచివాలయ సిబ్బంది,ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పురవీధుల్లో జాతీయజెండాలను ఎగురవేస్తూ నినాదాలు చేసారు.ఈ సందర్బముగా ఎంపిపి కడియాల పద్మ మాట్లాడుతూ దేశ ఔనిత్యాన్ని కాపాడాలంటూ జాతీయజెండాను మనమంతా గౌరవించాలంటూ తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్ళు గడిచిన నేటి తరుణంలో మనమంతా ఐక్యమత్యంతో దేశ ప్రతిష్టను దశదిశలా వ్యాపింపజేయాలని అన్నారు.ఈ కార్యక్రమములో వైసిపి మండలపార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్,సర్పంచ్‌లు కడియాల హేమలత బాబురావు, మురపాల లచ్చయ్య,ఎన్ని ఆశోక్,తోపాటు విధ్యార్ధులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## 90 అడుగుల త్రివర్ణ పతాకంతో భారీ ర్యాలీ



**నరసన్నపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త :** నరసన్నపేట మేజర్‌పంచాయతీలో 75 సంవత్సరాల ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు భారీ ర్యాలీలు నిర్వహించారు. స్థానిక శర్వాణి విద్యాలయం విద్యార్థులు నిర్వహించిన 90 అడుగుల త్రివర్ణ పతాకం ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల వ్యవస్థాపకులు, రాష్ట్ర కళింగ కోమటి సంఘం చైర్మన్ అందవరపు సూరిబాబు ర్యాలీని ప్రారంభిస్తూ పలు నినాదాలు చేస్తూ పలువురు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలాలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. చిన్నారులు విభిన్న వేషధారణలో 90 అడుగుల త్రివర్ణపతాకం నరసన్నపేట మెయిన్‌రోడ్డుపై అలరించింది.

## స్వాతంత్ర్య దినోత్సవంలో అందరూ భాగస్వాములు కండి



**రాజాం, ఆగస్టు 12 ప్రభాతవార్త :** రాజాంలో ఆజాదికా అమృత్ మహోత్సవ ర్యాలీ, స్వాతంత్ర్య ఫలాలు సామాన్యునికి అందాలని రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ మరియు రాజాం హెచ్‌పి గ్యాస్ డీలర్ కొత్త సాయిప్రశాంత్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక హెచ్‌పి గ్యాస్ కార్యాలయం నుంచి శ్రీలక్ష్మి గ్యాస్ ఏజెన్సీస్ మరియు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా పాఠశాల స్థాయిలో జూనియర్ కాలేజీ స్థాయిలో, డిగ్రీ కళాశాల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. వారికి 13, 14 తేదీల్లో బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధి బి.శ్రీధర్ మరియు గ్యాస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**వీరఘట్టం, ఆగస్టు 12 ప్రభాతవార్త :** మండలంలోని కడకెల్ల గ్రామం వద్ద శుక్రవారం ఆర్టీసీ బస్సును ఢీకొని వీరఘట్టంకు చెందిన పారాది శంకరరావు అక్కడికక్కడే మృతి చెందారు. పారాది గణేష్, పారాది కృష్ణవేణిలకు తీవ్రగాయాలు కావడంతో 108 సహాయంతో పాలకొండ ఏరియా ఆసుపత్రికి వీరిని మెరుగైన చికిత్స కోసం తరలించారు. మృతుడుతో పాటు భార్య కృష్ణవేణి, కుమారుడు గణేష్‌లు మక్కువ పెళ్లికి వెళ్లి బైక్‌పై వీరఘట్టం తిరిగి వస్తుండగా పాలకొండ నుంచి పార్వతీపురం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టి పక్కనే రోడ్డుపై పడిపోవడంతో ఈ సంఘటన జరిగింది. ప్రమాదవార్త తెలుసుకున్న వెంటనే స్థానిక ఎస్సై ఎం.హరికృష్ణ, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతునికి శవపంచనామా జరిపి పోస్టుమార్టం కోసం పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇదే విషయాన్ని తెలుసుకున్న పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ దుర్గ ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. జరిగిన సంఘటనపై ఎస్సై హరికృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వందన వికాస కేంద్రాలను ఐటీడిఎ పిఓ తనిఖీ



**మెళియాపుట్టి, ఆగస్టు 12 ప్రభాతవార్త** వందన వికాస కేంద్రాలను ఐటిడిఎ పిఓ బండి తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం ఆమె స్థానిక వెలుగు కార్యాలయంను సందర్శించి వందన వికాస కేంద్రాలను పరిశీలన చేసి క్యాజ్యూ యూనిట్ కొరకు భవనం పరిశీలనకై మండలంలో గల వెలుగు కార్యాలయంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రెండు వందన వికాస కేంద్రాలకు ఒక యూనిట్‌ను ఎంపిక చేయడం జరిగిందని అవి ఒకటి అంపురం, రెండు మెళియాపుట్టి ఎఫ్‌పిఓ వందన వికాస కేంద్రం అని తెలిపారు. కాజ్యూ యూనిట్ విలువ సుమారు 15 లక్షల వరకు ఉంటుందని దీంతో పలువురు మహిళలకు ఉపాధి కల్పన జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్త పరిచారు. అనంతరం వెలుగు కార్యాలయం ఆవరణలో న్యూట్రిషియన్ గార్డెన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వెలుగు ఇన్‌చార్జ్ ఎపిడి బి.నారాయణరావు, ఎపిఎం లలిత, తహశీల్దార్ పి.సరోజిని, ఎంపిడిఓ పి.చంద్రకుమారి, వెలుగు సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## లోన్ పేరుతో వేధిస్తే ఫోన్ చేయండి!



**రాజాం, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఆన్‌లైన్‌లో మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల హవా రోజురోజుకూ పెరిగిపోవడంతో అలాంటి వారిని చెక్ పెట్టేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పట్టణ సిఐ రవి కుమార్ తెలిపారు. ఈ మేరకు రాజాంలో పట్టణ సిఐ శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వినూత్న రీతిలో కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడమే కాకుండా సైబర్ నేరాలను నియంత్రిస్తామన్నారు. సోషల్ మీడియా వేదికగా గూగుల్, వాట్సాఫ్, పేస్‌బుక్ తదితర అకౌంట్‌ల్లోకి లింక్స్, పేటిఎం, కెవైసి అప్‌డేట్స్ పై వచ్చే ఫేక్‌కాల్స్, మనీ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో వచ్చే యాప్స్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండకపోతే అకౌంట్ ఖాతాలో ఉండే సొమ్ము ఖాళీ అయ్యే పరిస్థితులు ఉన్నాయని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజలు ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## 13, 14, 15 తేదీల్లో జెండా పండుగ



**ఆమదాలవలస, ఆగస్టు 12 ప్రభాతవార్త :** టీడీపీ ఆధ్వర్యంలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో జెండా పండుగ నిర్వహించనున్నట్లు టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏటా జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ఎన్‌బికె 108 సమాచారం




'నటసింహ' నందమూరి బాలకృష్ణ, డబుల్‌బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి తొలిసారిగా తొలిసారిగా జతకడుతున్న క్రేజీ కాంబినేషన్‌కు సర్వం సిద్ధమైంది.. ఎన్‌బికె 108 వర్కింగ్ టైటిల్‌తో ఈచిత్రాన్ని బాలకృష్ణ పుట్టినరోజున అధికారికంగా ప్రకటించారు.. ఈ క్రేజీ ప్రాజెక్టును షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది భారీ బడ్జెటంతో నిర్మించనున్నారు. ఈచిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నారు.. షైన్‌స్క్రీన్స్ నిర్మాణంలో బాలకృష్ణ, అనిల్ రావిపూడి, థమన్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రమిది.. ఈ సందర్భంగా త్వరలో బాం బార్డింగ్.. అంటూ ప్రాజెక్టు షూటింగ్ ప్రారంభించటానికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేశారు.. మాస్ పల్స్ తెలిసిన దర్శకుడు అనిల్ రావిపూడి బాలకృష్ణకోసం విభిన్నమైన మాస్ స్క్రిప్టును సిద్ధం చేశారు.. ఇందులో బాలయ్య మునుపెన్నడూ చూడని పాత్రలో కన్పించనున్నారు..

# టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఆహ్వానం



'దర్శకధీరుడు' రాజమౌళి మరో అరుదైన ఖ్యాతిని దక్కించుకున్నారు. ప్రఖ్యాత టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌లో తెలుగు సినిమా గురించి తన సినీ కెరీర్ గురించి రాజమౌళి ప్రసంగించటానికి ఆహ్వానం అందుకున్నారు. కెనడాలో ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనుంది. దీనికి ప్రపంచ వ్యాప్తంగా టాప్‌క్లాస్ టెక్నీషియన్లు హాజరుకానున్నారు.. ప్రస్తుతం భారతీయ సాంకేతిక నిపుణుడి కేటగిరీలో ఆహ్వానం అందుకున్న ఏకైక వ్యక్తిగా నిలిచారు.

# నా కల ఫలించింది: విష్



పాన్‌ఇండియా స్టార్ విజయ్ దేవరకొండ, సౌత్ బ్రేకింగ్ డైరెక్టర్ పూరీజగన్నాథ్ క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టు లైగర్. ఈనెల 25న విడుదల కాబోతోంది.. మైక్ టైసన్ ఈచిత్రంతో ఇండియన్ సినిమాలో ఎంట్రీ ఇస్తు న్నారు.. ఈచిత్రంపై దేశవ్యాప్తంగా అంచనాలు భారీగా ఉన్నాయి.. ఈసందర్భంగా ఇందులో విలన్ పాత్రలో నటించిన నటుడు విష్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాట ల్లోనే.. పూరిగారిని కలవక ముందే ఆయన సినిమాలకు అడిక్ట్ అయ్యాను.. కాలేజ్ ఎగ్గొట్టి సినిమాలు చూస్తుండే వాడిని..నా మార్షల్ ఆర్ట్స్ వీడియోలు చూసి నన్ను పిలిచారు.. 2015లో ఆయన్ని కలిశా... అపుడు లైగర్ ప్రాజెక్టు చేద్దామని టచ్‌లో ఉందామని చెప్పారు.. ఆయ న మెహబూబా, ఇస్మార్ట్‌శంకర్, రొమాంటిక్ చిత్రాలు చేశాను.. ఎట్టకేలకు లైగర్‌తోనా కల నిజ మైంది. పూరిగారు విజయ్‌దేవరకొండ, రమ్యకృష్ణ, మైక్ టైసన్, ఒక డ్రీం కాంబినేషన్..చాలా అదృష్టంగా భావి స్తున్నా. చాలా కాలంగా మార్షల్ ఆర్ట్స్‌లో ఉన్నా.. నిరం^ర శ్రమ ఉంటుంది.. అలాగే నటనపై కూడ చాలా హోం వర్క్‌చేశా... ఇపుడు లైగర్ లాంటి పాన్‌ఇండియా మూవీలో చేయటం గొప్ప సంతోషాన్ని ఇచ్చింది.. ఈచిత్రంలో చాలా అహంకారిగల ఫైటర్ రోల్ చేస్తున్నా.. విజయ్ నా పాత్రల మధ్య శత్రుత్వం ఏమిటనేది సినిమాచూస్తే తెలుస్తుంది.. ఈచిత్రం స్పోర్ట్స్ డ్రామా కాదు.. లైగర్ పక్కా మాస్ మసాలా యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్..ఇంటర్ తర్వాత ఇండస్ట్రీకి వచ్చా.. ఈప్రయాణం అంత తేలికగా జరగలేదు.. చాలా ఎత్తుపల్లాలు చూశాను.. కానీ నా ఈ జర్నీని ఎంజాయ్ చేశాను.. నేను సింపతీ కోరుకోను.. అయితే కష్టపడి వచ్చాను. కాబట్టి ఎవరైనా ప్రతిభ ఉండి, హార్డ్‌వర్క్ చేస్తున్నవారిని ప్రోత్స హించాలనుకుంటాను.




# 'ప్రేక్షకులకు పాదాభివందనం'

దుల్కర్ సల్మాన్, మృణాళ్ ఠాకూర్ నటించిన తాజా చిత్రం సీతారామం.. ఇందులో రష్మిక మందన్న కీలకపాత్రలో నటించింది.. వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. హనురాఘవపూడి దర్శకత్వం వహించారు.. ఈనెల 5న ఈచిత్రం విడుదలైన హిట్ టాక్ సొంతం చేసుకుంది.. ఈనేపథ్యంలో యూనిట్ మీడియా సమావేశం నిర్వహించింది.. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ హీరో అక్కినేని నాగార్జున మాటాడుతూ, అశ్వినీదత్‌గారు అద్భుతమైన సినిమాలను నిర్మించారని అన్నారు.. సీతారామం చూసి చాలా జలసీ ఫీలయ్యానని అన్నారు.. తనకు రావాల్సి రోల్ దుల్కర్‌కి వెళ్లిందని (నవ్వుతూ)అన్నారు.. గీతాంజలి, సంతోషం, మన్మథుడు రోజులు గుర్తుకొచ్చాయన్నారు..




. సీతారామం విజయం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రొమాన్స్ మళ్లీ తెరపైకి వచ్చిందన్నారు.. దర్శకుడు ఈచిత్రాన్ని చాలా అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు.. ఈచిత్రాన్ని ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులు మరోసారి కృతజ్ఞతలు అని అన్నారు. దుల్కర్‌సల్మాన్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. కార్యక్రమంలో మృణాల్ ఠాకూర్, దర్శకుడు హను రాఘవపూడి, నిర్మాత అశ్వనీదత్, ఎన్వీ ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

# మాస్ ట్రీట్.. కోకా.2.0

విజయ్ దేవరకొండ తాజా పాన్‌ఇండియా మూవీ లైగర్.. ఈచిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈచిత్రం ఈనెల25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఈచిత్రంలో అనన్యపాండే హీరోయిన్‌గా నటిస్తోంది.. పూరి కనెక్ట్స్ , ధర్మప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తు

vaartha.com




న్నాయి.. ఈచిత్రం నుంచి ఇటీవల విడుదలైన రెండు పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.. కాగా తాజాగా శుక్రవారం ఈ మూవీ నుంచి కోకా 2.0 అనే పల్లవితో సాగే సెలబ్రేషన్ వీడియో సాంగ్‌ను యూట్యూబ్‌లో రిలీజ్ చేశారు.. భాస్కరభట్ల సాహిత్యం అందించి ఈ మాస్ బిట్ సాంగ్‌ను రామ్ మిరియాల, గీత మాధురి ఆలపించారు.. విజువల్‌గా అదిరిపోవటంతో ఈసినిమాపై మరింత ఆసక్తి పెంచేసింది.. మంచి వ్యూస్‌తో సాంగ్ సాగుతోందని మేకర్స్ ప్రకటించారు..

# వరలక్ష్మీశరత్ కుమార్ టైటిల్ రోల్



సుమంత్ సైలేంద్ర, మేఘా ఆకాష్ జంటగా లంకా శశిధర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం ' ఓం శ్రీ కనకదుర్గ' ఈచిత్రం పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.. నెక్స్‌జెన్ పిక్చర్స్ పతాకంపై లంక ఫణిధర్ సమర్పిస్తున్నారు.. ఫిలింనగర్ దైవసన్నిధానంలో జరిగింది. ఈచిత్రంలో గాడెస్ కనకదుర్గగా వరలక్ష్మీశరత్‌కుమార్ నటించటం విశేషం...ముఖ్యఅతిథులుగా అంబికాకృష్ణ, డిఎస్‌రావు, సైలేంద్రబాబు, మురళీమోహన్, గోపీ ఆచంట, రాము ప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, శివశక్తి దత్త నరసింహరాజు, డాక్టర్ ప్రదీప్ జోషి తదితరులు పాల్గొన్నారు.. అనంతరం నిర్మాత స్క్రిప్టు అందించగా, అంబికా కృష్ణ హీరో హీరోయిన్లపై తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. నిర్మాత డిఎస్ రావు కెమెరా స్విచ్ఛాన్ చేశారు.. డైరెక్టర్ అసోసియేషన్ కాశీ విశ్వనాథ్ గౌరవ దర్శకత్వం వహించారు.. మురళీమోహన్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా తెరకెక్కిస్తున్నారని అన్నారు. చాలా ముఖ్యమైన పాత్రను ఇందులో చేస్తున్నానని, మంచి టైటిల్‌తో మంచి మనసు ఉన్న మనుషులతో వస్తున్న ఈచిత్రం యూనిట్ అందరికీ మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర నిర్మాత, దర్శకుడు లంకా శశిధర్ మాట్లాడుతూ, ఇది తన తొలిచిత్రమన్నారు. భారీ గ్రాఫిక్స్‌తో లవ్ ఎంటర్‌టైనర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోందన్నారు.. క్రియేటివ్ హెడ్ లంకా శివశంకర్ ప్రసాద్, లంకా ఫణిధర్, డాక్టర్ ప్రదీప్ జోషి, హీరో సుమంత్ సైలేంద్ర, హీరోయిన్ మేఘా ఆకాష్ నరేష్ అమరనేని, హర శ్రీనివాస్, చిత్ విజయ్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# 'దిల్ వాలా' చిత్రం ప్రారంభం

హిట్ చిత్రాల దర్శకుడు వీరభద్రం చౌదరి దర్శకత్వంలోనరేష్ అగస్త్య హీరోగా డెక్కన్ డ్రీమ్ వర్క్సన్స బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం దిల్ వాలా.. ఈచిత్రాన్ని నభిషేక్,తూము నర్సింహం పటేల్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలు శుక్రవారం జరిగాయి.. ముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. హీరో అల్లరి నరేష్ స్క్రిప్టును అందించారు. నటుడు ఆలీ కెమెరా స్విచ్చాన్‌చేశారు. అనంతరం దర్శకుడు వీరభద్రం మాట్లాడారు.. నేను



కథ చెప్పగానే అంగీకరించిన నరేష్ అగస్త్యకు థాంక్స్ అన్నారు.. శ్వేత అవస్తి మంచి నటి అన్నారు. మెరిసేమెరిసే సినిమా చూసి శ్వేతను ఈచిత్రంలో హీరోయిన్‌గా ఎంపిక చేశామని అన్నారు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు.. అందరూ మంచి టెక్నీషియన్లు ఈ సినిమాకు పనిచేస్తున్నారని, ఇందులో కీలక పాత్రలో రాజేంద్రప్రసాద్‌గారు నటిస్తున్నారని తెలిపారు.. సెప్టెంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్‌కానుందని, శరవేగంగా పూర్తిచేసి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామన్నారు. అందరూ ఈచిత్రాన్ని సక్సెస్ చేస్తారని భావిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నరేష్ అగస్త్య, నిర్మాత నభిషేక్ , శ్వేత అవస్తి, ఆలీ రాజా మాట్లాడారు.

# హిస్టరీ వర్సెస్ మైథాలజీ

నిఖిల్ తాజా చిత్రం 'కార్తికేయ-2'... పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై ఈచిత్రం రూపొందుతోంది.. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు.. కార్తికేయకు సీక్వెల్‌గా టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. .ఆగస్టు 13న ఈచిత్రం థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఈ సందర్భంగా హీరో నిఖిల్ మీడియాతో మాట్లాడారు



చందు మొండేటి గారి లైన్ చెప్పిన తర్వాత పార్ట్1 కంటే బాగుండాలని చెప్పటంతో 2016లో చందు ఈ కథ చెబితే 2022లో రిలీజ్ అవుతోంది.. పాండమిక్ కారణంగా లేట్ అవ్వటంతో రెండున్నర సంవత్సరాల తర్వాత సినిమా రాబోతోంది.. ఇందులో నేను ఒక ఫుల్‌టైం డాక్టర్‌గా పార్ట్‌టైం డిటెక్టివ్‌గా నటిస్తున్నాను.. ఎక్కడైనా ఏదైనా ప్రాబ్లమ్ ఉంటే దాన్ని అడ్వెంచర్ చేయటానికి వెళ్లేక్యా ్టర్‌లో నటిస్తున్నాను. ఈ మూవీ హిస్టరీ వర్సెస్ మైథాలజీగా తీయటం జరిగింది.. ప్రతి సీన్‌కు ఒక మీనింగ్ ఉంటుంది. మిస్టరీ సస్పెన్స్ థ్రిల్లింగ్‌గా ఉంటుంది.. దేవుడు ఉన్నాడా.. లేదా అనే వారికి ఈ సినిమా నచ్చుతుంది.. దేవుడంటే ఏంటి అనేది ఈ చిత్రంలో చూపించటం జరిగింది.. కొన్ని సీన్స్ కొండల్లో చేయటం జరి గింది.. చాలా మంది కొండల్లో అంటే గ్రాఫిక్స్ పెడతారు. కానీ మేం పాండమిక్‌కు ముందు పాండమిక్‌కు తర్వాత కూడ వెళ్లి కొండల్లోనే రియల్‌గా వెళ్లి చేయటం జరిగింది.. మూవీ కొత్త నార్త్ ఇండియాలో జరుగుతుంది.. కాబట్టి అను పమ్‌ఖేర్ గారిని తీసుకోవటం జరిగింది.. ఆయన చాలా గ్రేట్ పర్సన్.. ఆయనతో నేను చేస్తున్న కొన్ని సీన్స్ అంటే భయమేసింది.. ఆయన చాలా పెద్ద యాక్టర్ అయిన ఆకూడ ఎటువంటి ఇబ్బంది పడకుండా నార్మల్‌గానే యాక్ట్ చేయటం జరిగింది.. ఇందులో అనుపమ పరమేశ్వరన్‌ను ఎపుడు చూడని విధంగా ఈసినిమాలో చూస్తారు.. తను ఎక్స్‌లెంట్ యాక్ట్రెస్.. ఇందులో నటించిన వారందరూ ఎంతో డెడికేటెడ్‌గా నటించారు.. అడ్వెంచర్ కథలైన టిన్‌టిన్ బుక్స్ అంటే చాలా ఇష్టం.. చందుకూ కూడ చాలా ఇష్టం.. ఈ బుక్స్‌ను నేను బాగా చదివేవాడిని.. ఈ మూవీని అన్ని భాషల్లోకి డబ్ చేస్తున్నాం.. వేరే లాంగ్వేజెస్‌లో రిలీజ్ అవ్వటం ఇదే నా మొదటి సినిమా. కాల భైరవ చాలా మంచి సంగీతం అందించారు. ప్రస్తుతం విలన్ క్యారెక్టర్ అనేది మర్చిపో వాల్సిందే.. ఎందుకంటే బ్యాట్స్‌మెన్ మూవీ తీసుకుంటే అందులో హీరో, విలన్‌కు ఇద్దరికీ ఈక్వల్ క్యారెక్టర్లు ఉంటాయి.. కాబట్టి మంచి క్యారెక్టర్లు వస్తే తప్పకుండా చేస్తాను.. నా కెరీర్ స్లోగా పైకి వెళుతుంది తప్ప ఇప్పటి వరకు డౌన్ కాలేదు.. ప్రస్తుతం నేను హ్యాపీగా ఉన్నాను.

# 'బేబీ' మూవీ డబ్బింగ్ స్టార్ట్

యువ హీరో ఆనంద్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం బేబీ... ఈచిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్‌కెఎన్, దర్శకుడు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. సాయిరాజేష్



దర్శకత్వం వహిస్తున్నారు.. విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈసినిమా డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభించారు.. న్యూఏజ్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతోంది.. బేబీ మూవీ చిత్రీకరణ తుదిదశలో ఉంది. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ మొదలుపెట్టారు. త్వరలో సినిమాను విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# శరణ్‌కుమార్ 'మిస్టర్ కింగ్'



గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత, సుప్రసిద్ధ దర్శకు రాలు దివంగత విజయనిర్మల మనుమడు శరణ్ కుమార్ హీరోగా పరిచయం అవుతున్నారు.. సీనియర్ నటుడు నరేష్ అల్లుడు శరణ్‌కుమార్ హీరోగా మిస్టర్ కింగ్ చిత్రం తెరకెక్కుతోంది.. ఈ చిత్రాన్నిహన్విక క్రియేషన్స్ పతాకంపై బిఎన్ రావు నిర్మిస్తున్నారు.. శశిధర్ చావలి దర్శకత్వం వహిస్తున్నారు.. మెలొడీ బ్రహ్మ మణిశర్మ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి సిన్ని సిన్ని పాట లిరికల్ వీడియోను యూనిట్ విడుదల చేసింది.. వినగానే ఆకట్టు కునే క్యాచీ ట్యూన్‌తో ఈ పాటను యూత్‌ఫుల్ నెంబర్‌గా మణిశర్మ అం దించారు.. క్రేజీ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ ఎనర్జిటిక్‌గా ఆలపించారు.. భాస్కరభట్ల సాహిత్యం అం దించారు. యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.

# ఘనంగా తిరంగా క్రీడోత్సవాలు



**పార్వతీపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త :**
హర్ ఘర్ తిరంగా వేడుకలలో భాగంగా క్రీడోత్సవాలు ఘనంగా జరిగాయి. మండల స్థాయిలో గురువారం వరకు క్రీడల పోటీలు నిర్వ హించి తుది పోటీలు జిల్లాస్థాయిలో జిల్లా కార్యాలయాల సముదాయ (ఆర్.సి.ఎం.పాఠశాల) మైదానంలో శుక్రవారం ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ ఒ.ఆనంద్, బాక్సింగ్‌లో అర్జున అవార్డు గ్రహీత శీరాపు జయరామ్‌తో కలిసి స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు జాతీయ జెండా ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. జిల్లాలోని 15 మండలాలకు చెందిన ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు కబడ్డీ, ఆర్చరీ, తైక్వాండో, అథ్లెటిక్స్ విభాగాల్లో క్రీడలను నిర్వహించారు. దాదాపు ఆరు వందల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ సామాజిక, మానసిక ఆరోగ్య క్రీడలతో సాద్యం అన్నారు. క్రీడలతో మంచి విద్యా,ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఎంచుకున్న క్రీడను చిత్తశుద్ధితో సాధన చేసి లక్ష్యం, గమ్యం చేదించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు మంచి ఆలోచన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. క్రీడా మైదానం నిర్మించుటకు ప్రభుత్వం రూ.రెండుకోట్లు ఇచ్చిందని, స్థలం కేటాయింపులు జరగాలని అన్నారు. ఎస్.వి.డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో క్రీడా మైదానం ఏర్పాటుకు అనువుగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మంచి ఆలోచనా విదానంతో ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. క్రీడాకారులు ఉత్సాహంగా సాధన చేయాలని, భారతదేశం మొత్తం మీ వైపు చూడాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ ఒ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన జయరాం ఉండటం ఆనందంగా ఉందన్నారు. క్రీడలను ముందుకు తీసుకెళ్లేందుకు సహకరిస్తామని చెప్పారు. జిల్లాలో క్రీడలో క్రీడల కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఐటిడిఎ నుంచి సహాయం అందించుటకు అవకాశం ఉందని ఆయన అన్నారు. జిల్లాలో ఐదు పాఠశాలలను క్రీడా పాఠశాలలుగా మార్చుటకు చర్యలు తీసుకుంటుందన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలలో ఏం సాదించామని ప్రశ్నించుకోవాలని చెప్పారు. క్రీడా పతకాలు సాదించడమే ధ్యేయంగా ఉండా లని సూచించారు. బాక్సింగ్‌లో అర్జున అవార్డు గ్రహీత శీరాపు జయరాం మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి ఉంటే విజయం మనదే అన్నారు. ఆసక్తి ఉండటంతో చిరకాలంలోనే అంత ర్జాతీయ స్థాయికి చేరుకున్నానని చెప్పారు. శిక్షణ ఇచ్చుటకు సిద్దంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హర్ ఘర్ తిరంగాలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించి ఫొటోలు తీసకున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల చీఫ్ కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఎం.రామకృష్ణ, కార్యదర్శి ఎం.మురళికృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు డి.టి గాంధీ, ఎం.తిరుపతిరావు, జాకబ్ దయానంద్, స్థానిక నాయకులు మజ్జి చంద్రశేఖరరావు, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్టూడెంట్స్ భయపడకుండా మాట్లాడండి



**సాలూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం జరగనున్న విద్యాదీవెన మూడోవిడత కార్యక్రమం కమిషనర్ శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహించగా డిప్యుటీ సిఎం రాజన్నదొర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కొందరు విద్యార్థులు వారికి విద్యాదీవెన వలన జరిగిన మేలు గురించి మాట్లాడుతున్నప్పుడు తడబడటంతో ఉపముఖ్యమంత్రి విద్యార్థులు భయం లేకుండా దైర్యంగా మాట్లాడాలని ఏ రాష్ట్రంలోని లేని విధంగా విద్యకు సిఎం జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారని భరోసా కల్పించారు. అనంతరం నియోజకవర్గంలో 4,339 మంది విద్యార్థులకు మూడో విడత జగనన్న విద్యాదీవెన జమ సుమారు రెండు కోట్ల 22 లక్షల చెక్కును విద్యార్థుల తల్లులకు ఆయన చేతుల మీదుగా కుమారి, శ్రీనివాసరావు, పాచిపెం మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


**అధికారపార్టీ కౌన్సిలర్లకు తీరని అవమానం :**
జగనన్న విద్యాదీవెన మూడో విడత కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ కౌన్సిలర్లకు తీరని అవమానం జరిగిందని రాష్ట్ర బి.సి సెల్ కార్యదర్శి అధికారి పార్టీకి చెందిన 16వ వార్డు కౌన్సిలర్ రాపాక మాదవరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. వేదిక మీదకు టిడిపి, కాంగ్రెస్, ఇండిపెండెంట్ కౌన్సిలర్లును ముందు పిలిచి పార్టీ కోసం ఎంతో శ్రమిస్తున్న పట్టణంలో ఎంతో ఓటు బ్యాంకు ఉన్న అధికార పార్టీ కౌన్సిలర్లకు వేదిక మీదకు చివరిలో పిలవడంతో కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవని అందువలనే కార్యక్రమం నుంచి ఎంతో ఆవేదనతో అవమాన భారంతో వెళ్ళిపోయామని తెలిపారు. ఎవరు ఏమిటో అని డిప్యూటీ సిఎం అధికారులు గుర్తు పెట్టుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.

# విద్య, వైద్యం ముఖ్యమంత్రికి రెండు కళ్లు



**శృంగవరపుకోట, ఆగస్టు 12 ప్రభాతవార్త :**
విద్య,వైద్యం ముఖ్యమంత్రి జగన్‌కు రెండు కళ్లు లాంటివని విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఎస్.కోటలోని వివేకానంద కళాశాలలో జగనన్న విద్యాదీవెన నియోజకవర్గ స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదుకోవాలన్న ఒక లక్ష్యంతో సిఎం జగన్ విద్యాదీవెన పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. ప్రతీ విద్యార్థి ఎంత వరకు చదువుతారో అంతవరకు చదివిస్తామనే సంకల్పంతో సిఎం జగన్ పక్కాగా ఈ పథకంను అమలు చేశారన్నారు. ఎమ్మెల్యే ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం ప్రతీ యేటా బడ్జెట్‌లో వేలాది కోట్లు ముఖ్యమంత్రి కేటాయిస్తున్నారన్నారు. పేదవాడికి మెరుగైన చదువు, వైద్యం అందించడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో టిడిపి పార్టీ అమలు చేయలేని సంక్షేమ పథకాలను ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం అమలు చేసి చూపిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు, ఎ.ఎం.సి చైర్మన్ మూకల కస్తూరి, ఎంపిపి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాజు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, రాష్ట్ర ఫోక్‌డైరెక్టర్ వాకాడ రాంబాబు, పలువురు ఎంపిపిలు, వైసిపి నేతలు అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలి




**గరివిడి, ఆగస్టు 12 ప్రభాతవార్త :**
ఆజాద్ కా అమృత్ ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తాటిగూడ ఉన్నత పాఠశాలలో 75 ఏళ్ళ స్వతంత్ర భారతవనికి లబించిన స్వేచ్ఛా వాయువులపై విద్యార్థుల్లో దేశభక్తిని, దేశాబిమానాన్ని పెంపొందించడంలో భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. పాఠశాల ప్రదానోపాధ్యాయులు పి.రామారావు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశాఖపట్నానికి చెందిన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంటు ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ) శాస్త్రవేత్త ఎస్.ఎల్.ఎన్.రత్నగిరి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు దేశభక్తి స్ఫూర్తి పెంపొందించుకోవాలన్నారు. శాంతి, త్యాగం, దేశభక్తి, ప్రతి విద్యార్థి అవలంబించుకోవాలని ఆకాంక్షించారు. ఆజాద్‌కా అమృతోత్సవాల్లో భాగంగా శాస్త్రవేత్త రత్నగిరి 16 వేల రూపాయలు విలువ చేసే క్రీడా పరికరాలు కిట్లను పాఠశాలకు అందించారు. విద్యార్థులు రేపటి ఉత్తమ సమాజావిష్కరణకు దేశ శాంతి సౌభ్రాతృత్వాలు పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.సత్యశ్రీనివాస్, పి.డి.బి మోహనరావు, దనుంజయరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



**రామభద్రపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త :**
రామభద్రపురం మండల పరిధిలో గల మిర్తివలస జంక్షన్ వద్ద ఒడిసా నుంచి మోటారు సైకిల్‌పై వస్తున్న ప్రమాదం చేశాడని చేసి తప్పించుకు తిరుగుతన్న వ్యక్తిని తారాపురానికి చెందిన వ్యక్తి చిన్నారావు, గ్రామస్తుల సహకారంతో పట్టుకొనగా వ్యక్తి కాలేజి బ్యాగ్‌లో ఆరు ప్యాకెట్లు గంజాయి బయటపడింది గ్రామస్తులు వెంటనే పట్టుకుని వివరాలు తీసుకుని పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు రామభద్రపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

# ప్రతీ రైతు పంట నమోదు చేసుకోవాలి



**రామభద్రపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త :**
మండలంలోని ఉన్న ప్రతీ ఒక్క రైతు కూడా తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి వెంకయ్య అన్నారు. శుక్రవారం వ్యవసాయ కార్యాయలంలో మండల స్థాయి సలహా మండలి సభ్యులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు చేసుకోవటం వలన కలిగే ప్రయోజనాలు ఆయన పంటల బీమా, పంట రుణాలు పంట కొనుగోలుకి ప్రామాణికంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చొక్కాపు తవిటినాయుడు, మెంబర్స్, ఎఇఒ కె.సుతీన, రైతులు పాల్గొన్నారు.

# జయతిలో డ్రైడే.. దోమల నివారణకు చర్యలు

**మెంటాడ, ఆగస్టు 12 ప్రభాతవార్త :**
మండలంలోని జయతి గ్రామంలో శుక్రవారం డ్రైడే సందర్భంగా మండల పంచాయతీ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బెవర మహేశ్వరి, సూచనలు మేరకు దోమల నివారణకు గ్రామంలో వీధివీధిన బ్లీచింగ్ జల్లడం జరిగింది. నిల్వ నీటిలో ముందుస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామస్తులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించిన, అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త సతివాడ రాజేశ్వరి, వలంటీర్ ఊదా దామోదరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షా బంధన్ దినోత్సవం



**నెల్లిమర్ల, ఆగస్టు 12 (ప్రభాత వార్త) :**
మండలంలో పలు గ్రామాల్లో పవిత్ర రాఖీ పౌర్ణమి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పౌర్ణమి పర్వదినం గురు, శుక్ర వారాల్లో తగులు, మిగులు ఉండడంతో అధిక శాతం మంది గురువారమే జరుపుకున్నారు. అన్నదమ్ములు, అక్కా చెల్లెళ్ల బంధానికి ప్రతీకగా నిర్వహించే ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందంగా జరుపుకున్నారు. అక్కా చెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టడంతో పాటు వారి నుంచి ఆశీస్సులు అందుకున్నారు. అలాగే మిఠాయిలు తినిపించారు. పెద్దలు ఆశీర్వాదం అందించారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌కు సోదరిలు వరలక్ష్మి, సంతోషి కుమారి తదితరులు రాఖీలు కట్టి అన్నా చెల్లెళ్ల బంధం మరింత ధృడంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే టిడిపి మహిళా విభాగం జిల్లా కార్యదర్శి లెంక హైమావతి, పార్టీ నాయకురాలు పొడుగు కృష్ణ వేణి కూడా రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# మువ్వన్నెల జెండాలతో తిరంగా ర్యాలీ..!



**విజయనగరం కలెక్టరేట్, ఆగస్టు 12 ప్రభాతవార్త :**
ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛభారత్ రాష్ట్ర కో కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో భాగంగా నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 3వందల మంది విద్యార్థులు, ఔత్సాహికులు పాల్గొని మువ్వన్నెల జెండా చేతబూని కోట జంక్షన్ నుంచి గంటస్థంభం వరకు ర్యాలీ నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రధాని పిలుపు మేరకు హర్‌ఘర్ తిరంగా నినాదంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండా కట్టాలనే భావం ప్రజలలో నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో తీగల హరనాథ్, బగ్గం రాజేష్,బొబ్బిలి శ్రీను, అబ్దుల్ అదిల్,ఇమంది సుధీర్,తాడి నానాజీ,కూర్మ యాదవ్, మహేష్,ఇప్పిలి అప్పలకొండ,జమ్ము రాంబాబు,కంది సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షబందన్ వేడుకలు



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త :**
మండలంలోని అన్ని గ్రామాల్లో రక్షా బందన్ వేడుకలను ప్రజలు శుక్రవారం ఆనందోత్సవాల మద్య జరుపుకొన్నారు. ఈ వేడుకల్లో అన్నా, చెల్లెలు, అక్క, తమ్ముళ్ళు అనుబందాన్ని చాటి చెప్పారు. ఈ సందర్భంగా తమ సోదరులకు సోదరీమణులకు రాఖీలు కట్టి నందుకు కుంకుమ దిద్ది హారతి ఇచ్చి సోదరులు ఆశీర్వాదం పొంది ఆనందాన్ని పాలుపంచుకున్నారు.

# సిటియులో ఘనంగా ప్రపంచ యువజన దినోత్సవం



**విజయనగరం (ప్రభాత వార్త) :**
యువతే దేశానికి వెన్నెముక అని యువతతోనే దేశ అభివృద్ధి సాధ్యమని, యువత పెడదోవపట్టకుండా మంచి మార్గంలో నడిస్తే వారి భవిష్యత్తు బంగారం అవ్వడమే కాకుండా దేశ భవిష్యత్‌ను కూడా మార్చే శక్తి వారిలో ఉందని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ తేజస్వి కట్టిమణి అన్నారు. సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, సెట్విజ్, సీతం సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ యువజన దినోత్సవం, 21 రోజుల యోగ, వెల్ బీయింగ్ వర్క్‌షాప్ ముగింపు ఉత్సవం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమవంలో భాగంగా ముందుగా సిటియు వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ తేజస్వి కట్టిమణి, సీతం డైరెక్టర్ శశిభూషణరావు, సెట్విజ్ సీఈఓ విజయకుమార్, యోగా గురువు కృష్ణరావులు కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్ కట్టిమణి మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ అత్యంత ముఖ్యమైన దశ అని దానిని అత్యంత పదిలంగా కాపాడుకొంటూ ముందుకుపోతే జీవితం విజయవంతం అవ్వడమే కాకుండా బంగారు బాటలో పయనిస్తుందని తెలిపారు. యోగ సాధన ద్వారా విద్యార్థులు తమ మెమరీ, కాన్సంట్రేషన్, ఫోకస్, శరీరక దారుఢ్యం పెంకచుకోవచ్చని తెలిపారు. సెట్విజ్ సిఇఓ విజయ్‌కుమార్, సీతం డైరెక్టర్ డాక్టర్ శశిభూషణ్‌రావు మాట్లాడుతూ యువకులు తమ మనస్సును కొద్దిగా అదుపు చేసుకొంటూ లక్ష్య సాధన వైపు కృషి చేయాలన్నారు. ఆవిధంగా చేస్తే ఎంతటి పెద్ద లక్ష్యాలనైనా సునాయాసంగా చేరుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో స్పార్క్ సొసైటీ అధ్యక్షురాలు భవాని పద్మనాభం, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, సీతం కళాశాల విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని చాటాలి

**– జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు**



**విజయనగరం (ప్రభాత ఆర్త) :**
స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని నేటి తరానికి చాటి చెప్పేవిధంగా తిరంగా ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో తిరంగా ఉత్సవ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఈ ర్యాలీని జెడ్పి చైర్మన్ జెండా ఊపి ప్రారంభించారు. భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న తిరంగా ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబిచేలా ఎంపిడిఓ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ భవనాలను తీర్చిదిద్దాలని, జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని సూచించారు. భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, డిప్యూటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, పలువురు జెడ్పిటిసిలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# ఆలయాల్లో చోరీలకు పాల్పడే ఇద్దరు దొంగలు అరెస్టు

**– విజయనగరం ఇన్‌ఛార్జి డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు**



**విజయనగరం కలెక్టరేట్ (ప్రభాత వార్త) :**
ఆలయాల్లో చోరీలకు పాల్పడే ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి సిల్వర్, బంగారం, ఒక మోటారు సైకిల్‌ను రికవరీ చేసినట్లుగా విజయనగరం ఇన్‌ఛార్జి డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు శుక్రవారం విజయనగరం సిసిఎస్ పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో మే, జూన్, జూలై నెలల్లో గజపతినగరం, కోమటిపల్లి, కొత్తవలస మండలం దేశపత్రునిపాలెం, విజయనగరం పట్టణంలోని దండు మారమ్మ ఆలయాల్లో దొంగతనాలు జరిగి వెండి, బంగారు ఆభరణాలను దొంగలు దోచుకొనిపోగా ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. ఈ కేసులను చేధించేందుకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక, సిసిఎస్ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసారన్నారు. గతంలో ఈ తరహా నేరాలకు పాల్పడిన నేరస్థులు, జైలు శిక్ష అనుభవించి జైలు నుండి విడుదలైన వారి వివరాలను సేకరించి విచారణ చేపట్టి ఈ తరహా నేరాలకు పాల్పడిన పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 12న పట్టణంలోని కామాక్షినగర్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టగా అయ్యన్నపేట నుండి పట్టణంలోకి ఇద్దరు వ్యక్తులు ఒక సిమెంట్ గోనె మూటను పెట్టుకొని వస్తుండగా పోలీసులు ఆపి వారిని ప్రశ్నించారు. దీనితో వారు పారిపోయేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని పట్టుకొని విచారణ చేసారని తెలిపారు. వారిలో ఒకరు కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం పొట్టిపాడు పంచాయతీ ఆనందపురం గ్రామానికి చెందిన శిఖ ఆనంద్ అని, మరో వ్యక్తి గజపతినగరం షరాబుల కాలనీకి చెందిన పొన్నాడ కిరణ్ అలియాస్ నాని అని తెలిపారు. విచారణలో వీరిద్దరు మద్యం, వ్యభిచారం, క్రికెట్ బెట్టింగులకు అలవాటుపడి జులాయిగా తిరిగే వారని, వారి అవసరాల కోసం దొంగతనాలకు పాల్పడినట్లుగా అంగీకరించారన్నారు. శిఖ ఆనంద్ అలియాస్ ఆడం (పా1) విజయవాడ జైలులో ఉన్నప్పుడు అక్కడ జైలులో గజపతినగరానికి చెందిన చలుమూరి వెంకట భాస్కరరావు అనే వ్యక్తి పరిచయం అయినట్లు, ఇద్దరు జైలులో స్నేహితులుగా ఉన్నట్లు, జైలు నుండి విడుదలైన తరువాత అతను గజపతినగరం రాగా చలుమూరి వెంకట భాస్కరరావు పొన్నాడ కిరణ్ అలియాస్ నాని (ఎ-2)ను పరిచయం చేసినట్లుగా తెలిపారు. దొంగిలించిన వస్తువులలో కొన్నింటిని అమ్మేందుకు వెళుతుండగా పోలీసులకు పట్టుబడినట్లుగా నిందితులు అంగీకరించారని విజయనగరం ఇన్‌ఛార్జి డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు మీడియాకు తెలిపారు. అరెస్టు కాబడిన నిందితులు వద్ద నుండి సుమారు 8.5 లక్షల విలువైన 13.050 కిలోల వెండి, 27 గ్రాముల బంగారు వస్తువులను, ఎపి 39డిఎ 3529 సుజుకీ ఏక్సెస్ మోటారు సైకిల్‌ను రికవరీ చేసామన్నారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేయడంలో సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కాంతారావు, 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు, గజపతినగరం సిఐ ఎల్.అప్పలనాయుడు, ఎస్ఐలు వి.లోవరాజు, వి.అశోక్ కుమార్, ఎఎస్ఐ ఎ.గౌరీ శంకరరావు, హెడ్ కానిస్టేబుల్స్ ఎండి ఇమ్రాన్, డి.శంకరరావు, కానిస్టేబుల్స్ కె.సత్యం, సి.హెచ్.వి.పైడిరాజు, జి.గౌరీ శంకరరావు, ఎస్.రామారావు, టి.ప్రదీప్ కుమార్‌లు క్రియాశీలకంగా పని చేసారని తెలిపారు. వారందరినీ జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రత్యేకంగా అభినందించారని, త్వరలో రివార్డులను ఇవ్వనున్నట్లుగా డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

# ఉపాధి హామీ సిబ్బంది తిరంగా మార్చ్



**కురుపాం, ఆగస్టు 12 ప్రభాతవార్త :**
ఉపాధిహామీ పథకంలో మండలంలోని సరోవర్ చెరువు వద్ద ఉపాధిహామీ సిబ్బంది నినాదాలు చేస్తూ తిరంగా మార్చ్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఎపిఒ బాపూజీ నాయుడు, టెక్నికల్ అసిస్టెంట్లు, పీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల్లో క్రీడోత్సవాలు



**వేపాడ, ఆగస్టు 12 ప్రభాతవార్త :**
ప్రశాంత వాతావరణంలో విద్యార్థినీ విద్యార్థులను ఆటలు ఆడించాలని ఉపాధ్యాయులకు ఎంఇఒ జి.శ్రీదేవి సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని వేపాడ, బొద్దాం, నీలకంఠరాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం క్రీడోత్సవాలు ప్రారంభమయ్యాయి. వేపాడలో పాఠశాల ఉపాధ్యాయులు బద్దాంలో మండల విద్యాశాఖాధికారిణి జి.శ్రీదేవి, నీలకంఠరాజపురంలో చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు తదితరులు కబడ్డీ, వాలీబాల్ క్రికెట్ పోటీలను లాంచనంగా ప్రారంభించారు. మండలంలో ఈ క్రీడలను మూడు రోజుల పాటు నిర్వహించి విజేతలకు ఆగస్టు 15న బహుమతులు అందించనుండగా క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దేశం కంటే ఐపిఎల్ మ్యాచ్‌లకే వెస్టిండీస్ ఆసక్తి




**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ క్రికెటర్లు తమ దేశం కంటే బయటిదేశాలు నిర్వహించే లీగ్స్‌లోనే ఎక్కువగా కనబడుతుంటారు. కారణం సొమ్ములు రాబడి ఎక్కువ ఉండటమే. విండీస్‌కు ఆడితే వచ్చే డబ్బుతోపోలిస్తే ప్రైవేట్ లీగ్స్‌లో ఆ సొమ్ము రెండురెట్లు ఎక్కువ ఉంటుంది. అందుకే క్రిస్‌గేల్, డ్వేన్‌బ్రావో, కీరన్‌పోలార్డ్, ఆండ్రీ రస్సెల్, సునీల్‌నరైన్ ఇలా చెప్పుకుంటూ పోతుంటే పెద్ద జాబితా తయారవుతుంది. మొత్తంగా చెప్పాలంటే ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్న వివిధ క్రికెట్ లీగ్స్ అందరికంటే ఎక్కువగా కనడబడేది కరీబియన్ క్రికెటర్లే. మన ఐపిఎల్‌తోనూ వారికి విడదీయరానిబంధం ఉంది.

డబ్బులు ఎక్కువ వస్తాయంటే అవసరమనుకుంటే జాతీయ జట్టుకు ఆడటాన్ని కూడ పకనపెట్టేందుకు విండీస్ ఆటగాళ్లు ప్రాధాన్యతనిస్తారు.అందుకే టి20ఫార్మాట్‌లో రెండుసార్లు ఛాంపియన్ అయినా ఆజట్టులో ఎప్పుడూ నిలకడ ఉండదు. ఈ మధ్య కాలంలో అది మరోసారి నిరూపితం అయింది. ఇటీవలే భారత్‌తో జరిగిన టి20 సిరీస్‌లో 4:1తేడాతో దారుణ ఓటమిని మూటగట్టుకుంది. ఈ క్రమంలోనే విండీస్ జట్టుకోచ్ ఫిల్ సిమ్మన్స్ రెండురోజులక్రితం దేశానికంటే విదేశీ లీగ్స్‌కే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్న కొందరు క్రికెటర్లపై వ్యంగ్యోక్తులు విసిరాడు. వెస్టిండీస్‌కోసం కాస్త ఆడండయ్యా అంటూ మేం ప్లేయర్లను అడుక్కోవాలని అనుకోవడంలేదు. ప్రపంచ వ్యాప్తంగా ప్రాంచైజీ ఆధారిత లీగ్‌లు ఆడుతున్న ఆండ్రీ రస్సెల్ సునీల్ నరైన్ తదితర స్టార్లు జాతీయ జట్టుకు ముఖం చాటేస్తున్నారు. అక్టోబరులో జరిగే టి20 ప్రపంచకప్‌కోసం వెస్టిండీస్ జట్టులో ఉత్తమ ప్లేయర్లను బరిలోకి దించడానికి బోర్డు తీవ్రంగా కష్టపడుతున్నప్పటికీ చాలామంది క్రికెటర్లు డబ్బుకోసం ఫ్రాంచైజీ లీగ్‌కే మొగ్గుచూపిస్తున్నారు. ఇంకొంతమంది గాయాలతో జట్టుకు అందుబాటులో ఉండటంలేదంటూ అవాస్తవాలు చెపుతూ తప్పించుకుంటున్నారు. దీనితో మాకు వేరేమార్గం లేకుండా పోయింది. ఈ విషయంలో ఎవ్వరూ ఏమీ చేయలేరని, స్టార్‌ప్లేయర్లు తన జాతీయ జట్టుకోసం ఆడాలన్న తపన ఉంటేనే మార్పువస్తుందని ఆయన అన్నాడు. అందుకు తగ్గట్లు వాళ్లు కొన్ని లీగ్‌లను వదులుకుంటే తప్పితే ఏంచేయలేనిపరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తంచేసాడు.

సిమ్మన్స్ వ్యాఖ్యలపై విండీస్‌ప్లేయర్ ఆండ్రీ రస్సెల్ ఘాటుగా స్పందించాడు. ఇలాంటిది వస్తుందని నాకుముందే తెలుసు. కానీ ఇపుడున్న పరిస్థితుల్లో సైలంట్‌గా ఉండటమే మంచిది అంటూ క్యాప్షన్ జతచేసి కోపంతో ఉన్న ఎమోజీలను షేర్‌చేసాడు. రసెల్ కామెంట్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇక రసెల్ వెస్టిండీస్ తరపున 67 టి20ల్లో ఆడాడు. చివరిసారి వెస్టిండీస్ తరపున టి20 ప్రపంచకప్ 2021లో పాల్గొన్నాడు. అయితే యుఎఇ వేదికగా జరిగిన ఆప్రపంచకప్‌లో వెస్టిండీస్ దారుణప్రదర్శన చేసింది. రసెల్‌మాత్రమే కాదు. సునీల్ నరైన్‌కూడా 2019నుంచి జాతీయ జట్టుకు రెగ్యులర్‌గా అందుబాటులో ఉండటం గాయాల సాకులు చెప్పి డబ్బులు బాగా వచ్చే ఐపిఎల్,బిగ్‌బాష్ లీగ్, కరీబియన్ లీగ్‌ల్లో ఆడుతూ బిజీగా గడుపుతున్నాడు.



## 34 యేళ్లకే అభినవ్ బింద్రా రిటైర్మెంట్

**ముంబై:** 34 ఏళ్లవయసులోనే షార్ప్‌షూటర్ అభినవ్ బింద్రా రిటైర్మెంట్‌ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అయితే తన రిటైర్మెంట్‌కు ముందు జరిగిన 2016 రియో ఒలింపిక్స్‌లో పాల్గొనప్పటికీ అభినవ్ బింద్రా పతకం సాధించలేకపోయాడు. అసలు బింద్రాపేరుచెపితేనే ముందు 2008 బీజింగ్ ఒలింపిక్స్ గుర్తుకువస్తుంది. షూటింగ్‌లో గెలుచుకున్న స్వర్ణపతకం అది. ఒలింపిక్స్ వ్యక్తిగత విబాగంలో భారత్‌కు స్వర్ణంతెచ్చిన తొలి అథ్లెట్‌గా బింద్రా చరిత్ర సాధించాడు. బర్మింగ్‌హామ్ వేదికగాజరిగిన 22వ కామన్‌వెల్త్‌గేమ్స్‌లో భారత్‌ప్రదర్శనపై ప్రశంసలు కురిపించాడు. ఈసారి గేమ్స్‌లో 61 పతకాలుసాధించిన భారత్ అథ్లెట్లను బింద్రా అభినందించాడు. బింద్రా ట్వీట్‌చేసిన కొద్దినిమిషాలకే ఒక అభిమాని మీరు ఇంత తొందరగా రిటైర్ అవడానికి గల కారణాలు ఏమిటో చెపుతారా అని అడిగాడు. బింద్రా జవాబుగా మూడు ముక్కల్లో ముగించాడు. నా నైపుణ్యం మసకబారినట్లుగా ఉందని, ఒకసారి పతకం తెచ్చాను. ఇంకోసారి దేశానికి పతకంతేవాలన్న నాకల ఫెయిల్ అయింది. 34 ఏళ్లవయసులో రిటైర్మెంట్ ఇచ్చానంటే కొత్తవాళ్లకు అవకాశాలు కోసమే. ఈరోజుల్లో మనభారత్‌లో యంగ్ టాలెంట్ విరివిగా ఉంది. ప్రోత్సహించడమే మనలక్ష్యం దానిని పాడుచేయద్దని అందుకే గౌరవంగా తప్పుకుంటున్నట్లు ట్వీట్‌చేసాడు.

# డ్వేన్ బ్రావో రికార్డ్




**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌మాజీ ఆల్‌రౌండర్ డ్వేన్‌బ్రావో టి20 క్రికెట్‌లో సరికొత్త రికార్డు సృష్టించాడు. టి20 క్రికెట్‌లో 600 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా బ్రావో రికార్డుసాధించాడు. హండ్రెడ్ టోర్నమెంట్‌లో బ్రావో ఈ ఫీట్ అందుకున్నాడు. హండ్రెడ్‌లో నార్తరన్ సూపర్ ఛార్జర్స్‌కు ఆడుతున్న బ్రావో ఓవల్ ఇన్విజిబుల్స్‌తో మ్యాచ్‌లో శామ్‌కరన్‌ను ఔట్‌చేయడంద్వారా టి20ల్లో 600వ వికెట్ మార్క్ అందుకున్నాడు. సామ్‌కరన్‌ను ఔట్‌చేయగానే బ్రావో ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. డెత్ ఓవర్ల స్పెషలిస్టుగా పేరున్న బ్రావో టి20ల్లో 516 ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించాడు. కాగా మ్యాచ్‌లో ఓవరాల్‌గా 20 బంతులేసి 29 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసాడు. బ్రావో తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన రషీద్‌ఖాన్ 466 వికెట్లు, విండీస్‌కు చెందిన స్పిన్నర్ సునీల్‌నరైన్ 457 వికెట్లతో రెండుమూడుస్థానాల్లో ఉన్నారు. ఇక వెస్టిండీస్ క్రికెట్‌లో 2004నుంచి 2021 కాలంలో కీలక ఆల్‌రౌండర్‌గా ఉన్నాడు. 2012, 2016 టి20 ప్రపంచకప్‌ల్లో విండీస్ గెలుపులో డ్వేన్‌బ్రావో పాత్ర కీలకం. ఓవరాల్‌గా విండీస్ తరపున 40 టెస్టులు, 164 వన్డేలు, 91 టి20 మ్యాచ్‌లు ఆడాడు. 2018లో తొలిసారి అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైరేమంట్‌ప్రకటించిన బ్రావో టి20 ప్రపంచకప్ 2020 దృష్ట్యా తన టి20లకు అందుబాటులో ఉంటానన ఇచెప్పి రిటైర్మెంట్‌ను వెనక్కితీసుకున్నాడు. తర్వాత టి20 ప్రపంచకప్‌లోభాగంగా 2021న నవంబరు ఆరోతేదీ ఆస్ట్రేలియాతో మ్యాచ్ అనంతరం బ్రావో అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు.

# మంచిది..క్రికెట్ ఆడుకో...

## ఇన్‌స్టాలో పంత్‌కు ఘాటుగా స్పందించిన రౌతేలా



**ముంబయి:** టీమిండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓస్టోరీ పెట్టి డిలీట్‌చేయడం ఆసక్తిగా మారింది. ఒక బాలివుడ్ నటిని ఉద్దేశించే ఆ స్టోరీ పెట్టి తొలగించాడని నెటిజన్లు చెపుతున్నారు. పదిని మిషాల్లోనే పంత్ ఆ స్టోరీని తొలగించినా అప్పటికే అది వైరల్‌గా మారింది. దీనిపై ఆ నటి కూడా ఘాటుగానే స్పందించింది. ఇంతకీ ఏంజరిగిందంటే బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా కద్దిరోజులక్రితం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మిష్టర్ ఆర్పీ అనే వ్యక్తి గతంలో తనని కలవడానికి చాలాకాలం ఎదురుచూశాడని చెప్పింది. నేను ఒకసారి వారణాసిలో షూటింగ్ ముగించుకుని ఢిల్లీచేరుకున్నానని, అక్కడ కూడా షూటింగ్ పూర్తయ్యాక రాత్రికి హోటల్‌కు చేరినట్లు చెప్పింది.

అప్పటికే ఆర్పీ అనే వ్యక్తి నన్ను కలవడంకోసం హోటల్ లాంజ్‌లో ఎదురుచూస్తున్నాడని, నేను అలసిపోవడంతో గదిలోకి వెళ్లి నిద్రలోకి వెళ్లిపోయానని, నిద్రలేచేసరికి 16నుంచి 17 మిస్డ్‌కాల్స్ ఉండటంతో బాధపడ్డా. నాకోసం ఒకరు ఎదురుచూస్తున్నా కలవలేకపోయానని అనుకున్నా తర్వాత కలుద్దాం అని చెప్పాను. ముంబయిలో ఆతడిని కలిసానని వెల్లడించింది. ఇదేవిషయమై రిషబ్‌పంత్ తన ఇన్‌స్టాలో కొందరు వ్యక్తులు ఇంటర్వ్యూల్లో పాపులారిటీకోసం అలా ఎలా అబద్ధాలు ఆడతారు. ఇది నిజంగా హాస్యాస్పదం. వాళ్లు ఫేమస్ అయ్యేందుకు ఇలా ప్రవర్తించడం బాధాకరం. అలాంటి వాళ్లను దేవుడు దీవించుకగాక అని పోస్టుచేసి కాసేపట్లోనే డిలీట్‌చేసాడు. అయితే ఊర్వశి ఘాటుగా స్పందించి తన ఇన్‌స్టాలో ఒక పోస్టు పెడుతూ ఛోటుభయ్యా నువ్వు క్రికెట్ ఆడుకోవాలి. నేనేం చిన్నపిల్లని కాదు. బాద్నాంచేయడానికి అంటూ ఘాటువ్యాఖ్యలుచేసింది.

## యుఎఇ టి20 లీగ్‌కు ముంబయి ఎమిరేట్స్ జట్టు రెడీ



**న్యూఢిల్లీ:** ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ యుఎఇలో జరిగే ఇంటర్నేషనల్ టి20 లీగ్‌లో ఓటీంను కొనుగోలుచేసి ఆటీమ్‌కు ఎంఐ ఎమిరేట్స్ అని పేరుపెట్టిన సంగతి తెలిసిందే. ఇక తొలి ఎడిషన్‌లో ఎంఐ ఎమిరేట్స్ తరపున పాల్గొనే ప్లేయర్లను మేనేజ్‌మెంట్‌ప్రకటించింది. కీరన్ పోలార్డ్, డ్వేన్‌బ్రావో, నికోలస్ పూరన్ లాంటి దిగ్గజ వెస్టిండీస్ స్టార్లతోపాటు న్యూజిలాండ్‌కు చెందిన ట్రెంట్ బౌల్ట్, దక్షిణాఫ్రికా లెగ్‌స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్ లాంటి మ్యాచ్‌మలుపుతిప్పే బౌలర్లుకూడా ఉన్నారు. అలాగే ఇటీవల దిహండ్రెడ్‌లీగ్‌లో తొలిసెంచరీని సాధించిన ఇంగ్లండ్ ప్లేయర్ విల్‌స్మీడ్‌కూడా టీమ్‌లోఉన్నాడు. ముంబై ఇండియన్స్ వెబ్‌సైట్‌లో టీమ్‌ప్లేయర్ల లిస్టును ప్రకటించింది. ముంబై ఇండియన్స్ తరపున ఆడిన కొందరు ప్లేయర్లతోమరికొందరు కొత్తస్టార్లు ఎంఐ ఎమిరేట్స్ జట్టులో చేరారు. ఎమిరేట్స్ జట్టులో కీరన్‌పోలార్డ్, డ్వేన్‌బ్రావో, నికోలస్ పూరన్, ట్రెంట్ బౌల్ట్, ఆండ్రీ ఫ్లెచర్, ఇమ్రాన్‌తాహిర్, సమిత్‌పటేల్, విల్‌స్మీడ్, జోర్డాన్ థాంప్సన్, నజీబుల్లా జద్రాన్, జహీర్‌ఖాన్, ఫజల్‌హక్; ఫరూకీ, బ్రాడ్లీ వీల్ బాస్‌డి లీడేలు తమ జట్టులో ఉన్నట్లు ముంబయి ఇండియన్స్ తన వెబ్‌లోప్రకటించింది. రిలయన్స్‌జియో ఎంఐ ఎమిరేట్స్ చైర్మన్ ఆకాష్ అంబాని 14 మంది ఆటగాళ్లను జట్టులోకి తీసుకోవడంపట్ల సంతోషించాడు. పొలార్డ్ ముంబై జట్టులో కీలక ప్లేయర్ అనిప్రశంసించాడు. పొలార్డ్ సేవలను ఎంఐ ఎమిరేట్స్‌లో నిలుపుకున్నందుకు చాలాఆనందంగా ఉందన్నాడు. ఎంఐ ఎమిరేట్స్ జట్టుకు ఎంపికైన ఆటగాళ్లందరికీ సాదరస్వాగతం చెపుతున్నన్లుతెలిపాడు. అనుభవమున్న ప్లేయర్లు, యువప్రతిభావంతుతో జట్టుకు సమతూకం తెచ్చేలా పెట్టుబడులు పెట్టడమే ఎంఐ పద్దతి అన్నాడు.


# సెన్సెక్స్, నిఫ్టీల్లో లాభాల జోరు



**ముంబై, ఆగస్టు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లోనే ముగిసాయి. దీంతో వరుసగా నాలుగో వారం సూచీలు లాభాలను సాధించాయి. జనవరి తర్వాత ఇంత సుదీర్ఘంగా లాభాలు నమోదుకావడం ఇదే తొలిసారి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు ఒక గంట తర్వాత కోలుకుని లాభాల్లోకి మళ్లాయి. అక్కడి నుంచి ఓ పరిమిత శ్రేణిలో కదలాడుతూ చివరకు లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో 59,235.98 పాయింట్ల వద్ద ఆరంభమై చివరికి 130.18 పాయింట్లు పుంజుకొని 59,462.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 40.60 పాయింట్లు పుంజుకొని 17,699.60 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.65 వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్, ఎస్‌బిఐ, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, డాక్టర్ రెడ్డీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, మారుతి సుజుకి, ఎల్అండ్‌టి, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్ టెక్, కోటక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్ వంటి షేర్లు క్షీణించాయి. గ్రీవ్స్ కాటన్ కూడా జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో బలమైన కార్పొరేట్ ఫలితాలను ప్రకటించింది. దీంతో కంపెనీ షేర్లు ఓ దశలో 7.46 శాతం పెరిగి రూ.177.70 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరాయి. చివరికి 4.21 శాతం పెరిగి రూ.172.20 వద్ద నిలిచింది. పేజ్ ఇండస్ట్రీస్ షేరు 0.31శాతం పెరిగి రూ.49,162.35 వద్ద ముగిసింది.

## ఐపిఒకు బాలాజీ స్పెషాలిటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** బాలాజీ స్పెషాలిటీ కెమికల్స్ మార్కెట్ నియంత్రణా సంస్థ సెబీకి ఐపిఒ కోసం దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు శుక్రవారం ప్రాథమిక పత్రాలు సమర్పించింది. తాజా షేర్లతో పాటు 2.6 కోట్ల షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉన్నాయి. సమీకరించిన నిధుల్లో రూ.68 కోట్లను రుణాల చెల్లింపునకు, మరో రూ.119.5 కోట్లకు కార్పొరేట్ అవసరాలు సహా నిర్వహణ మూలధనం కింద వినియోగించనున్నారు. ఐపిఒకి ముందు ప్రీ-ప్లేస్‌మెంట్ ద్వారా రూ.50 కోట్లు సమీకరించే అవకాశం ఉందని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఇదే జరిగితే ఐపిఒ పరిమాణం తగ్గనుంది. బాలాజీ స్పెషాలిటీ కెమికల్స్‌ను సోలాపూర్ కేంద్రంగా 2010 లో ఏర్పాటు చేశారు. స్పెషాలిటీ కెమికల్స్, అగ్రో కెమికల్స్, ఫార్మాస్యూటికల్స్ రంగంలో ఉపయోగించే రసాయనాలను ఇది తయారు చేస్తుంటుంది. నంజింగ్ యూనియన్ కెమికల్ కంపెనీ లిమిటెడ్, కొరియా ఇండియా లిమిటెడ్, యుపిఎల్ లిమిటెడ్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ లిమిటెడ్, ఆర్తీ డ్రగ్స్ ఈ కంపెనీ కీలక కస్టమర్లు. 2019-20 నుంచి 2021-22 మధ్య ఈ కంపెనీ కస్టమర్ల సంఖ్య 45 నుంచి 182కు పెరిగింది.




### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 115 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 137 |
| విత్ స్కిన్ | (with skin) | 199 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 226 |

## భారత్‌లో చైనా స్మార్ట్‌ఫోన్లు బ్యాన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** వారం రోజుల క్రితం భారత ప్రభుత్వం రూ.12వేలలోపు చైనా ఫోన్‌లపై నిషేధం విధించబోతోంది అంటూ బ్లూమ్ బర్గ్ నివేదిక వెలుగులోకి వచ్చింది. అయితే తాజాగా ఆ కథనంపై కేంద్రం స్పందించినట్లు తెలుస్తోంది. బ్లూమ్ బర్గ్ రిపోర్ట్‌పై కేంద్రం స్పందించినట్లు సమాచారం. చైనా సంస్థలైన షావోమి, ఒప్పో, వివో ఫోన్‌లను భారత్‌లో అమ్మకుండా నిషేధం విధించే అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటి శాఖకు ఉన్నతాధికారులు చెప్పినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. వాస్తవానికి కేంద్రం రూ.12వేల లోపు ఫోన్‌లపై బ్యాన్ చేయాలని చర్చలు జరిపిన మాట నిజమేనని పేర్కొన్నాయి. కాకపోతే అవి చైనా ఫోన్‌లు కాదని, దేశీయ ఉత్పత్తి సంస్థలైన లావా, మైక్రోమ్యాక్స్‌తో పాటు ఇతర కంపెనీలని హైలెట్ చేశాయి. గత కొంతకాలంలో భారత్, చైనా సంస్థలపై ఓ కన్నేసింది. ఆ దేశానికి షోవోమీ, వివో, ఒప్పోలు దేశ చట్టాల్ని ఉల్లంఘించి మనీ లాండరింగ్‌కు పాల్పడినట్లు తేలింది. దీంతో సదరు సంస్థలపై ఇడి అధికారులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చైనా బ్రాండ్స్ అంటే మండిపడే కేంద్రం, చైనాకు చెందిన టిక్‌టాక్, పబ్జీతో పాటు వందల సంఖ్యలో యాప్స్‌ను బ్యాన్ చేసింది. తాజాగా పబ్జీకి ప్రత్యామ్నాయంగా వచ్చిన బిజిఎంఐని కూడా గూగుల్, ఆపిల్ స్టోర్ల నుంచి తొలగించాయి.




# వాణిజ్యం

## నెమ్మదించిన పసిడి ధరలు

**ముంబై, ఆగస్టు 12:** బంగారం ధరలు శుక్రవారం కాస్త నెమ్మదించి స్థిరంగా ఉన్నాయి. శుక్రవారం మల్టీ కమోడిటీ ఎక్చేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 10 గ్రాముల బంగారం ధరలు దాదాపుగా ఫ్లాట్‌గా ఉన్నాయి. వచ్చేవారం మరో జంప్ ఉండొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తోన్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 48,850 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 53,290 రూపాయలుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర 47,350 రూపాయలుగా ఉండగా, 24క్యారెట్లు 51,650 రూపాయలుగా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల పసిడి ధర 47,550 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,870 రూపాయలుగా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల పసిడి ధర 47,350 రూపాయలుగా, 24 క్యారెట్ల పసిడి ధర 51,650 రూపాయలుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర 47,400 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,710 రూపాయలుగా ఉండగా, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల పసిడి ధర 47,350రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,650రూపాయలుగా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర 47,350 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,650 రూపాయలుగా నమోదైంది. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర 47,380 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,690 రూపాయలుగా నమోదు కాగా, వడోదరలో 22 క్యారెట్ల ధర 47,380 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,690రూపాయలుగా నమోదయ్యాయి. విజయవాడలో 22 క్యారెట్ల ధర 47,350 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 51,650 రూపాయలుగా నమోదైంది.



## శాంసంగ్ వారసుడికి కొరియా క్షమాభిక్ష



**సియోల్, ఆగస్టు 12:** లంచం కేసులో దోషిగా తేలి జైలు శిక్షను అనుభవిస్తున్న ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ వారసుడు లీ జే యాంగ్‌కు దక్షిణ కొరియా ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టనుంది. దీంతో మరో యేడాది జైలు శిక్ష మిగిలిఉండగానే జే యాంగ్‌కు కేసు నుంచి విముక్తి లభించనుంది. ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని జైల్లో ఉన్న వ్యాపార ప్రముఖులకు ఇలా కేసుల నుంచి విముక్తి కల్పించడం దక్షిణ కొరియాలో ఎప్పటి నుంచో కొనసాగుతోంది. వచ్చే సోమవారం దక్షిణ కొరియా లిబరేషన్ డేను పురస్కరించుకుని దాదాపు 1700 మంది దోషులకు అధ్యక్షుడు యూన్ సుక్ ఇయోల్ క్షమాభిక్షపెట్టనున్నారు. ఇందులో జే యాంగ్‌తో పాటు మరో ప్రముఖ వ్యాపారవేత్త షిన్ డోంగ్ బిన్, తదితర పారిశ్రామికవేత్తల పేర్లుఉన్నాయి. ఈ క్షమాభిక్షతో జే యాంగ్‌కు కేసు నుంచి విముక్తి లభించడమే కాకుండా, జైలు శిక్ష నేపథ్యంలో విధించిన ఉద్యోగపరమైనఆంక్షలు కూడా తొలగిపోనున్నాయి. దీంతో ఆయన తిరిగి కంపెనీ బోర్డులోకి వచ్చి పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టనున్నారు.

## డాబర్ చైర్మన్‌గా అమిత్ బర్మన్ గుడ్‌బై

**ముంబై, ఆగస్టు 12:** ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ దిగ్గజం డాబర్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ పదవికి అమిత్ బర్మన్ రాజీనామా చేశారు. నాన్-ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా ఉన్న మోహిత్ బర్మన్‌ను 5 సంవత్సరాల కాలానికి బోర్డు నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా నియమిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. దీంతో పాటు బోర్డు నాన్‌ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా సాకేత్ బర్మన్‌ను నియమిస్తున్నట్లు చెప్పింది. అయితే బర్మన్ నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కొనసాగుతారని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. డాబర్ చైర్మన్ అమిత్ బర్మన్ తన బాధ్యతల నుంచి వైదొలగినట్లు కంపెనీ బిఎస్ఇ ఫైలింగ్ ద్వారా తెలిపింది. ఆగస్టు 10 నుంచే ఆయన రాజీనామా అమల్లోకి వచ్చిందని, దీన్ని డైరెక్టర్ల బోర్డు ఆమోదించిందని ప్రకటించింది. అమిత్ బర్మన్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కంపెనీకి సేవలను కొనసాగిస్తారని తెలిపింది. 1999లో డాబర్ ఫుడ్స్ బాధ్యతలు స్వీకరించిన అమిత్ అనేక రకాల పొడులు, చట్నీలు ప్యాకేజ్డ్ ఫుడ్ జ్యూస్‌లతో ఫుడ్స్ వ్యాపారాన్ని పరిచయం చేశారు. అయితే 2007లో డాబర్ ఇండియాలో కంపెనీ విలీనం కావడంతో ఆయన డాబర్ ఫుడ్స్ సిఇఒ పదవి నుంచి వైదొలగారు. ఆ తర్వాత డాబర్ ఇండియా లిమిటెడ్ వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు.




## టాటా కన్జ్యూమర్ నికర లాభం రూ.277కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ప్రైవేట్ రంగ దిగ్గజం టాటా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన ఏప్రిల్-జూన్‌లో నికర లాభం 38శాతం పెరిగి రూ.277 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ.200 కోట్లు మాత్రమే సాధించింది. వ్యయ నియంత్రణలు, ధరల పెంపు లాభాలు పుంజుకునేందుకు దోహదం చేసింది. మొత్తం ఆదాయం కూడా 11 శాతం పెరిగి రూ.3,327 కోట్లకు చేరింది. గత మొదటి త్రైమాసికంలో రూ.3,008 కోట్ల టర్నోవర్ ప్రకటించింది. ఆదాయంలో దేశీయ వాటా 9శాతం వృద్ధితో రూ.2,145 కోట్లకు చేరగా, అంతర్జాతీయ బిజినెస్ కూడా 9శాతం పెరిగి రూ.837 కోట్లకుచేరింది. నాన్‌బ్రాండెడ్ బిజినెస్ రూ.378 కోట్ల నుంచి రూ.352 కోట్లకు పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.